ఈ పేపర్ కోసం www.visionandhra.in చూడండి



# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

ఆదివారం 13-07 -2025 | సంపుటి: 27 సంచిక: 100
Sunday 13 -07- 2025 | Vol.No 27 Issue No .100
హైదరాబాద్ Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.4.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA
www.visionandhra.in

# న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నది

- చేసే వృత్తిని, చేసే పనిని ప్రేమించగలగాలి
- కోర్టు తీర్పులపై సమగ్ర అవగాహనతో ఉండాలి
- న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ఇదే ఛాన్స్
- నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్



హైదరాబాద్,జూలై12 : న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. వృత్తిని, చేసే పనిని ప్రేమించాలి. అప్పుడే సరైన ఫలితాలు పొందగలుగుతాం. ప్రస్తుతం న్యాయవ్యవస్థలో ఎన్నో సవాళ్లు ఉన్నాయి. కొన్ని కేసుల విచారణ దశాబ్దాల పాటు సాగటం ఆందోళనకరం అని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీ-లో 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. హైదరాబాద్ నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమానికి జస్టిస్ బీఆర్ గవాయ్, తెలంగాణ

మిగతా2లో..

# నేడు ఉజ్జయిని మహంకాళి బోనాలు

- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- నేడు పట్టువస్త్రాలు సమర్పించనున్న సిఎం రేవంత్



హైదరాబాద్,జులై 12 : తెలంగాణలో బోనాల జాతర అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. ఇప్పటికే గోల్కొండ బోనాలు ముగియగా సికింద్రాబాద్ లష్కర్ బోనాల జాతర నిర్వహించేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు- పూర్తి చేశారు. ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిన మహంకాళి బోనాలు జరగనున్నాయి. ప్రభుత్వం తరఫున సీఎం రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. లక్షలాదిమంది భక్తులు తరలి వచ్చే అవకాశంతో అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తోంది ప్రభుత్వం. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకుంటోంది. ఆదివారం మహంకాళి బోనాలకు ఉదయం 4.10 బ్రహ్మ ముహూర్తంలో అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు

మిగతా2లో..

# రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు

- వాహనాల ఫిట్‌నెస్, డ్రైవింగ్‌పై అవగాహన
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



నల్లగొండ,జులై 12 : తెలంగాణలో రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యా నించారు. వాహనాల ఫిట్‌నెస్,

మిగతా2లో..

# ఆదాయంలో అధికభాగం వడ్డీల చెల్లింపులకు ఖర్చు

- రుణాలపైన వడ్డీ తగ్గించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం
- మౌళిక సదుపాయాల కల్పనపైనా దృష్టి
- యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యం
- ప్రధాని ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ మహేంద్రదేవ్‌తో భేటీలో సిఎం
- సిజెఐ గవాయ్‌తో మర్యాదపూర్వక భేటీ



హైదరాబాద్,జులై 12 : వడ్డీలు చెల్లించడం కోసమే రాష్ట్ర ఆదాయం ఖర్చు చేయాల్సి వస్తోందని, రుణాలపైన వడ్డీ తగ్గించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సమాఖ్య విధానంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం

మిగతా2లో..

# బిసి రిజర్వేషన్లు తెచ్చిన ఘనత కాంగ్రెస్‌ది

- బిఆర్ఎస్ ఎంత తక్కువగా మాట్లాడితే అంతమంచిది
- మంత్రి కోమటిరెడ్డి హితవు



మిగతా2లో..

# కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

- కాంగ్రెస్ ప్రభుత్వ చారిత్రక నిర్ణయాలు
- వీటిని అభినందించలేకపోతున్న బిఆర్ఎస్
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



హైదరాబాద్,జూలై12 : కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న విప్ల వాత్మక నిర్ణయాలని తెలంగాణ

మిగతా2లో..

# బిసిలను మరోమారు మోసం చేస్తున్న రేవంత్

- రాష్ట్రపతి వద్ద బిల్లు పెండింగ్‌లో ఉండగా ఆర్డినెన్స్ చెల్లదు
- ఎన్నికలు త్వరగా ముగించాలనే ఆర్డినెన్స్ ప్రతిపాదన
- బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు



న్యూఢిల్లీ,జూలై12 : బీసీలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి మోసం చేస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్ ఆరోపించారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో తీర్మానం చేయడం అంటే బీసీలను మరోసారి మోసగించడమేనని విమర్శించారు. శనివారం ఢిల్లీలో లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం పంపించిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నప్పటికీ ఆ బిల్లుపై ఏమి తేల్చకుండా ఆర్డినెన్స్ తీసుకురావడంలో ఉన్న మతలబు ఏంటని

మిగతా2లో..

# దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ గా సంజయ్ కుమార్ శ్రీవాత్సవ



ఎల్బీనగర్ (విజన్ ఆంధ్ర ) జూలై 12: దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా సంజయ్ కుమార్ శ్రీవాత్సవ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు ఇండియన్ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీస్ (ఐ.ఆర్.ఎం.ఎస్ ) కు చెందిన సంజయ్ కుమార్ శ్రీవాస్తవ 1988 బ్యాచ్ కు చెందినవారు. సెంట్రల్ ఆర్గనైజేషన్ ఆఫ్ రైల్వే ఎలక్ట్రిఫికేషన్ (సి.ఓ.ఆ.ఈ ) జనరల్ మేనేజర్‌గా పని చేశారు.సివిల్ ఇంజనీరింగ్‌కు సంబంధించిన వివిధ సాంకేతిక పురోగతులు,విధానాలను అమలు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఆర్.డి.ఎస్.ఓ, ఆర్.ఐ.టి.ఈ.ఎస్ రైల్వే బోర్డులో విశిష్టమైన కెరీర్‌తో, రైల్వే మౌలిక సదుపాయాలు, మెట్రో ప్రాజెక్టులు, అధునాతన రైలు సాంకేతికతల అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతూ తన నాయకత్వ పటిష్ట లక్షణాలను సుస్థిరం చేసుకున్నారు. శ్రీవాస్తవ వల్సాద్‌లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించి, తరువాత ముంబై,

మిగతా2లో..

# ప్రాథమిక నివేదికపై ఇప్పుడే నిర్ణయం తగదు

- తుది నివేదిక వచ్చిన తరువాతనే పూర్తి అవగాహన
- మీడియాతో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు



విశాఖపట్టణం,జూలై12 : అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ఇచ్చిన ప్రాథమిక నివేదికపై కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. విమాన ప్రమాదంపై అప్పుడే ఒక నిర్ణయానికి రావొద్దని విశాఖపట్నంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ అన్నారు. తుది నివేదిక వచ్చేవరకు వేచి చూడాలని సూచించారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిభ కలిగిన పైలట్లు-, సిబ్బంది మన దగ్గర ఉన్నారు. వారు పౌర విమానయానానికి వెన్నెముక వంటివారు. ఈ రంగానికి వారే ప్రధాన వనరులు. వారి సంక్షేమం, శ్రేయస్సు కోసం మా ప్రభుత్వం పనిచేస్తుంది. ఇలాంటి సమయంలో ఎలాంటి నిర్ధరణకు రాకుండా తుది నివేదిక కోసం వేచిచూద్దామని తెలిపారు. గత నెలలో జరిగిన అహ్మదాబాద్-లండన్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో నివేదిక ప్రాథమిక నివేదికను వెల్లడించింది. ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్‌లు ఆఫ్ కావడంతో, ఇంజన్లకు ఇంధన సరఫరా నిలిచిపోయినట్లు తేలింది. అయితే, ఇలా ఎందుకు జరిగిందనే దానిపై మరింత లోతుగా దర్యాప్తు చేయాల్సి ఉంది. ఈ నివేదికపై పౌరవిమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు శనివారం

మిగతా2లో..

# తిరుమల ఆలయ పవిత్రతను దెబ్బతీసే కుట్ర

- వేయిమంది అన్యమతస్థులు ఉన్నారనడం దారుణం
- టిటిడిపై బండి సంజయ్ వ్యాఖ్యలు పూర్తిగా అబద్ధం
- వైకాపా నేత, మాజీ టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి



తిరుపతి,జులై 12 : టీటీడీలో వెయ్యి మంది అన్యమత ఉద్యోగులు ఉన్నారంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వైకాపా నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తప్పుబట్టారు. వెయ్యిమంది అన్యమతస్థులు ఉన్నారని అనడం శుద్ధ అబద్ధమని అన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యల వెనుక తిరుమల ఆలయ పవిత్రతను దెబ్బతీసే కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. టిటిడి లెక్కల ప్రకారమే 20 మంది ఉన్నారని తెలిపారు.శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీలో ఉన్న వెయ్యి మంది అన్యమత ఉద్యోగస్తులను తొలగించాలని బండి సంజయ్ హెచ్చరించారని.. పూర్వ అధ్యక్షుడిగా బండి సంజయ్ వ్యాఖ్యలను తాను ఆక్షేపిస్తున్నట్లు తెలిపారు.

## ప్రాథమిక నివేదికపై ఇప్పుడే నిర్ణయం తగదు

స్పందించారు. దీనిపై మనం ఇప్పుడే ఏలాంటి నిర్ధారణకు రాకూడదని చెప్పారు. మనకు ప్రపంచంలోనే అత్యుత్తమ పైలట్లు-, సిబ్బంది ఉన్నారని తాను నమ్ముతున్నానని, దేశంలో పైలట్లు, సిబ్బంది చేస్తున్న అన్ని ప్రయత్నాలను అభినందిస్తున్నానని చెప్పారు. వారే పౌర విమానయానానికి వెన్నెముక అని చెప్పారు. కాబట్టి మనం ఇప్పుడే ఏ నిర్ణయానికి రాకుండా, తుది నివేదిక కోసం వేచి చూద్ధామని విలేకరులతో అన్నారు.

## నేడు ఉజ్జయిని మహంకాళి బోనాలు

జరుగుతాయి. ఆలయ ధర్మకర్త కుటుంబం నుంచి అమ్మవారికి తొలి బోనం సమర్పించనున్నారు. సోమవారం రోజు రంగం భవిష్యవాణితో పాటు- అమ్మవారి అంబారి ఊరేగింపు, ఆదివారంరాత్రి, సోమవారం రాత్రి అమ్మవారి ఫలహర బండ్ల ఊరేగింపు ఉంటుంది. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం 6 క్యూలైన్ లు ఏర్పాటు- చేశారు భక్తులు. బాట షోరూం నుంచి 2 , రాంగోపాల్ పేట్ పోలీస్ స్టేషన్ నుంచి 2, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి 2 క్యూలైన్లు ఉన్నాయి. క్యూ లైన్ లో 16 మీటర్లకు ఒక ఎమర్జెన్సీ గేట్ ఏర్పాటు- చేశారు. భారీ పోలీస్ బందోబస్తుతో పాటు 70 సీసీటీ-వి కెమెరాల నడుమ బోనాల జాతర జరగనుంది. భక్తులకు ఇబ్బంది కలగకుండా, మొబైల్ వాష్ రూమ్స్ ఏర్పాటు చేశారు. ఉదయం వేళల్లో రద్దీ ఉంటుంది కాబట్టి జోగినిలు, శివశక్తులకు దర్శనం చేసుకునేందుకు స్పెషల్ టైం కేటాయించారు. శివ శక్తులు, జోగినిల కోసం మధ్యాహ్నం 2గంటల నుంచి 4 గంటల వరకు సమయం కేటాయించారు.

## దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ గా సంజయ్ కుమార్ శ్రీవాత్సవ

వడోదరలో డివిజనల్ ట్రాక్ ఇంజనీర్ ,డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ వంటి వివిధ కీలక పదవులను నిర్వహించారు. (ఆర్.ఐ.టి.ఈ.ఎస్) రైట్స్ లో జనరల్ మేనేజర్ (అర్బన్ ట్రాన్స్‌పోర్ట్)గా ఆయన పదవీకాలంలో కోల్‌కతా, కొచ్చి, నాగ్‌పూర్ మెట్రోలతో సహా మెట్రో ప్రాజెక్టులకు ప్రణాళిక, డిజైన్ , టెండరింగ్ ప్రక్రియలలో అపారమైన కృషి చేశారు. ఐఐటీ రూర్కీ ఐఐటీ ఢిల్లీ పూర్వ విద్యార్థి అయిన శ్రీవాస్తవ, అమెరికాలోని మేరీల్యాండ్ విశ్వవిద్యాలయం నుండి ఎంబీఏ పట్టాను పొందారు. బికనీర్‌లో డివిజనల్ రైల్వే మేనేజర్‌గా పదవీతో సహా భారతీయ రైల్వేలలో విస్తృతమైన పాత్రలతో , ఆయనకు ఇంజనీరింగ్, ప్రాజెక్ట్ నిర్వహణ, సాధారణ పరిపాలనపై పూర్తిగా అవగాహన ఉంది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా సంజయ్ కుమార్ శ్రీవాస్తవ నియామకం రైల్వే ఇంజనీరింగ్, మెట్రో అభివృద్ధి, పరిపాలనా నాయకత్వంలో ఆయనకున్న విస్తృత నైపుణ్యాన్ని నొక్కి చెబుతుంది. సాంకేతిక ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి దక్షిణ మధ్య రైల్వేను మరింత సామర్థ్యం, విజయం వైపు నడిపిస్తుంది.

## తిరుమల ఆలయ పవిత్రతను దెబ్బతీసే కుట్ర

బండి సంజయ్ కామెంట్స్ శ్రీవారి ఆలయంపై దాడిలా ఉందని మండిపడ్డారు. దర్శనానికి వచ్చి దర్శనం చేసుకుని పోకుండా.. ఇంత పెద్ద బండ టీటీడీపై వేయటం సబబుగా లేదన్నారు. టీటీడీలో 22 మంది అన్యమత ఉద్యోగులను గుర్తించామని ఆరు నెలల క్రితం టీటీడీ బోర్డు ప్రకటించిందని.. కానీ ఇప్పుడు బండి సంజయ్ మాత్రం వెయ్యి మందికి పైగా ఉన్నారని చెబుతున్నారని భూమన అన్నారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ తన వద్ద ఆధారాలు ఉంటే తెలపాలని భూమన సవాల్ చేశారు. దాదాపు 20 శాతం మంది అన్యమత ఉద్యోగులు టీటీడీలో ఉన్నట్లు బండి సంజయ్ వ్యాఖ్యల సారాంశమని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం బండి సంజయ్ వ్యాఖ్యలను సమర్థిస్తుందా అని ప్రశ్నించారు. బండి సంజయ్ హెచ్చరిక చేసి 24 గంటలు అయ్యిందని.. ఇప్పటి దాకా టీ-టీ-డీ చైర్మన్, ఈఓ, ప్రభుత్వం, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ కానీ దీన్ని ఖండించలేదన్నారు. వీరంతా బండి సంజయ్‌కి లొంగిపోయారా? ఆయన చెప్పింది నిజమని సమర్థిస్తున్నారా అని నిలదీశారు. కేంద్ర మంత్రి ఆరోపణలపై వివరణ ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. పాలక మండలిని, టీటీడీ ఉద్యోగులను తీవ్రంగా అవమాన పరిచేలా బండి సంజయ్ వ్యాఖ్యలు ఉన్నాయని భూమన కరుణాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మావోలకు భారీ ఎదురుదెబ్బ 23మంది మావోల లొంగుబాటు

రాయపూర్,జూలై12 : ఛత్తీస్‌గఢ్‌లో వరుస లొంగుబాట్లతో మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. భారీగా మావోలు లొంగిపోయారు సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట శనివారం 23 మంది మావోయిస్టులు లొంగిపోయారు. శుక్రవారం నారాయణపూర్ జిల్లాలో ఎస్పీ రాబిన్‌సన్ ఎదుట 22 మంది మావోయిస్టులు లొంగిపోయిన విషయం తెలిసిందే. సుక్మా జిల్లాలో లొంగిపోయిన 23 మందిపై రూ.1.18 కోట్ల రివార్డ్ ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. లొంగిపోయిన వారిలో 9మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం గృహాలను నిర్మిస్తుందని ఆ రాష్ట్ర హోంమంత్రి విజయ శర్మ ప్రకటించారు. నక్సలిజం.. చాలామందిని వారి కుటు-ంబాలకు దూరం చేయడమే కాకుండా తండ్రి అయ్యే ఆనందం కూడా కోల్పోయేలా చేస్తుందని హోంమంత్రి ఆక్షేపించారు. ఉద్యమంలో ఉండి స్టెరిలైజేషన్ చేయించుకున్న వారు జనజీవన స్రవంతిలోకి వస్తే.. ఐవీఎఫ్ ద్వారా తల్లిదండ్రులు అయ్యే అవకాశం కల్పిస్తామన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉంటు-న్న యువతి, యువకులకు అవసరమైతే సామూహిక వివాహాలు జరిపిస్తామని మంత్రి వెల్లడించారు. సుక్మా జిల్లా మాజీ కలెక్టర్ అలెక్స్ పాల్ మీనన్‌ను కిడ్నాప్ చేసిన ఘటనలో కీలక పాత్ర వహించిన మావోయిస్టు నేత లోకేష్ కూడా లోంగిపోయిన వారిలో ఉన్నారు.

### అతివేగం,అజాగ్రత్త ట్రాక్టర్ నడిపి పొలం యజమానిని "డీ"కొట్టిన డ్రైవర్.... రైతు కాలు విరిగి తీవ్ర గాయాలు

బోధన్,జూలై 12:(విజన్ ఆంధ్ర): సాలూర మండలం మందర్నా గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ మద్నూర్ సాయినాథ్ అతివేగంగా, అజాగ్రత్తగా ట్రాక్టర్ ను ఒక్కసారిగా వెనుకకు నడి పి పొలం యజమాని సోన్ కాంబ్లె సాయిలు ను "డీ"కొట్టాడని బోధన్ రూరల్ ఎస్ఐ ఎస్.నాగభూషణం తెలిపారు.ఈ ఘటనలో సోన్ కాంబ్లె సాయి లు ఎడమ కాలు రోటోవేటర్ లో ఇరుక్కుపోయి కాలు కట్ అయి తీవ్ర రక్త స్రావం జరిగింది అని అన్నారు.సాయినాథ్ యజమాని రైతు సాయిలు పొలంలో ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడని అన్నారు.క్షతగాత్రుడు మేనల్లుడు కటోటి నాగ రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ.నాగభూషణం తెలిపారు.

## న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నది

సీఎం రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పీఎస్ నరసింహ, హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్‌పాల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ.. న్యాయ వాదులు నిరంతరం తమను తాము నిరూపించుకోవాల్సి ఉందన్నారు. కోర్టు తీర్పులకు సంబంధించి సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం న్యాయవాద విద్యలో ప్రవేశించే వారి సంఖ్య పెరుగుతోంది. ఏఐ, డేటా ప్రైవసీ విషయంలో అనుకూల, ప్రతికూల ప్రయోజనాలు ఉన్నాయి. సరైన మార్గదర్శకత్వం ఉంటేనే.. నైపుణ్యం సాధించగలమన్నారు. మెంటార్ షిప్‌ను ఒక బాధ్యతగా భావించాలన్నారు. జస్టిస్ గవాయ్ తన ప్రసంగంలో యువ న్యాయవాదులకు, న్యాయ రంగ ప్రవేశిస్తున్న విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. నేటి ప్రపంచంలో న్యాయవ్యవస్థ ముందున్న సవాళ్లను గుర్తు చేసిన ఆయన, మన దేశం వివిధ లీగల్ ఛాలెంజెస్‌ను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో, న్యాయవాదులు, న్యాయ సేవలో ఉన్న వారు 'ఎవరేం చెబుతున్నారు' అనే విషయాన్ని క్షుణ్ణంగా వినడం చాలా ముఖ్యం అన్నారు. న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించే సమయం ఆసన్నమైంది. సరైన పద్ధతిలో దాన్ని వినియోగించుకుంటే, ఇది తీర్పులను వేగంగా ఇవ్వడంలో దోహదపడుతుందని సీజేఐ పేర్కొన్నారు. విద్యార్థులు, వారి కుటుంబాలు విదేశీ డిగ్రీల కోసం ఆర్థికంగా భారమవ్వకూడదని హెచ్చరించిన ఆయన, మన దేశంలోనే నాణ్యమైన న్యాయ విద్య ఉంది. విదేశీ డిగ్రీల వల్ల మన టాలెంట్ పెరుగుతుందనుకోవడం తప్పు. మన టాలెంట్ మన పనితనంతో నిరూపించుకోవాలి. ఫారిన్ డిగ్రీల కోసమే కుటుంబాలను అప్పుల పాలుచేయడం అవసరం లేదని చెప్పారు. మనం ఏ పని చేస్తున్నా, అది ఎంత మనసు పెట్టి చేస్తున్నాం అనేది ముఖ్యం. న్యాయ రంగంలో విశ్వాసం, నిబద్ధత, , ప్రజల సేవకే ముఖ్య ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన యువ న్యాయవాదులకు సందేశమిచ్చారు. ఈ స్నాతకోత్సవం సందర్భంగా డిగ్రీలు అందుకున్న విద్యార్థులు, వారి కుటుంబాల్లో ఉత్సాహం కనిపించింది. ముఖ్య అతిథుల ప్రసంగాలు యువతలో ఆశాభావాన్ని పెంపొందించాయి. నల్సార్ యూనివర్సిటీ- తన స్థాయిని నిరూపించుకుంటూ న్యాయవిద్యా రంగంలో దేశానికి ప్రతిభావంతులైన న్యాయవాదులను అందించడంలో ముందుండుతుందని చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ పేర్కొన్నారు.

## రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు

డ్రైవింగ్‌పై అవగాహన లేకపో వడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. శనివారం నల్లగొండలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమ టిరెడ్డి వెంకటరెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. తెలంగాణలో 17 ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్‌లు నిర్మిస్తున్నామని చెప్పుకొచ్చారు. 15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్క్రాప్‌కి వెళ్తున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. రాష్ట్రం వాహన సారథిలోకి ఎంట్రీ- అయిందని చెప్పారు. వాహనాల ఫిట్‌నెస్, పొల్యూషన్ అన్నీ వాహన సారథిలో చూసుకోవచ్చని తెలిపారు. ఏఐ ద్వారా డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇచ్చేలా చేస్తున్నామని అన్నారు. యాక్సి డెంట్‌లు చేస్తే లైసెన్స్‌లు వెంటనే రద్దు చేస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆటోమేటిక్ -టె-స్టింగ్ స్టేషన్, స్క్రాప్ పాలసీ, ఈవీ పాలసీ తీసుకువచ్చామని నొక్కిచెప్పారు. డ్రైవింగ్ -ట్రైనింగ్ సెంటర్లు వస్తున్నాయని...అక్కడ -ట్రైనింగ్ తీసుకున్న తర్వాతనే లైసెన్స్‌లు వస్తాయని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నల్గొండ జిల్లాలో రూ.8 కోట్లతో ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇది తెలంగాణలోనే రెండవ ఆ÷ూ సెంటర్ అని ఉద్ఘాటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో పొన్నం ప్రభాకర్ కేబినెట్‌లో కొట్లాడారని గుర్తుచేశారు. నిజాం కాలంలో మొదటి డిపో నార్కెట్‌పల్లి అని ఇప్పుడు 60 బస్సులు ఉన్నాయని.. ఇంకో 20 బస్సులు కావాలని సూచించారు. నల్లగొండ డిపోను నూతనంగా నిర్మించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## బిసి రిజర్వేషన్లు తెచ్చిన ఘనత కాంగ్రెస్‌ది

నల్లగొండ,జులై 12: బీసీ రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత తమదేననని, పేదల సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డ అన్నారు. ఇంతకాలం మాటలు చెప్పిన బిఆర్ఎస్ బిసి రిజర్వేషన్లు ఎందుకు తేలేదని అన్నారు. ఈ రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ వారు మాటలు చెప్పడం మానాలని అన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు అండగా ఉండాలని కోరారు. నల్లగొండ జిల్లా దండంపల్లి లో రూ. 8 కోట్ల వ్యయంతో ఆటోమేటెడ్ టె-స్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి మంత్రులు పొన్నం ప్రభాకర్,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. రవాణా శాఖ నుంచి ఏ అవసరమున్న నల్గొండ జిల్లాకు అధిక నిధులు ఇవ్వాలన్నారు..బస్సుల్లో ప్రయాణికుల రద్దీ పెరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని చెప్పారు. రూ.6 వేల కోట్లు-ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో పొన్నం ప్రభాకర్ కేబినెట్ లో కొట్లాడరని చెప్పారు. బీసీ రిజర్వేషన్ కాంగ్రెస్ చారిత్రాత్మక నిర్ణయమని చెప్పారు.

## బిసిలను మరోమారు మోసం చేస్తున్న రేవంత్

ప్రశ్నించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిలపెట్టుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటి వరకు నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో బీసీ డిక్లరేషన్‌కు సంబంధించిన కనీస ప్రస్తావన ఎందుకు చేయలేదని నిలదీశారు. సెప్టెంబర్‌లోపు బీసీ రిజర్వేషన్లను తేల్చాలని తెలంగాణ హై కోర్టు ఆదేశించిందని.. కాబట్టే ఎన్నికలు త్వరగా నిర్వహించి మరోసారి బీసీలని మోసం చేయడానికే రేవంత్‌రెడ్డి సర్కార్ సిద్ధమవుతోందని విమర్శించారు. రాష్ట్రపతి దగ్గర 42శాతం రిజర్వేషన్‌లకు సంబంధించిన బిల్లు పెండింగ్‌లో ఉన్నప్పుడు ఆర్డినెన్స్ తీసుకువస్తే.. ఆ బిల్లుకి గవర్నర్ ఎలా ఆమోదం తెలుపుతారని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌కి కనీస ఇంగిత జ్ఞానం లేదని, బీసీల జీవితాలతో చెలగాటం ఆడుతూ వారిని రాజకీయ అస్త్రాలుగా మార్చుకునే ప్రయత్నం చేస్తోందని లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి పూర్తి స్వేచ్ఛ ఆయా రాష్ట్రాలకు ఉందని నొక్కిచెప్పారు. రిజర్వేషన్లు కల్పించేందుకు ఒక ప్రత్యేక కమిషన్ ఏర్పాటు-చేసి రాష్ట్రంలో ఏ కులానికి సంబంధించిన జనాభా ఎంత ఉందో లెక్కలు తేలిస్తే న్యాయస్థానాల్లో వాదన నిలబడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. రిజర్వేషన్లలో వివిధ కులాలకు సంబంధించిన గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదని నిలదీశారు. కులాలకు సంబంధించిన జనాభా ప్రామాణిక గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తే కోర్టులో రాష్ట్ర ప్రభుత్వ వాదన నిలబడే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు- చేసిన బుర్ర వెంకటేశం ఆధ్వర్యంలో కమిషన్ బాధ్యతలను ఎందుకు సరిగ్గా నిర్వర్తించలేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వివిధ కులాలకు సంబంధించిన ప్రామాణిక గణాంకాలు వెంటనే విడుదల చేయాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. 2021లో వికాస్ కిషన్‌రావు వర్సెస్ మహారాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కేసులో స్థానిక సంస్థల రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు-బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించినప్పుడు 50 శాతానికి మించకూడదనే నిబంధనను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పాటించిందా అని నిలదీశారు. బీఆర్ఎస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు రిజర్వేషన్ల పేరుతో బీసీలను గతంలో వంచించాయని మండిపడ్డారు. ఇప్పుడు ఇదేవిధంగా రేవంత్‌రెడ్డి బీసీలను దగా చేసి ఓట్లు- దండుకొనే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

## బాసర ఐఐఐటి ని అభివృద్ధి చేస్తాం - మంత్రి కొండా సురేఖ

ముధోల్, జూలై 12 (విజన్ ఆంధ్ర): బాసర రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ(ఆర్జీయూకేటీ)ని మరింత అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవాదాయ,అటవీ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు,శనివారం ఆమె బాసర పర్యటన సందర్భంగా యూనివర్సిటీ అభివృద్ధిపై ఆర్జీయూకేటీలో విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయంలో ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు,బాసర ఐఐఐటీలో విద్యార్థులకు ఉత్తమ వసతులు,సాంకేతిక పరిజ్ఞానం కలిగిన విద్యా విధానాలు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. దేశంలోని ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు ఈ యూనివర్సిటీ ప్రతిష్ఠను పెంచుతున్నారని తెలిపారు,యూనివర్సిటీలో ఎటువంటి సమస్యలు ఉన్నా వాటిని తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, బోధన,బోధనేతర అంశాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారని తెలిపారు,త్వరలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో రూ.3.20 లక్షల వ్యయంతో 'ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్' ప్రారంభం కానుందని పేర్కొన్నారు. విద్యార్థులతో



ప్రత్యక్షంగా మాట్లాడుతూ సమస్యలు తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరిస్తున్నామని అన్నారు,ఈ కార్యక్రమంలో ఎంపీ గోడం నాగేశ్,ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్,ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్, ఆర్జీయూకేటీ ఉపకులపతి గోవర్ధన్,ఓఎస్‌డీ మురళీ దర్శన్,ఆర్డీఓ రత్న కళ్యాణి,ఇతర అధికారులు,విద్యార్థులు, పాల్గొన్నారు.

## టిటిడిలో అన్యమతస్థులు ఉన్నమాట నిజమే

### వీరిపై విచారణ కొనసాగుతోందన్న ఆనం
### నిరుద్యోగ అర్చకస్వాములకు 3వేల నిరుద్యోగ భృతి
### టిటిడి ఇవోతో సమావేశమైన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

తిరుమల,జులై 12(ఆర్ఎన్ఎ): టీటీడీలో అన్యమతస్థులు ఉండేది వాస్తవమని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. టీటీడీలో వెయ్యి మంది అన్యమతస్థులు ఉన్నారన్న కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై విచారణ కొనసాగుతోందన్నారు. అయితే ఎవరున్నా వారిని తొలగిస్తామని అన్నారు. రాష్ట్రంలో అర్చక నిరుద్యోగులుగా ఉన్న అర్చక స్వాములకు భృతి ఇవ్వాలని మేనిఫెస్టోలో ఉందని దేవాదాయ శాఖ మంత్రి అన్నారు. ఆ మేరకు రాష్ట్రంలో 590 మంది వేద పండితులు నిరుద్యోగులుగా ఉన్నారని.. వారికి 3 వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించి నట్లు వెల్లడించారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా రాష్ట్రంలోని పునర్నిర్మాణంలో ఉన్న ఆలయాలకు రూ.147 కోట్లు విడుదల కాకుండా నిలిచిపోయా యన్నారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా మరో రూ.11 కోట్ల నిధులు మిగతా ఆలయాలకు రావాల్సి ఉందని తెలిపారు. వీటన్నింటిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని బోర్డు, అధికారులు చెప్పారని మంత్రి వెల్లడించారు. తిరుమలలో టీటీడీ, దేవాదాయశాఖ సంయుక్త సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. టీటీడీ చైర్మన్, ఈవో, అదనపు ఈవో, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సమీక్ష చేశామన్నారు. గతంలో సీఎం చంద్రబాబు దగ్గర జరిగిన సమావేశంలో ఆలయాలకు సంబంధించిన కొన్ని సమస్యలు ముందుకు వచ్చాయని.. వాటిని చర్చించుకొని రండి అని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. దేవాదాయ చట్టం ప్రకారం 9 శాతం కామన్ గుడ్ ఫండ్ టీటీడీ నుంచి తీసుకోవాల్సిన నిబంధనలు ఉన్నాయని చెప్పారు. గతంలో 5 శాతం ఉన్న దానిని 9 శాతానికి పెంచామని తెలిపారు. విజయవాడ దుర్గ గుడికి వెళ్లేందుకు మరో రోడ్డు మార్గం వేసేందుకు టీటీడీ సహకారం కావాలని కోరారు. టీటీడీ కాలేజీ, పాఠశాలల్లో ఉన్న 192 పోస్టులను ఒప్పంద లెక్చరర్‌లతో భర్తీ చేసేందుకు చర్చించినట్లు- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. కాగా.. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన తొలి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీటీడీ ఈవో, అదనపు ఈవో, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) నిధుల విడుదల, శ్రీవాణి ట్రస్ట్ నిధులతో నిర్మిస్తున్న ఆలయాల వివరాలు, ఆలయాల పునరుద్ధరణ మరియు పరిరక్షణ, వాటి పురోగతి తదితర ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా చర్చించారు.

## ఆదాయంలో అధికభాగం వడ్డీల చెల్లింపులకు ఖర్చు

గౌరవించు కున్నప్పుడే.. అభివృద్ధి సాధ్యమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ ఎస్.మహేంద్రదేవ్ శనివారం ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్లే అంశాలపై చర్చించారు. హైదరాబాద్‌తో పాటు- రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించినట్లు సీఎం వివరించారు.రాష్ట్ర వ్యాప్తంగా సారించామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలన్నారు. యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని, మూడు రంగాల అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలియజేశారు. అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపైన ఆందోళన వ్యక్తం చేశారు. అధికశాతం వడ్డీల కారణంగా రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని ఇలాంటి విధానం ద్వారానే, సమాఖ్య వ్యవస్థ బలోపేతమవుతుందని, దేశాభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం. రాష్ట్రంలో పారిశ్రామిక రంగంతోపాటు సేవల రంగం అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఉద్యోగులకు సముచితమైన అవకాశాలు కల్పిస్తేనే రాష్టానికి కంపెనీలు వస్తాయి. హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రోడ్, ఆర్ఆర్ఆర్‌ను ఔటర్‌తో అనుసంధానిస్తూ రేడియల్ రోడ్లు నిర్మిస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా పాల్గొన్నారు. ఇదిలావుంటే హైదరాబాద్ పర్యటనలో ఉన్న సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్‌ను సిఎం రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శాలువా కప్పి అభినందించారు.

## కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కీలకమైన ఈ నిర్ణయాలను అభినంది ంచేందుకు కూడా భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్‌కు మనసు రావడం లేదని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వ హించిన మీడియా సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. విపక్షాల తీరుపై విమర్శలు గుప్పించారు. గతంలో ఎన్నో బిల్లుల విషయంలో భారత రాష్ట్ర సమితి.. భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇచ్చింది. బీసీలకు మేలు జరిగే నిర్ణయంపై మాత్రం కేసీఆర్ నోరు విప్పడం లేదు. కడుపునిండా విషం పెట్టుకొని కౌగిలించుకొన్నట్లుగా విపక్షాల ధోరణి ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి బీసీలకు రిజర్వేషన్ల పెంపు అంశంపై ఏనాడూ దృష్టి పెట్టలేదు. మేం సాధించిన రిజర్వేషన్ల పెంపును.. కవిత తన విజయంగా చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. బీసీ రిజర్వేషన్ల పెంపు ప్రక్రియను మేము చేపట్టినప్పుడు కవిత జైలులో ఉన్నారు. తిహాడ్ జైలులో ఉన్న కవిత బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఎప్పుడు పోరాటం చేశారో చెప్పాలి. ఆమె మాటలు విని తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది. కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో ఆమెకైనా స్పష్టత ఉందా? అని ఎద్దేవా చేశారు. ఇదిలావుంటే మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా ఎందుకు మార్చారో భారత రాష్ట్ర సమితి నేతలు చెప్పాలని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. చర్చకు రాకుండా సీఎం రేవంత్‌రెడ్డిని ఎందుకు దూషిస్తున్నారని ప్రశ్నించారు. అసెంబ్లీలో అర్థవంతమైన చర్చ జరగాలని ప్రజలు ఆశిస్తున్నారని తెలిపారు. నీటిపారుదల శాఖ గురించి తాము మాట్లాడుతుంటే అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

## కల్తీ కల్లు బాధితుల్లో పెరుగుతున్న కిడ్నీ బాధితులు

### కిడ్నీ పని చేయని వారి సంఖ్య 9కి చేరిక

హైదరాబాద్,జులై 12 : కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో బాధితులకు వైద్యం కొనసాగుతోంది. కల్తీ కల్లు బారిన పడిన వారిలో 33 మంది నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న వారిలో కిడ్నీ బాధితుల సంఖ్య పెరుగుతోంది. ఇప్పటికే కిడ్నీ పనిచేయని బాధితుల సంఖ్య తొమ్మిది మందికి చేరింది. ఇప్పుడు తాజాగా మరో ఇద్దరు బాధితులకు కూడా డయాలసిస్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. మరోవైపు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో 11 మంది ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు- వైద్యులు తెలిపారు. ఇంకో 12 మందిని అబ్జర్వేషన్‌లో ఉంచి చికిత్స అందిస్తున్నారు డాక్టర్లు. మరో 19 మంది వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ కల్తీ కల్లు ఘటనలో ఇప్పటి వరకు తొమ్మిది మంది మృత్యువాత పడిన విషయం తెలిసిందే. ఇక కల్తీ కల్లు ఘటనలో ప్రధాన నిందితుడు కూన సత్యం గౌడ్‌ను కూకట్‌పల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన కుమారులు రవితేజ గౌడ్, సాయితేజ గౌడ్‌ను ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేశారు. కూన సత్యం గౌడ్ అరెస్ట్‌తో నిందితుల సంఖ్య ఐదుకు చేరింది. అలాగే ఈ ఘటనలో బాల్‌నగర్ ఎ-క్సై-÷-సజ్ సీఐపై వేణుకుమార్‌పై వేటు- పడింది. కల్తీ దందాపై చర్యలు తీసుకోని కారణంగా ఎక్సైజ్ సీఐను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. అంతేకాకుండా మరికొంత మందిపై విచారణకు ఎక్సైజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. కల్తీ కల్లు ఘటనపై కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లలో మూడు కేసులు, బాలానగర్ ఎ-క్సై-సజ్ స్టేషన్‌లో ఆరు కేసులు నమోదు అయ్యాయి.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

### కేంద్ర ఎన్నికల కమిషన్ పరిశీలన

న్యూఢిల్లీ,జూలై12 : ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు- తెలుస్తోంది. త్వరలోనే దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ చేపట్టనున్నట్లు- కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు తెలిపారు. ఆగస్టులో ఓటర్ల జాబితా సవరణని ప్రారంభించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తోంది. బీహార్ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై ఇప్పటికే పెద్ద ఎత్తున విమర్శలు, ఆరోపణలు వస్తున్నాయి. ప్రత్యేక సవరణకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తూనే ఈసీకి సుప్రీంకోర్టు కొన్ని సూచనలు చేసింది. బీహార్ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరిగే పశ్చిమబెంగాల్, తమిళనాడు తదితర రాష్ట్రాల్లోనూ ఇదే పక్రియను చేపట్టనుందని ప్రచారం జరుగుతోంది. ఎన్నికలు జరిగే రాష్ట్రాల్రే కాకుండా దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సిద్ధమవుతున్నట్లు- కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఆయా రాష్ట్రాల్ల ఎన్నికల సంఘం అధికారులకు ఇప్పటికే సమాచారం ఇచ్చినట్లు- ఈసీ అధికారులు తెలిపారు. పూర్తిస్థాయి షెడ్యూల్‌ని త్వరలోనే కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.

# సంపాదకీయం

## ఉచిత పథకాలు ఎవడబ్బ సొమ్ము !

అప్పులు చేసి అభివృద్ది చేస్తున్నామన్న పాలకుల ధోరణి కారణంగా ఏటేటా రాష్ట్రాల్లో అప్పుల మూట పెరుగుతోంది. ఉచిత పథకాలే అభివృద్ది అన్నచందంగా పాలన సాగుతోంది. అభివృద్ది పక్కకుపోయింది. కేవలం పందేరాలు కొనసాగుతున్నాయి. విద్య,వైద్యరంగాలను విస్మరించారు. మంచినీటి సరఫరా సరిగా జరగడం లేదు. రోడ్ల విస్తరణ కానరావడం లేదు. దోమల నిర్మూలన అటకెక్కింది. పారిశుద్ధ్యం పడకేసింది. గ్రామాల్లో ఆర్థిక కార్యకాలాపాలు సాగడం లేదు. ఈ క్రమంలో కొత్తకొత్త పథకాలతో ప్రజలకు దోచిపెడుతూ దానకర్ణుడిలా గొప్పలు చేసామని తెలుగు వల్లభులు చాటుకుంటున్నారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాలతో ఖజానాను ఊడ్చేస్తున్నారు. ఇదంతా అభివృద్దిగా చూపుతూ..దేశమంతా ఇదే పాటించాలన్న డిమాండ్‌ను పెడుతున్నారు. ఉచిత విద్యుత్, కిలో రూపాయికే సన్న బియ్యం, ఉచిత బస్సు, ఇంటింటికీ పెన్షన్లు వంటి పథకాల జోరు కొనసాగుతోంది. వీటికి తోడు కులాల కుంపట్లు రగిలిస్తున్నారు. ఇవన్నీ అమలు చేయడానికి అప్పులు చేయడం, వడ్డీలకు మళ్లీ అప్పులు చేయడం, వివిద రకాల్లో పన్నులు వడ్డించడం అలవాటయ్యింది. ఆదాయం పెచే శాఖలపై అదేపనిగా సమీక్షలు చేయడం చేస్తున్నారు. నిజానికి రైతులకు ఎంత ఉచిత విద్యుత్ అవసరమో లెక్కలేదు. ఎవరికి ఎంత పొలం ఉ ంది..వారికి ఎంత విద్యుత్ అసవరం.. వారు ఏ పంటలు పండిస్తున్నారో లెక్కలు తీయడం లేదు. ఉచిత విద్యుత్ పొందుతున్న వారిలో ఎందరు పంటలు పండిస్తున్నారు.. ఏ పంటలు పండిస్తున్నారు..అన్న లెక్కలు కూడా లేవు. కొందరు ఇతరత్రా పనులకు ఉచిత విద్యుత్‌ను ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నిజానికి ఉచిత విద్యుత్‌ను కూడా లెక్కగట్టి ఇవ్వాలి. ఏ పంట పండిస్తారో చూడాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులతో విద్యుత్ కొని ఇస్తున్నప్పుడు దానికి లెక్కా పత్రం ఉండాలి. ప్రజలను ఆదుకోవడం వేరు..ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను అమలు చేయడం ద్వారా తమను తాము గప్ప పాలకులుగా భావిస్తున్నారు. ఇప్పుడు ఖర్చు పెడుతున్న ప్రతిపైసా వీరి జేబులోంచి తీయడం లేదు. కనీసం ఒక్క రూపాయి కూడా ఇందులో కలపడంలేదు. రైతుభరోసా కావచ్చు...రుణమాఫీ కావచ్చు...ఇతర పథకాలు కావచ్చు..దుబారాను అరికట్టాలి. దూరదృష్టి లేకుండా పథకాల పేరుతో దుబారా చేస్తే నష్టపోయేది రాష్ట్రప్రజలే అని గుర్తించాలి. రూపాయికే కిలో బియ్యం అన్నది అర్థం లేని పథకంగా ఇప్పటికే గుర్తించాల్సింది. అయినా దానిని సమీక్షించడం లేదు. ఇలాంటి పథకాలు గుదిబండగా మారుతున్నాయి. ఓ రకంగా చెప్పాలంటే దళారీలకు దందాలు చేసే పథకంగా మారింది. ఇలాంటి పథకాల వల్ల ఆర్థిక దుర్భర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చే ప్రమాదం రాకుండా చూసుకోవాలి. ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్ర వల్లభులు దీనిపై పాఠాలు నేర్చుకోవాలి. జీతాలకు ఇవ్వలేక, అభివృద్ది పనులు చేపట్టలేక, ఉన్నది ఉచితంగా దోచిపెడుతూ తామేదో ఘనకార్యం చేస్తున్నామనుకుంటున్న కాంగ్రెస్, కూటమి పాలకులు కళ్లు తెరవాలి. పథకాల కోసం కొత్తగా డబ్బుల వేట మొదలు పెట్టడం, అప్పులు చేయడం సరైనపని కాదని గుర్తించాలి. ఉన్న అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టి కొత్త అప్పులు చేయడమెలా అన్నదానిపైనా పాలకులు దృష్టి పెట్టడం దారుణం కాక మరోటి కాదు. పాలన అంటే పంచిపెట్టడం కాదని గుర్తించాలి. నగదు బదిలీలతో ప్రజలను మచ్చిక చేసుకుని ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ అధికారాన్ని గుప్పిట్లో ఉంచుకుని చేస్తున్న యత్నాలు విరమించుకోవాలి. ఉచిత పథకాలపై నెత్తీనోరు మొత్తుకుంటున్నా ఇద్దరు సిఎంలు వాటిని ఆపాలని ప్రయత్నించడం లేదు సరికదా అదేదో మహత్కార్యం చేసినట్లుగా ప్రకటనలు చేస్తున్నారు. ఇంకా ఆలస్యం చేయకుండా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత పథకాలపై కత్తెర వేయాలి. డబ్బుల పంపిణీని ఆపాలి. మరీ ముఖ్యంగా దుబారా పథకాలపై సమీక్షించాలి. ఇబ్బడి ముబ్బడిగా పోటీపడి కొనసాగిస్తున్న ఉచిత పథకాలను రద్దు చేయాలి. రైతుబంధు, రైతుల రుణ మాఫీలు, ఉచిత్ గొర్రెల పథకం, దళితబంధు వంటి పథకాల కారణంగా తెలంగాన అప్పుల్లో కూరుకుపోయింది. వీటిగురించి గొప్పలు చెప్పడం మానుకోవాలి. పథకాలు ఎంతమంచివైనా అర్హులకు సాయం అందించడంలో తప్పు లేదు. కానీ దుబారా పథకాలను కొనసాగిస్తే ప్రజలు ఊరికే వచ్చిన వాటిని తింటారు. తరవాత తిట్టడానికి కూడా వెనకాడరు. విపక్షాలు కూడా ఈ పథకాలపై చర్చించి దుబారాను అరికట్టాలని కోరాలి. లేకుంటే వారు కూడా ఇందుకు బాధ్యతులు కాగలరు. రూపాయికి కిలో సన్న బియ్యం, ఉచిత విద్యుత్, రైతుభరోసా, ఉచిత బస్సు వంటి పథకాలు ఇలా ఒక్కోటి చెప్పుకుంటూ పోతే..ఒక్కో పథకంలో ఎంతమంది పేదలు, అందులో అర్హులు ఉన్నారో లెక్క గట్టాలి. ప్రచారార్భాటాలు కాకుండా ప్రజలు తమంతగా తాము బాగుపడ్డామని చెప్పగలిగినప్పుడే సుపరి పాలన అందించిన వారం అవుతాం. 78 ఏళ్ల స్వాతంత్ర్యం తరవాత కూడా ఇంకా పేదలు అంటూ పాలన చేయడం సరికాదు. ప్రజల కష్టాలను కొంతయినా తగ్గించగలిగే నిర్ణయాలు మాత్రమే కావాలి. ప్రజలకు నేరుగా డబ్బులు పందేరం అన్నది వారిని సోమరులను తయారు చేసే ప్రయత్నం మాత్రమే కాగలదు. బంగారు పళ్లెంలో అన్నం పెట్టాలని ఎవరూ కోరుకోవడం లేదు. అన్నం తినగలిగేలా, గౌరవంగా బతికేలా వారి జీవితాలకు అడ్డం పడకుండా నిర్ణయాలు తీసకుంటే అదే మేలు. అప్పుడే ప్రజలు స్వాగతిస్తారు. ఎసి గదుల్లో కూర్చుని నిర్ణయాలు చేయడం..అవి ప్రజలకు చేరుతున్నాయో లేదో గమనించకపోవడం కాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే విధంగా చేసేందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకుంటే మంచిది. అంతేగానీ కులాలు,మతాలు పేరుతో విభజించి పథకాలు అమలు చేయడం సరికాదు.

## మహారాష్ట్ర తీర్థయాత్రకు బాన్సువాడ ఆర్టిసి టూర్ ప్యాకేజీ

### బాన్సువాడ డీ.ఎం : సరితా దేవి..



బాన్సువాడ జులై 12 (విజన్ ఆంధ్ర). బాన్సువాడ ఆర్టిసి డిపో నుంచి మహారాష్ట్ర తీర్థయాత్ర ప్యాకేజీ ప్రకటించినట్లు శనివారం డిపో మేనేజర్ సరితా దేవి ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా సరితా దేవి మాట్లాడుతూ. బాన్సువాడ ఆర్టీసీ డిపో ప్రకటిస్తున్న టూర్ ప్యాకేజీలకు అపూర్వ స్పందన లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఆర్టిసి అధికారుల ఆధ్వర్యంలో ప్రకటిస్తున్న టూర్ ప్యాకేజీ లను ప్రయాణికులు ఆదరిస్తూ, ఆర్టీసీ బస్సులకే ఆసక్తి చూపుతున్నారని ఆమె అన్నారు. భద్రత దృష్ట్యా టూరిస్టులు ఆసక్తిగా ఆర్టీసీ ప్యాకేజీల ఆదరిస్తూ, ఆకర్షితులవుతున్నారని డి.ఎం పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల నిరుపేదలకు ఈ ఆర్టిసి టూర్ ప్యాకేజీ ఎంతో దోహదపడుతుందని డి. ఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

బాన్సువాడ నుంచి మహారాష్ట్ర యాత్ర....

బాన్సువాడ పట్టణం నుంచి మహారాష్ట్రలోని పర్లే వైద్యనాథ్, అంబా జోగాయి, పండరిపూర్ విఠలేశ్వర మందిర్, సోలాపూర్ తుల్జా భవాని మాత దర్శనం, ఈనెల 20న సూపర్ లగ్జరీ బస్సు సర్వీసు ప్రారంభిస్తున్నట్లు బాన్సువాడ డిపో మేనేజర్ సరితా దేవి వెల్లడించారు. ఈ అవకాశాన్ని ఆసక్తి గల ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని డిఎం కోరారు.

## చెంచుల ఆర్థిక అభివృద్ధికి కృషి

### - 60 లక్షల నిధులతో బహుళార్థక సాధక కేంద్ర భవనం నిర్మాణం

### - శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 12 ( విజన్ ఆంధ్ర ) : చెంచు కాలనీ వాసుల నిమిత్తం బహుళార్థక సాధక కేంద్ర భవనం నిర్మాణం చేస్తున్నట్లు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని అనంతగిరిపల్లి చెంచు కాలనీలో ప్రధానమంత్రి జన్మాన్ పథకం కింద నిర్మించే బహుళార్థక సాధక కేంద్రం (మల్టీ పర్పస్ సెంటర్) భవన నిర్మాణానికి రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ చెంచు కాలనీ వాసుల వివిధ అవసరాల నిమిత్తం 60 లక్షల వ్యయంతో బహుళార్థక సాధక కేంద్రం భవనాన్ని నిర్మించడం జరుగుతుందన్నారు. భవన నిర్మాణంతో చెంచు కాలనీ వాసులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.



భవన ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి, ఆర్డీవో వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పలు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల, పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం ఆర్సి , జూలై -12 ( విజన్ ఆంధ్ర): గ్రామంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు, శనివారం రఘునాథపాలెం మండలం కె.వి. బంజరలో కెవి బంజర నుండి క్రొత్త తండా క్రాస్ రోడ్డు వరకు ఎస్.టి.ఎస్.డి.ఎఫ్. నిధులు ఒక కోటి 30 లక్షల అంచనాతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామంలో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని, మనం చేసే పని పది కాలాలపాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణ పనులను గ్రామ ప్రజలు పర్యవేక్షించాలని అన్నారు. నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. గ్రామంలో గుడిసెల్లో ఉంటున్న నిరుపేదలను ఎంపిక చేసి వారికి 5 లక్షల రూపాయల సహాయం అందించి సొంత ఇళ్ళు నిర్మాణం చేసే విధంగా అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన మొక్కలు పెంచడం లక్ష్యం

### వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల, జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం, జూలై -12 ( విజన్ ఆంధ్ర): వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యకరమైన, ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచడం లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ విక్రమ్ సింగ్ లతో కలిసి శనివారం, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధి 8వ డివిజన్ వై.ఎస్సార్ నగర్ లో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని 2 ఎకరాల స్థలంలో ఆర్కానట్ (వక్క) మొక్కలు నాటారు. ఈ సందర్భంగా లిమంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి వన మహోత్సవం కార్యక్రమం క్రింద నాటిన మొక్కలకు రెగ్యులర్ గా వాటరింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో రోడ్డు కిరువైపులా, డివైడర్ల వద్ద మొక్కలు నాటేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. రోడ్డు విస్తరణ పనులు చేసే సమయంలో చెట్లను తరలించే టెక్నాలజీ వినియోగించాలని అన్నారు. ప్రజలకు, వాతావరణానికి ఉపయోగపడని మొక్కలు గతంలో నాటే వారని, నేడు ప్రజలకు, రైతులకు ఉపయోగపడే విధంగా మోడల్ ప్లాంటేషన్‌లో పంటనిచ్చే ఆర్కానట్ (వక్క) మొక్కలు నాటుతున్నామని అన్నారు. రోడ్డు మీడియన్ లలో వేసిన కోనోకార్పస్ మొక్కల వల్ల ఆరోగ్యానికి ఇబ్బందని వస్తున్న వార్తల దృష్ట్యా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో పూర్తి స్థాయిలో తొలగించామని, వీటి స్థానంలో మహాగని, ఆర్కానట్ మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అటవీ, సంబంధిత శాఖల అధికారులు, లక్కీ కిడ్స్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు బాసటగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాల పరవళ్ళు

### మంత్రి తుమ్మలకు జేజేలు పలుకుతున్నరైతులు



ఖమ్మం బ్యూరో , ఏప్రిల్ 12 (విజన్ ఆంధ్రా ): రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నదాతలకు బాసటగా నిలుస్తున్నారు. శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా సీతారామ ప్రాజెక్ట్ ద్వారా బిజీ కొత్తూరు వద్ద మొదటి పంపు నుంచి సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీరు అందక నారుమల్లు, పొలాలకు ఎండిపోతున్న తరుణంలో పంటలకు గోదావరి నీరు విడుదల చేయించి రైతన్నలకు కొండంత భరోసాగా నిలిచారు.

రైతుల మరియు ప్రజాప్రతినిధుల విజ్ఞప్తితో....

జిల్లాలో వర్షాలు సకాలం లో పడక సాగు నీరు లేక పంటలు ఎండి పోతున్నాయని రైతులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. రైతుల విజ్ఞప్తితో రంగంలోకి దిగిన మంత్రి తుమ్మల రైతాంగాన్ని ఆదుకునేందుకు గోదావరి జలాలు విడుదల చేయాలని నిర్ణయించారు. నిర్ణయమే తరువాయిగా సీతారామ ప్రాజెక్టు నుంచి నీటినీ ఉమ్మడి ఖమ్మంలోని జిల్లా నాగార్జునసాగర్ ఆయకట్టుకు విడుదలపై నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తముమార్ రెడ్డి, కలెక్టర్లతో తుమ్మల మాట్లాడారు. ప్రస్తుతం వర్షాలు లేక, సాగర్ నీరు రాక వరి నారుమళ్లు, పొలాలు ఎండిపోతున్నాయని నాగార్జున సాగర్ నుంచి నీటి విడుదల ఆలస్యమవుతోందని, సీతారామ ప్రాజెక్టు నుంచి విడుదలకు నిర్ణయం తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ కు మంత్రి తుమ్మల సూచించారు. వెనువెంటనే విద్యుత్ శాఖ అధికారులు, ఖమ్మం, భద్రాద్రి జిల్లా కలెక్టర్లతోనూ మంత్రి తుమ్మల మాట్లాడారు. రైతంగ అవసరాలు దృష్ట్యా రైతులను ఆదుకునేందుకు తక్షణమే నీటి విడుదలకు కాంగ్రెస్ సర్కార్ నిర్ణయం తీసుకుంది.

పంటలకు ఊపిరి పోసిన మంత్రి తుమ్మల...

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలో వైరా, సత్తుపల్లి,వర్షధారం మీద ఆధారపడిన అశ్వరావుపేట, కొత్తగూడెం ,పినపాక నియోజకవర్గాల పరిధిలోని లక్షలాది ఎకరాలకు గోదావరి జలాలు అందించి రైతులకు మంత్రి తుమ్మల ఊపిరి పోశారు. లక్షలాది ఎకరాలలో పంటలు సాగు చేసి, నారుమల్లు పోసి వర్షాలు, సాగర జలాల కోసం చూస్తున్న రైతులకు సాగర్ నీరు కొంత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు ఆందోళన చెందారు. మంత్రి తుమ్మలకు సమస్యను వివరించారు. నీరు లేకుంటే పంటలు నిలువునా ఎండిపోతాయని తమ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించిన మంత్రి తుమ్మల ఆయకట్టు పరిధిలో రైతులకు నీరు అందించి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. చెప్పిన వెంటనే ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నీరు విడుదల చేయించి... రైతన్నల ఆప్తమిత్రుడిగా చెరగని ముద్ర వేశారు. మంత్రి తుమ్మల అనూహ్య నిర్ణయంతో అన్నదాతలు ఊపిరి పీల్చుకున్నారు. మంత్రి చేసిన కృషికి మంత్రి తుమ్మలకు రైతన్నలు జేజేలు పలుకుతున్నారు.

జిల్లా సస్యశ్యామలమే తుమ్మల లక్ష్యం...

ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా మంత్రి తుమ్మల కీలక అడుగులు వేస్తున్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ , సీతమ్మ సాగర్ లతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలు తీసుకొచ్చేందుకు విశేష కృషి చేశారు. సీతారామ ప్రాజెక్టు ఆది నుంచి పూర్తి చేసేలా అహర్నిశలు శ్రమించారు. అన్నదాతలు ఇబ్బందుల్లో ఉన్నారనే మాట వినగానే ప్రభుత్వం యంత్రాంగాన్ని మొత్తం కదిలించి రైతులకు నిరంధించేలా చొరవ చూపారు.

## పంటలు ఎండిపోకుండా కాపడండి: మంత్రికి రైతుల వినతి

హైదరాబాద్,జూలై12 : సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని రైతులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. రైతుల విజ్ఞప్తి మేరకు సీతారామ ప్రాజెక్టు నుంచి నీటి విడుదలపై నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్లతో తుమ్మల మాట్లాడారు. నాగార్జున సాగర్ నుంచి నీటి విడుదల ఆలస్యమవుతోందని, సీతారామ ప్రాజెక్టు నుంచి విడుదల చేయాలని కోరారు. ఖమ్మం, భద్రాద్రి జిల్లా కలెక్టర్లతోనూ మంత్రి తుమ్మల మాట్లాడారు.

## రెండు లారీలు ఢీకొనడంతో ఇరుక్కుపోయిన డ్రైవర్

విజయనగరం,జులై 12 : జాతీయ రహదారి 46పై శనివారం ఉదయం రెండు లారీలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఒక లారీలో ఉన్న డ్రైవర్ నాయుడు క్యాబిన్ సీట్లో ఇరుక్కుపోయాడు. స్థానికులు డ్రైవర్‌ను బయటకు తీయాలని ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. దీంతో అగ్నిమాపక స్టేషన్‌కి సమాచారం అందజేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది డ్రైవర్‌ను సురక్షితంగా బయటకు తీసి 108 వాహనంలో ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## కాంగ్రెస్ పార్టీవి కామారెడ్డి డిక్లరేషన్ ను కప్పిపెట్టే డ్రామాలు

- ఆర్డినెన్స్ ఆపి 42శాతం బి.సి.రిజర్వేషన్లకు చట్టబద్దత కల్పించాలి
- కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే బి.సి ముఖ్యమంత్రిని నియమించాలి
- జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్



వనపర్తి జిల్లా జూలై 12(విజన్ ఆంధ్ర ప్రతినిధి): కామారెడ్డి డిక్లరేషన్ ను కప్పిపెట్టే డ్రామాలు కాంగ్రెస్ పార్టీ ఆడుతోందని బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, పట్టణ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ ఘాటుగా విమర్శించారు. శనివారం జిల్లా కేంద్రం లోని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాస గృహం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బి. సిల ఓట్లు కొల్లగొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ఆర్డినెన్స్ అంటూ మరోసారి మోసం చేస్తుందని ఆర్డినెన్స్ ద్వారా 42శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేటట్లు ఉంటే అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి ఎందుకు పంపిందని వారు ఎద్దేవా చేశారు. 50శాతం బి.సి జనాభా దాటితే తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో చేర్చి రాజ్యాంగ సవరణ చేయాలని మీ లెక్కల ప్రకారం 42శాతం రిజర్వేషన్లు ఉన్నపుడు ఎందుకు చట్టబద్ధత కల్పించడం లేదని వారు ప్రశ్నించారు. రాజ్యాంగ సవరణ,పార్లమెంట్ ఆమోదం తర్వాతనే బి.సి. రిజర్వేషన్లు అమలు అవుతాయని తెలిసి కాంగ్రెస్ పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీని బద్నాం చేయడానికి కొత్త నాటకానికి తెరలేపిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,గొర్ల కాపరుల జిల్లా మాజీ అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, పెబ్బేరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కర్రేస్వామి, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, పెబ్బేరు మండల అధ్యక్షులు మనం రాములు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఆది జాంబవంతుని జన్మదిన వేడుకలు



ములుగు జూలై 12 (విజన్ ఆంధ్ర ప్రతినిధి ): జిల్లా కేంద్రంలో మాదిగ జాగృతి సంఘం నాయకులు కరుణాకర్ మహారాజ్ ఆధ్వర్యంలో ఆది జాంబవ మహారాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మాదిగ జాగృతి సంఘం (ఎం జె ఎస్) జిల్లా కన్వీనర్ పసుల సాగర్ మహారాజ్ హాజరై ఆది జాంబవ మహారాజ్ భూమి పై మొట్టమొదటిగా జ్ఞానాన్ని సంపాదించిన ఆది పురుషుడనీ, ఆది దేవుడు, దేవదేవుడైన ఆది జాంబవ మహారాజ్ మనిషిని మనిషిగా చూసి సైన్యాన్ని కట్టి మనుషులలో సమానత్వాన్ని చాటిన గొప్ప చక్రవర్తి అన్నారు. అలాంటి రాజుల చరిత్రను కాల రాసింది ఈ మనుధర్మం మనిషిని మనిషిగా చూడలేని ఈ మనుధర్మం పోయి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత దేశ ప్రజలకు హక్కులు సాధించబడ్డాయని పేర్కొన్నారు.అనంతరం ములుగు మండల ఎం జె ఎస్ కన్వీనర్ కరుణాకర్ మహారాజ్ మాట్లాడుతూ మాదిగ జాగృతి సంఘం అనేది రాజకీయ పార్టీలకు అతీతంగా ఉంటుందన్నారు. ప్రతి గ్రామ, మండలం లో మాదిగలు అందరిని ఐక్యం చేయుటకు ఏర్పాటు చేసిన సంఘం అన్నారు. దీని ద్వారా మాదిగలలో చైతన్యం ఏర్పడి రాజకీయంగా, సామజికంగా అభివృద్ధి అవుతారన్నారు. అనంతరం జాంభవ మహారాజ్ 2024-2025 క్యాలెండర్ ఆవిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో రాజమౌళి మహారాజ్, గడ్డం నాగరాజు, అలువాల సదానందం, కౌసల్య మహారాణి పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని



హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 12 ( విజన్ ఆంధ్ర ): వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఈ రోజు 49 వ డివిజన్ ప్రకాష్ రెడ్డి పేటలో రూ.99.70 లతో సైడ్ డ్రైనేజీ మరియు అంతర్గత రోడ్డు నిర్మాణ పనులకు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నిర్ణీత కాలంలో పనులను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సంబధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ ఏనుగు మానస రామ్ ప్రసాద్,డివిజన్ అధ్యక్షులు కాలువల రాజా మల్లారెడ్డి మరియు కాలనీ పెద్దలు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ తో కలిసి కొండపాక మండలంలోని బందారంతోటను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ గరీమగ్రవాల్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి జులై 12 (విజన్ ఆంధ్ర): ఈ రోజున జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్ శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రాజిరెడ్డి, కొండపాక మండలం బంధారం గ్రామం లోని రైతు రాజిరెడ్డి తోటను సందర్శించారు. రాజిరెడ్డి 40 ఎకరాల్లో సేంద్రియ పద్ధతిలో కాకర, బీర పందిరి సాగు విధానం లో పండిస్తున్నారు. రైతులకీ ఉద్యాన పంటల లాభాలు వివరించి, వాటి పెంపకానికి ముందుకు రావాలి అని తెలిపారు. దీనికి తోడు ప్రభుత్వం అందించే సబ్సిడీలు వివరించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఇందులో జిల్లా ఉద్యాన అధికారిణి సువర్ణ, రిజిస్ట్రార్ భగవాన్, అసోసియేట్ డీన్ చిన్న నాయక్, లక్ష్మీ నారాయణ, మండల ఉద్యాన అధికారి కౌసల్య మరియు రైతులు పాల్గొన్నారు.

## పాఠశాలకు బీరువా బహుకరించిన ఉపాధ్యాయిని



జన్నారం, జులై 12 (విజన్ ఆంధ్ర) : పాఠశాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని బీరువాను బహు కరించారు. జన్నారం మండలలోని తపాలపూర్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయినిగా పని చేసి ఇటీవలే బదిలీపై వెళ్లిన వజ్రమాల శనివారం రోజున పాఠశాలకు బీరువాను విరాళంగా అందజేశారు. పాఠశాలలో వి ద్యార్థులు ఆటల సమయంలో ఉపయోగించే స్పో ర్ట్స్ మెటీరియల్స్ అదేవిధంగా పాఠశాల రికార్డ్స్ ను భద్రపరచడానికి బీరువా ఉపయోగకరంగా ఉం టుందన్న ఉద్దేశ్యంతో ఆమె పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మురళీధర్ ,పిఇటి శరిష్మాలకు బీరు వాను అందజేశారు. ఈ సందర్భంగా బీరువా వి రాళంగా ఆమెను ప్రధానోపాధ్యాయుల తోపాటు ఉపాధ్యాయ బృందం తిరుపతి, చంద్రిక, రాజేంద ర్,గోపాల్, రామారావు, శ్రీనివాస్, సాయన్న, శరిష్మా అభినందిస్తూ వీడ్కోలు చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు

## నూతన వస్త్ర పుష్పాలంకరణ వేడుకలకు హాజరైన బీఆర్ఎస్ నాయకులు బడే నాగజ్యోతి, వై సతీష్ రెడ్డి



ములుగు జూలై 12 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): శనివారం వెంకటాపురం మండల నర్సాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దొడ్డ రామచందర్ కుమార్తె నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరై అనన్యను ఆశీర్వదించిన బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి , మాజీ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గై అశోక్ రుద్రమదేవి, సీనియర్ నాయకులు వేములపల్లి బిక్షపతి, మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, ములుగు మండల అధ్యక్షుడు సాని కొమ్ము రమేష్ రెడ్డి, ఆకుతోట చంద్రమౌళి, కోగిల మహేష్, గరిగే రఘు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కళ్ళకు సుధాకర్, సీనియర్ నాయకులు అబ్బ గోపాల్ రెడ్డి, పూరం శెట్టి సంజీవ, నూనె శ్రీను, పసుల మొగిలి, సాదు రాజు, నామాలరమేష్, ఇండ్ల రవి, కల్లపు రామస్వామి పాల్గొన్నారు.

# డ్రగ్స్ క్రయవిక్రయాల మూలాలపై ఉక్కుపాదం మోపుతాం

- గౌడ వృత్తుల ఆర్థిక అభివృద్ధికి సహకారం
- ఈత తాటి మొక్కల పెంపకానికి తోడ్పాటు
- ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు







వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 12 (విజన్ ఆంధ్ర ) : డ్రగ్స్ సంస్కృతిని సహించకుండా ఉక్కు పాదంతో అణిచివేయాలని రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల శివారెడ్డిపేట్ లో ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ను శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, శాసనసభ్యులు కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలిసి మంత్రి జూపల్లి రామకృష్ణారావు ప్రారంభోత్సవం గావించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయితో పాటు ఇతర మాదకద్రవ్యాలను సరఫరా చేస్తున్న వారిని గుర్తించి కేసుల నమోదుతో కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు. మాదక ద్రవ్యాలు ఎక్కడి నుండి సరఫరా అవుతుందనే విషయాన్ని పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరిని విడనాడి ఉమ్మడిగా కార్యాచరణ బద్ధంగా నిఘా పెట్టాలని మంత్రి సూచించారు. అవసరం అనుకుంటే ఇతర రాష్ట్రాల సహకారం కూడా తీసుకోవాలని మంత్రి సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిధులను కేటాయించి చెరువు కట్టల మీద, గుట్టల పైన, కాలువల పక్కన ఈత, తాటి, ఖజురా వంటి చెట్లను పెంచేందుకు ప్రోత్సహించాలని మంత్రి తెలిపారు. ప్రతి గ్రామంలో కనీసం 5 ఎకరాల్లో చెట్లను నాటేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. హైదరాబాదుకు అతి సమీపంలో ఉన్న ఈ ప్రాంతం నుండి నీరా, కల్లును ఎగుమతి చేసే విధంగా ఎదగాలని మంత్రి తెలిపారు. కల్లు సేవించి మరణించిన సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి తెలిపారు. కల్తీ కల్లు మూలంగా కూలి నాలీ చేసుకుని పొట్ట నింపుకుంటున్న పేదలు బలి కాకూడదని మంత్రి తెలిపారు. కల్తీ కల్లు విక్రయానికి పాల్పడుతున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని మంత్రి తెలిపారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... గౌడ్ అన్నల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ భూముల్లో ఈత, తాటి వనాలను పెంచేందుకు ప్రభుత్వం యోచిస్తున్నట్లు ఆయన తెలిపారు. శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు హాని కలిగించే సంఘటనలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాల్లో కార్యాలయాలు నిర్వహించకుండా ఉండేదుగాను ఎక్సైజ్ శాఖకు అధునాతన భవనాలను నిర్మించుకోవడం శుభ సూచకమని ఆయన అన్నారు. కల్తీ కల్లు, మాదకద్రవ్యాల నివారణకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.... సమాజ నాశనానికి డ్రగ్స్ ఎంతో కీడును కలిగిస్తున్నాయన్నారు. పల్లెల్లో కూడా డ్రగ్స్ వ్యాపిస్తున్నాయన్నాయని వాటిని అరికట్టేందుకు అధికారులు ప్రత్యేక నిఘా ఉంచాలని ఆయన తెలిపారు. అదేవిధంగా రిసార్ట్ లపై ప్రత్యేక దృష్టి సారించి డ్రగ్స్ నివారణకు అధికారుల కృషి చేయాలి అన్నారు. ముందుగా కార్యాలయ ఆవరణలో మంత్రి, సభాపతి, అధికారులతో కలిసి ఈత మొక్కలను నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ దశరథ్, సూపరింటెండెంట్ విజయ భాస్కర్, అదనపు కలెక్టర్ ఎం సుధీర్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్డీవో వాసు చంద్ర, తాసిల్దార్ లక్ష్మీనారాయణ, ఎక్సైజ్ శాఖ సర్కిల్, సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులో 880 దరఖాస్తులు

- ఓటరుగా నమోదు చేసుకోవాలి
- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
- మర్పల్లి మండల ఎంఆర్ఓ ఎస్.పురుషోత్తం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 10 ( విజన్ ఆంధ్ర ) : భూ భారతి రెవెన్యూ సదస్సులో 880 దరఖాస్తులు వచ్చాయని మర్పల్లి మండల ఎంఆర్ఓ ఎస్.పురుషోత్తం అన్నారు. ఇప్పటివరకు 40 ఫిర్యాదులను పరిష్కరించామని తెలిపారు. గురువారం మర్పల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో ఎంఆర్ఓ ఎస్.పురుషోత్తం విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూమి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం తెచ్చిందన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సులలో రైతులు వివిధ సమస్యలపై దరఖాస్తు చేసుకున్నారని స్పష్టం చేశారు. వచ్చిన దరఖాస్తులను రికార్డుల పరంగా పరిశీలించి న్యాయబద్ధంగా ఉన్న వాటిని వెంటనే పరిష్కరిస్తున్నామని అన్నారు ఎంఆర్ఓ పరిధిలో పరిష్కరించలేని దరఖాస్తులను ఉన్నతాధికారుల దృష్టికి తెస్తున్నామని చెప్పారు. నూతన రేషన్ కార్డుల గురించి 600 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అందులో 300 దరఖాస్తులను పరిశీలించి అప్రూవల్ చేశామని చెప్పారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఓటరు జాబితాలో తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు ఏవైనా ఉంటే అధికారులను సంప్రదించి మార్పులు చేయించుకోవచ్చు అని హితవు పలికారు ఒకే కుటుంబానికి చెందిన కుటుంబ సభ్యులందరినీ ఒకే బూత్ లో ఓటు వేసే విధంగా జాబితాలో చేరుస్తున్నామని తెలిపారు.

## దొడ్డ నారాయణరావు మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అనంత ప్రకాష్



పాలకవీడు జూలై 12 (విజన్ ఆంధ్ర): తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డ నారాయణరావు మరణం పట్ల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అనంత ప్రకాష్ తీవ్ర విచారణ వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారి కుటుం బానికి తెలియజేశారు దొడ్డ నారాయణరావు తెలంగాణ సాయుధ పోరాటంలో విరోచితమైన పాత్రను నిర్వహించారని అంతే కాకుండా పిఎసిఎస్ చైర్మన్గా చిలుకూరు మండల అధ్యక్షునిగా పేద ప్రజల కోసం నిరంతరం సేవలందించిన గొప్ప వ్యక్తిని కొనియాడారు అతని జీవించి ఉన్నంతకాలం అనేక ఒడిదుడుకులు వచ్చిన ఎర్రజెండాను విడకుండా తన నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు ఆయన ఆశయ సాధన కోసం పనిచేయడం అంటే దేశంలో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా వామ పక్ష ప్రజాస్వామ్య లౌకిక శక్తులను ఏకం చేసి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు

# భక్తుల సౌకర్యార్థం డీలక్స్ బస్సులు

ఖమ్మం ఆర్సి ఏప్రిల్ 12 (విజన్ ఆంధ్ర): ఖమ్మం డిపో నుండి టూర్ ప్యాకేజీల కింద ఈ క్రింది తెలిపిన రూట్ల నందు డీలక్స్ బస్సులు భక్తుల సౌకర్యార్థం నడపబడుచున్నవి.. ఇట్టి బస్సులు ఖమ్మం కొత్త బస్టాండ్ నుండి బయలుదేరును.. అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం కలదు. ప్రతి శు క్రవారం ఉదయం 4:00కు ఒక డీలక్స్ బస్సు ఖమ్మం నుండి వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనము, పెనుగొండ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దర్శనము, ఆ తరువాత ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనంతో కలదు. సర్వీస్ నంబర్ 88666 చార్జీ ఒక్కరికి రానుపోను రూ.850 రూపాయలు . ప్రతి ఆదివారము ఖమ్మం బస్ స్టేషన్ నుండి డీలక్స్ బస్సు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దర్శనము ఆ తరువాత స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనము తో తిరుగు ప్రయాణం చార్జి ఒక్కరికి రూ.700 రూపాయలు సర్వీస్ నెంబర్ 8999.ఇట్టి తెలిపిన బస్సులకు అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యము కలదు టిక్కెట్లు ఆన్లైన్ www.tgsrtcbus.in లేదా ఖమ్మం కొత్త బస్టాండ్ లోని టికెట్ రిజర్వేషన్ కౌంటర్ నందు పొందవచ్చును.కావున భక్తులు ఇట్టి సదవకాశమును వినియోగించుకొని ఆ దేవుల కృపకు పాత్రులు కాగలరు మరిన్ని వివరాలకు ఖమ్మం కొత్త బస్ స్టేషన్ నంబర్ 9959225979 ఖమ్మం పాత బస్టాండ్ నెంబర్ 9959225965, డిపో మేనేజర్ 9959225958 అసిస్టెంట్ మేనేజర్ 7382858084 సంప్రదించగలరనిలి ఖమ్మం డిపో మేనేజర్ ప్రకటించారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

### పేదల ఆత్మబంధువు ఉత్తమ్

### మాజీ జెడ్పీటీసి మాలోతు బుజ్జి మోతిలాల్



పాలకవీడు జూలై 12 (విజన్ ఆంధ్ర): గిరిజనుల, పేదల పాలిట ఆత్మబంధువు మంత్రి ఉత్తమ్ అని పాలక వీడు మాజీ జెడ్పిటిసి మాలోతు బుజ్జి మోతిలాల్ అన్నారు. రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమధ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పలువురికి మంజూరైన చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. పాలకవీడు మండలం బెట్టేతండా గ్రామానికి చెందిన మాలోత్ వినోద్ కు రూ 60 వేలు, బానోతు సైదా రూ 60 వేలు, మాలోతు సరోజ రూ 37 వేలు,బండావత్ రవి రూ 35 వేలు మంజూరి కాగా పంపిణీ చేశారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికే కాకుండా ఎవరికి ఏ చిన్న కష్టం వచ్చినా నేనున్నానంటూ మంత్రి ఉత్తమ్ సహాయ సహకారాలు అందిస్తున్నారని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాండావత్ శివాజీ , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బండావత్ నగేష్, మార్కెట్ డైరెక్టర్ బండావత్ శ్రీను , బాలాజీ, నాగయ్య, కిషన్, రమణ, విక్రం, వినోద్, మధు పాల్గొన్నారు.

# అమరుల ఆశయాల సాధనకై ప్రతి కార్యకర్త పాటుపడాలి

### మాస్ లైన్ డివిజన్ కమిటీ సభ్యులు తేజ నాయక్

### పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం..




కారేపల్లి,జూలై 12 (విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యల పరిష్కారంకై నిరంతరం పోరాడి అమరులైన నేతల ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త పాటుపడాలని మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కమిటీ సభ్యులు గుగులోతు తేజ నాయక్ అన్నారు.మండల పరిధిలోని పోలంపల్లి నాగయ్య గుంపు పేరుపల్లి జమాలపల్లి మల్లన్న గూడెం గుంపెల్ల గూడెం మాదారం గోవిందతండ టేకులగూడెం గాదపాడు మాణిక్యారంలో శనివారం గోడ పత్రికలను ఆవిష్కరించి న్యూ డెమోక్రసీ నేతలు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా తేజ నాయక్ మాట్లాడుతూ జూలై 16 న రాయల చంద్రశేఖర్ మొదటి వర్ధంతి సందర్భంగా ఇల్లందు పట్టణంలో స్మారక స్థూపాల ఆవిష్కరణ సభ నిర్వహిస్తున్నామని ప్రజలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. విప్లవోద్యమంలో నిస్వార్ధంగా ప్రజల కోసం ప్రాణాలర్పించిన ఎల్లన్న,రాయల చంద్రశేఖర్,గండి యాదన్నల విప్లవ పోరాట స్ఫూర్తిని ఇల్లెందు ప్రాంత ప్రజలు సింగరేణి మండలవాసులు అండగా నిలిచారని వారి ఆశయాలను కొనసాగిస్తాం అన్నారు.ప్రజా అభివృద్ధి కోసం ఆనాడు సాయుధ మార్గాన్ని ఎంచుకొని పీడిత ప్రజలను చైతన్యవంతం చేశారన్నారు.నోరులేని ఆదివాసీలు,దళితులు ఇతర పేద వర్గాలు దోపిడికి గురవుతుంటే వారికి ప్రశ్నించడం నేర్పించినట్లు తెలిపారు.భూమిలేని పేదలకు భూమి పంచి ఇవ్వడంతో పాటు కూలి రేట్లు,తునికాకు రేట్లు,అధిక ధరల నియంత్రణ కోసం పోరాడారని కొనియాడారు. వడ్డీ నాగుల వ్యాపారస్తుల నడ్డి విరిచారనీ,ఊళ్ళల్లో బడులను పెట్టించారన్నారు.దోపిడీ దౌర్జన్యాలను ఎదిరించి పోరాడిన ఆనాటి ప్రభుత్వం ఎల్లన్నను ఎన్కౌంటర్ పేరుతో హత్య చేశారని ఆరోపించారు.అమరుల ఆశయాల వెలుగులో నేటితరం ప్రయాణించి నేటి పాలకులు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజా ఉద్యమాల కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టియు సిఐ సంయుక్త మండల కార్యదర్శి ధారావత్ సక్రు నాయక్ పంచాయతీ కార్మిక సంఘం సభ్యుడు హరిదాస్ గుగ్గులోతు లక్ష్మణ్ అఖిల భారత ఐక్యరైతుసంఘం పూలకాని సత్తిరెడ్డి తాటి పాపారావు కురసం వెంకటేశ్వర్లు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## సిట్ విచారణకు విజయసాయి డుమ్మా

### మరోమారు హాజరవుతానంటూ సమాచారం

అమరావతి,జూలై12 : మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి శనివారం సిట్ విచారణకు హాజరుకాలేదు. అయితే తాను విచారణకు రాలేనని సిట్ అధికారులకు ముందే సమాచారం ఇచ్చారు. తనకు ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలు ఉండటం వలన రాలేకపోతున్నట్లు– విజయసాయి సమాచారం పంపారు. తాను రేపో మాపో విచారణకు వచ్చే తేదీని తెలియజేస్తానని చెప్పారు. కాగా.. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఒకసారి సిట్ ముందు విజయసాయి విచారణకు హాజరయ్యారు. అయితే ఈరోజు సిట్ ముందుకు విజయసాయి రావాల్సి ఉండగా.. అంతుముందే సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆయన ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. ఎవరైతే కర్మను చేస్తారో వారు అనుభవించక తప్పదు అనే విధంగా భగవద్గీతకు సంబంధించి ఓ శ్లోకాన్ని ఆయన పోస్టు చేశారు. కాగా.. ఈ కేసుకు సంబంధించి ఏప్రిల్ 18న విజయసాయిని తొలిసారి సిట్ అధికారులు ప్రశ్నించారు.

## సూపరిండెంట్ ఎం నరేందర్‌కు ఆత్మీయ సన్మానం



ఖమ్మం, ఏప్రిల్ 12 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ వైద్య మరియు ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం హెచ్ వన్ ఐ ఎన్ టి యు సి జిల్లా ప్రధాన ఆసుపత్రి కమిటీ తరుపున జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపర్డెంట్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం నరేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు, మరియు సూపర్డెంట్ బాధ్యతలు అప్పగించిన ఎల్ కిరణ్ కుమార్ ని వారి సేవలను అభినందిస్తూ శాలువాతో సత్కరించి అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి N.సందీప్, సభ్యులు రమేష్,దినేష్, కళ్యాణి, రేవతి, శ్రావణి, కుమారి సునీత సాహెద,పావని,హైమావతి ,రేణుక,సైదులు రామారావు, సాయి తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను పరిష్కరించండి

## సానుకులంగా స్పందించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ , ఎంపి రేణుకచౌదరి, చల్లా వంశీచంద్ రెడ్డి





ఖమ్మం ఏప్రిల్ 12 (విజన్ ఆంధ్ర): సదీర్ఘంగా పెండింగ్ లో ఉన్నఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఖమ్మం నగరంలోని పలువురు జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసి విన్నవించారు. కొత్తగా జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఖమ్మం సెగ్మెంట్లో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ళ సమస్యపై కలెక్టర్ కు మెమోరాండంను సమర్పించారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల ,రఘునాధపాలేం మండలం వివెకంటాయపాలేం రెవెన్యూగ్రామాల పరిధిలో పలు సర్వే నెంబర్లో23.02 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గంలోని జర్నలిస్టులకు కేటాయించిందని దీనికి అప్పటి ప్రభుత్వ క్యాబినెట్ అమోద ముద్ర వేసిన తరువాత ప్రభుత్వం జీవో నూ కూడా జరిచేసిందని ఈ లోగా ఎన్నికల కోడ్ రావడంతో అప్పట్లో ఆ ప్రక్రియ నిలిచిపోయిందని కలెక్టర్ కు వివరించారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడం లేదని పలువురు జర్నలిస్టులు తమ అవేదనను కలెక్టర్ కు వివరించారు.హైద్రాబాద్ నగరంలోని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌజింగ్ సోసైటికి సంబంధించి సుప్రింకోర్టు తీర్పు ఇస్తే దానిని కూడా ఖమ్మం జర్నలిస్టు హౌజింగ్ సోసైటికి అనువయించి ఒక సాకుగా చూపిస్తూ పెండింగ్ లో పెట్టి నాన్చుతున్నారని,ఇది సి ఎం హామి క్రింద జారీ అయిన జివో కనుక మరోసారి మా సమస్యను పరిష్కరించి ఖమ్మం సెగ్మెంట్లో ని జర్నలిస్టులకు న్యాయం చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడానికి క్రషి చేస్తామని,ఫైల్ ను తెప్పించుకొని స్టడి చేస్తానని హామి ఇచ్చారు. న్యాయపరమైన అంశాలను కూడా పరిగణలోకి తీసుకుంటామన్నారు.

రేణుకచౌదరి,వంశీచంద్ రెడ్డిలకు కూడా జర్నలిస్టుల వినతిపత్రాలు ఖమ్మం అసెంబ్లీ నియోకవర్గంలోని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యపై శుక్రవారం ఖమ్మం నగరంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో రాజ్యసభ సభ్యురాలురేణుకచౌదరి,ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్ రెడ్డిలను కూడా ఖమ్మం జర్నలిస్టులు కలిసి వినతిపత్రాలను అందజేశారు.కాంగ్రెస్ మ్యానిఫెస్టో లో కూడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను అందిస్తామనే హామి ఇచ్చారని,గత ప్రభుత్వం జారీచేసిన జి వోను ప్రస్తుత ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వెంటనే ఈ సమస్యను పరిష్కరింపజేయాలని జర్నలిస్టులు రేణుకచౌదరికి,వంశీచంద్ రెడ్డి లకు విన్నవించారు దీనికి తీవ్రంగా స్పందించి ఇరువురు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలన్నింటిని ఒక్కొక్కటికి నెరవేర్చుకుంటూ వస్తున్నామని,జర్నలిస్టుల ఇళ్ళ సమస్యను కూడా త్వరగా పరిష్కారం అయ్యేందుకు శాయశక్తులా క్రషి చేస్తామని హామి ఇచ్చారు.

పై కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్ రావు,స్థంభాద్రి జర్నలిస్టుల హౌజింగ్ సోసైటి అధ్యక్షులు కనకం సైదులు,టిజెఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి,సీనియర్ జర్నలిస్టు,ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ నల్లజాల వెంకట్రావ్ ,టియుడబ్ల్యుజె (ఐజెయు)నగర అధ్యక్ష కార్యదర్శులు మైసాపాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్ ,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు మామిడాల భూపాల్ రావు,వివిధ సంఘాల నాయకులు జనార్దనాచారి,పసుపులేటి సత్యనారాయణ,కళ్యాణ్,హరీశ్ కొరికుప్పుల రాంబాబు,కళ్యాణచక్రవర్తి,జగదీశ్,రవి,గోసుల నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

# రెవెన్యూ శాఖ ప్రక్షాళన దిశగా జిల్లా కలెక్టర్ అనుదీప్ చర్యలు

## కంప్యూటర్ ఆపరేటర్లు, భూ భారతి ఆపరేటర్ల బదిలీ



ఖమ్మం బ్యూరో , జూలై -12 ( విజన్ ఆంధ్రా ): జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి రెవెన్యూ శాఖ ప్రక్షాళన దిశగా చర్యలు చేపట్టారు. రెవెన్యూ శాఖ పరిధిలో ఒకే చోట చాలా కాలం నుండి పనిచేస్తున్న 14 మంది కంప్యూటర్ ఆపరేటర్లను, 21 మంది భూ భారతి ఆపరేటర్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించేందుకు గాను ఎన్నో ఏళ్లుగా ఒకే చోట పని చేస్తున్న వారిని బదిలీ చేస్తూ కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు. రెవెన్యూ శాఖలో సిసిఎల్ఏ పరిధిలో టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్లు, భూభారతి ఆపరేటర్లుగా పనిచేస్తున్న సిబ్బందిని బదిలీ చేసి రిలీవింగ్, జాయినింగ్ కు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత మండలాల తహసిల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు. పాలనలో జవాబు దారీతనం, పూర్తి పారదర్శకత దిశగా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. అత్యంత కీలకమైన రెవెన్యూ శాఖలో అన్ని స్థాయిల అధికారులు, సిబ్బంది విధుల్లో అవినీతికి ఆస్కారం లేకుండా, ప్రజలకు న్యాయం చేకూర్చాలనే నిబద్ధతతో నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు.

# చుక్క రమేష్ కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం పంపిన కేటీఆర్



ములుగు జూలై 12 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): శనివారం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామ కాంగ్రెస్ సర్కారు వేధింపులకు బలైన చుక్క రమేష్ కుటుంబానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం పంపగా రెడ్కో మాజీ చైర్మన్ వై. సతీష్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి బడే నాగజ్యోతి, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ రావు. చుక్క రమేష్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు డబ్బులు అందజేసి వారు మాట్లాడుతూ.. చుక్క రమేష్ ది కాంగ్రెస్ ప్రభుత్వ హత్య అని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్లలో జరుగుతున్న అవకతవకలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు పోలీసులను పంపి వేధించారని అన్నారు. అర్హులకు, నిజమైన పేదలకు ఇల్లు రావాలని మాట్లాడినందుకు కాంగ్రెస్ సర్కారు కక్షగట్టి ప్రాణాలు తీసుకుందని మండిపడ్డారు. ములుగు జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా ఇప్పిస్తూ వారు ఇష్టారాజ్యంగా లంచాలు దండుకునేలా ప్రోత్సహిస్తున్న జిల్లా మంత్రి సీతక్క వసూళ్ల వ్యవహారం బయటపడుతుందని చుక్క రమేష్ పై సర్కారు కక్ష కట్టిందన్నారు. ఈ క్రమంలోనే అక్రమాలు బయటపెట్టిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ పైన సీతక్క మనుషులు కాంగ్రెస్ గుండాలు దాడి చేశారన్నారు. ఇలా ములుగులో జరుగుతున్న దారుణాల బయట పడుతుండడంతో సీతక్క తన అధికార బలాన్ని ఉపయోగించి చుక్కా రమేష్ ప్రాణాలు తీసుకున్నారని ఆరోపించారు. చుక్కా రమేష్ మరణంపై ఎంక్వయిరీ జరిపించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసుల వేధింపులతో రమేష్ మరణించారనీ ఆయన కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ. 50 లక్షల రూపాయల పరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్కో మాజీ చైర్మన్ వై సతీష్ రెడ్డి, ములుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బడే నాగజ్యోతి, ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ రావు గారు, ములుగు జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

## దేవాలయానికి "మేళతాళం" పరికరాన్ని బహుకరించిన అనుమారి వేణుగోపాల్ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం




రంగారెడ్డి బ్యూరో, జూలై12(విజన్ ఆంధ్ర): షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచి భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, అర్చకులు ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పట్టణంలోని ఈశ్వర్ కాలనీకి చెందిన అనుమారి వేణుగోపాల్ అనే భక్తుడు దేవాలయానికి నూతన మేళ తాళం పరికరాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా మేళ తాళం బహుకరించిన అనుమారి వేణుగోపాల్ ను దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పులిమామిడి శ్రీశైలం గౌడ్ పూలమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. భగవంతునికి హారతి ఇచ్చే సమయంలో ఈ మేళ తాళం వినియోగిస్తారు. భక్తులు భగవంతునిపై విశ్వాసంతో ప్రార్థనలు చేసి తమ కోరికలు నెరవేరిన తర్వాత తమకు తోచిన కానుకలు విరాళంగా అందజేయడం ఎంతో సంతోషకరమని అన్నారు. దేవాలయ అభివృద్ధికి సహకరిస్తున్న జాతరకు భక్తులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, క్యాసెట్ శ్రీనివాస్, ప్రవీణ్ యాదవ్, సుప్ప నర్సింలు, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, లింగమయ్య, శేఖర్ గౌడ్, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, రవి, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కొండపాక ప్రభుత్వ పాఠశాలకు 65 వేల విలువచేసే సౌండ్ సిస్టం అందించిన అనంతుల శ్యామ్ మోహన్



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి. 12 జూలై (విజన్ ఆంధ్ర): జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరీయసి అన్న నానుడికి ప్రత్యక్ష రూపంగా శ్రీ అనంతుల శ్యామ్ మోహన్ పిసిసి క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్స్ చైర్మన్ ,ప్రముఖ పారిశ్రామికవేత్త గారు తన పుట్టిన ఊరు కొండపాక గ్రామంలోని తను చదివిన పాఠశాల జడ్పిహెచ్ఎస్ కొండపాక పాఠశాలకు 60 వేల రూపాయల విలువగల మైక్ సౌండ్ పబ్లిక్ అడ్రస్ సిస్టం ను బహుకరించారు విద్యార్థులు గొప్ప వారిజీవితాన్ని ఆదర్శంగా తీసుకొని గ్రామస్థాయి నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ ఒక గొప్ప స్థాయి కి చేరిన వారి తో స్ఫూర్తిని పొందాలని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానానికి చేరి వారు పుట్టిన ఊరుకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి అంచెలంచలుగా ఎదుగుతూ ఉన్నత స్థానానికి ఎదిగిన శ్రీ అనంతుల శ్యామ్ మోహన్ గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరుకోవాలన్నారు.పుట్టిన ఊరును చదివిన బడిని గుర్తుంచుకోవడం దాని అభివృద్ధికి పాటుపడడం అభినందనీయమని చెప్పారు ఇందులో పాఠశాల ఉపాధ్యాయులు అశోక్ తిరుపతి రవీందర్ రెడ్డి బాలకిషన్ వెంకటనారాయణ ఉపాధ్యాయులు శ్రీలత శోభారాణి కృష్ణవేణి రికార్డర్ అసిస్టెంట్ సాబీర్ హుస్సేన్ సి ఆర్ పి బాలకిషన్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం గురించి సంబంధిత అధికారులతో నిర్మాణం ఆలస్యం కాకుండా చూడాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి12 జూలై (విజన్ ఆంధ్ర): శుక్రవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం గూర్చి అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, జిల్లా అధికారులు, ఆర్డీఓ, తహసిల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ లతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ మీటింగ్ లో సమీక్ష నిర్వహించారు. ఈ జూమ్ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తహసిల్దార్, ఎంపీడీవో కలిసి మండలంలో ఎక్కడ ఇసుక నిల్వలు వెరిఫై చేసుకుని ఇందిరమ్మ ఇళ్ల కు ఇసుక పంపిణీకి టోకెన్స్ జారీ చెయ్యాలని తెలిపారు. మోయతుమ్మెద వాగు, కూడవెల్లి వాగు మరియు వాటి ఉప కాలువలలో ఇసుక నిల్వలు ఉన్న మండలాల్లో ఎలాంటి సమస్య లేదని మిగతా దగ్గర మండలాల్లో సైతం వాగులలో ఇసుక తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో లకు తెలిపారు.ఎంపీడీవో లు తహసీల్దార్ లకు ఇసుక కావాలని రిక్వెస్ట్ పెట్టుకోవాలి. ఇసుక స్లిప్ కు తప్పనిసరిగా ట్రాక్టర్ వద్ద ఉండాలని ఎక్కడైనా అక్రమంగా తరలిస్తే సీజ్ చెయ్యాలని ఆదేశించారు. లబ్ధిదారులకు మార్గదర్శకాల ప్రకారం ఇసుక స్లిప్పులు అందజేయాలని తహసిల్దార్ నీ ఆదేశించారు.మీ అధీనంలో ఇసుక నిలువలు ఉన్న యెడల నిరుపేద ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇవ్వాలని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో బేస్మెంట్ స్థాయిలో పూర్తి అయ్యాక పోటో క్యాప్చర్ చేసి ఆన్లైన్ లో అప్లోడ్ చెయ్యాలని లబ్దిదారులు గ్రామీణ బ్యాంకు లలో కాకుండా వాణిజ్య బ్యాంకు లలో అకౌంట్ ఉంటే పేమెంట్ లో సాంకేతిక సమస్యలు లేకుండా డబ్బులు అకౌంట్ లోకి వస్తాయని సూచించారు. అందరు అధికారులు సమన్వయంతో ఇందిరమ్మ ఇళ్లు కు ఎలాంటి ఇసుక కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో వనమహోత్సవం లక్ష్యాన్ని సైతం పక్కా ప్రణాళికతో పూర్తి చెయ్యాలని తెలిపారు.

# మొగిలిగిద్ద గ్రామంలో 50 లక్షలతో మైనారిటీ కమ్యూనిటీ హాల్ భవనం మంజూరు

## ప్రొసీడింగ్ అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## ఎమ్మెల్యేను సన్మానించిన మొగలిగిద్ద మైనారిటీ నాయకులు మరియు గ్రామస్తులు



రంగారెడ్డి బ్యూరో, జూలై 12(విజన్ ఆంధ్ర): మొగిలిగిద్ద గ్రామంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు మొగలిగిద్ద గ్రామంలో మైనారిటీ జనాభా ఎక్కువ ఉన్నందున మైనార్టీ లకు కమ్యూనిటీ హాల్ (షాది ఖానా) మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే గారు విజ్ఞప్తి చేసిన వెంటనే మొగలిగిద్ద గ్రామంలో కమ్యూనిటీ హాల్ మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మైనార్టీ కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం 50 లక్షల రూపాయలు మంజూరు అయిన నేపథ్యంలో ప్రొసీడింగ్ ను మొగిలిగిద్ద నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా మొగిలిగిద్ద మైనార్టీ నాయకులు వీర్లపల్లి శంకర్ గారిని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్రాజ్ గౌడ్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అంబటి రాజు, మైనారిటీ నాయకులు మాలిభాయ్, రావుఫ్ బాయ్, పాషా భాయ్, హజి భాయ్, లతీఫ్ భాయ్, ఖలీల్, బబ్లు, షాబీర్, ఫాజిల్, అమిర్, సమీర్, తబ్రేజ్, అంబటి రంజిత్, భరత్, కుమార్, లడ్డు తదితర మైనార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# వైసిపి నేతల హింసా రాజకీయ ప్రవృత్తి

## పేర్నినాని వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం ఎమ్మెల్యే బోడె ప్రసాద్ విమర్శలు



అమరావతి,జులై 12 : ప్రజాస్వామ్యాన్ని అంతం చేసేందుకు వైసీపీ శ్రేణులు కుట్రలు చేస్తున్నారని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ విమర్శలు గుప్పించారు.'చీకట్లో కన్ను కొడితే.. తలలు నరికేయండి' అని కృష్ణా జిల్లా వైసీపీ అధ్యక్షులు పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తీవ్రంగా మండిపడ్డారు. చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం చేసి ప్రజల మన్ననలు పొందాలని పదేపదే చెప్తూ ఉంటారన్నారు. కానీ వైసీపీ వారు మాత్రం హత్యలు చేయండి.. తలలు నరకండని చెప్తున్నారంటే వారి పార్టీ ఆలోచనలు, నాయకుల మానసిక పరిస్థితి ఏ రకంగా ఉందో అర్థమవుతుందన్నారు. హింస, విధ్వంసం వైసీపీ పాలసీ అని పేర్నినాని వ్యాఖ్యల ద్వారా మరోసారి స్పష్టమైందని ఎమ్మెల్యే విమర్శించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. ప్రజాప్రతినిధులు చేసే ప్రతీ పనిని ప్రజలు నిశితంగా గమనిస్తారన్నారు. తప్పు జరిగితే క్షమించను అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పదేపదే చెబుతున్నారని గుర్తు చేసిన ఎమ్మెల్యే.. వైసీపీ నేతలు మాత్రం విధ్వంసమే పరమావధిగా ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు. రెంటపాళ్లలో వైసీపీ కార్యకర్త రప్పా.. రప్పా.. అని ప్లకార్డు పట్టుకుంటే.. మీడియా సమక్షంలో దానిని సమర్థించారంటే జగన్ రెడ్డి మానసిక పరిస్థితి ఎలా ఉందో అర్థం అవుతోందని ఎద్దేవా చేశారు. ఒక పార్టీ అధ్యక్షుడిగా, మాజీ సీఎంగా ప్రజాప్రతినిధులకు ఇచ్చే స్ఫూర్తి ఇదేనా అని జగన్ రెడ్డిని ఎమ్మెల్యే ప్రశ్నించారు. రప్పా.. రప్పా.. నరికేస్తాం.. అనేది వైసీపీ తీసుకువచ్చిన రాజారెడ్డి రాజ్యాంగమని విరుచుకుపడ్డారు. కూటమి ప్రభుత్వంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతోందని స్పష్టం చేశారు. రేషన్ బియ్యం, అక్రమ మైనింగ్, భూ దందా, అవినీతి సొమ్ముతో పేర్ని నాని విర్రవీగి వ్యవహరిస్తున్నారని.. ఎన్నికల ఫలితాలను గుర్తు చేసుకోవాలని హితవుపలికారు. గత ప్రభుత్వ పాలనలో బీచ్ రోడ్డులో పూరి గుడిసెలకు నిప్పు పెట్టడం, ప్రజా రక్షణ కోసం పని చేసే పోలీస్ స్టేషన్‌పై దాడి చేయడం అనేది నిజమా..? కాదా..? అని ప్రశ్నించారు. 'రప్పా.. రప్పా అని టీ-వీల ముందు కాదు.. మచిలీపట్నంలో నువ్వు అక్రమించిన వెయ్యి గజాల తమ్మిన వారి సత్రం దగ్గర కానీ, నువ్వు కబ్జా చేసిన కోటా జయరాం పొలం వద్ద కానీ, రంగనాయక స్వామి గుడి దగ్గరకు కానీ వెళ్తే అక్కడి స్థానికులు నీ రప్పా.. రప్పా.. సంగతి చెప్తారు' అంటూ బోడె ప్రసాద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# నల్లగొండలో ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభం మంత్రులు కోమటిరెడ్డి, పొన్నం జెండా ఊపారు




నల్లగొండ, జూలై 12(విజన్ ఆంధ్ర): నల్లగొండ జిల్లా కేంద్రంలోని బస్ స్టేషన్‌లో శనివారం రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, మరియు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సంయుక్తంగా ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించారు.జిల్లాకు కేటాయించిన మొత్తం 40 ఎలక్ట్రిక్ బస్సులలో మొదటి దశలో 10 బస్సులకు మంత్రులు జెండా ఊపి పచ్చజెండా చూపారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్వయంగా ఆర్టీసీ బస్ స్టేషన్ నుండి ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ వరకు బస్సును నడిపి అందరి దృష్టిని ఆకర్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మా రెడ్డి, వేముల వీరేశం, కుందూరు జై వీర్ రెడ్డి, మరియు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. నల్లగొండలో ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభంతో పర్యావరణ హిత రవాణా దిశగా మరో ముందడుగు పడినట్లయింది.

## సీసీ రోడ్డుకు నాణ్యత తప్పనిసరి: మాజీ సర్పంచ్ భృంగి ఆనంద్ కుమార్



కల్వకుర్తి, జూలై 12 ( విజన్ ఆంధ్ర): కల్వకుర్తి ఇందిరా నగర్ కమాన్ నుండి వాటర్ ప్లాంట్ వరకు నిర్మించనున్న సీసీ రోడ్డును అధికారులు, కాంట్రాక్టర్ సమక్షంలో మాజీ సర్పంచ్ భృంగి ఆనంద్ కుమార్ పరిశీలించారు. నాణ్యతలో ఏమాత్రం రాజీపడకూడదని సూచించారు. ప్రజలు దీర్ఘకాలం ఉపయోగించగలిగే విధంగా బలమైన నిర్మాణం జరగాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "ప్రజాధనం వృథా కాకుండా పనులు నాణ్యతతో పూర్తి కావాలి. ఇందులో గుత్తేదారులు ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదు. పర్యవేక్షణ చేపట్టిన అధికారులూ బాధ్యతతో వ్యవహరించాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ చిత్తారి శీను ఆంజనేయులు, పోల ప్రవీణ్ కుమార్, నాని యాదవ్, షాకీర్ అంజి, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ డబ్బుల గురించి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించి, సొంత అత్తను హత్య చేయించిన అల్లుడు

## పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఐపీఎస్ మేడం కేసు వివరాలు తెలియపరుస్తూ

సిద్దిపేట జిల్లా ప్రతినిధి జూలై 13 ( విజన్ ఆంధ్ర):గజ్వేల్ నియోజకవర్గ తొగుట మండలంలో గలతాళ్ల వెంకటేష్ తండ్రి మల్లయ్య, వయస్సు 32 సంవత్సరములు, గ్రామం పెద్ద మాసంపల్లి మండలం తొగుట. తాళ్ల కరుణాకర్ తండ్రి సత్తయ్య వయస్సు 29 సంవత్సరాలు, గ్రామం పెద్ద మాసంపల్లి మండలం తొగుట. తొగుట మండలం పెద్దమసాన్ పల్లి కి చెందిన తాళ్ళ వేంకటేష్ తండ్రి మ్మల్లయ్య, తేది 07.07.2025 నాడు తన అత్తమ్మ అయిన తాటికొండ రామవ్వను,ఎదో గుర్తు తెలియని వాహనం గుద్ది చంపి వెళ్ళిందిని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు పరిచి విచారణ ప్రారంభించిన తొగుట ఎస్ఐ రవి కాంత్ రావు, సిబ్బందితో రెండు టీమ్స్ ఏర్పాటు చేసి కేసు దర్యాప్తు ప్రారంభించారు. కేసు దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాలు మరియు టెక్నాలజీ ఉపయోగించి అల్లుడైన తాళ్ల వెంకటేష్ ను పోలీస్ స్టేషన్ తీసుకొని వచ్చి విచారించగా జరిగిన సంఘటన మొత్తం తెలియపరిచినాడు. తన స్నేహితుడైన కరుణాకర్ కు 1,30,000/- వేల రూపాయలు అప్పుగా ఇచ్చినాడు, పౌల్ట్రీ ఫార్మ్ పెట్టి, మరియు వ్యవసాయం చేసి సుమారు 22 లక్షల వరకు నష్టం వచ్చింది. ఈ సంవత్సరం మార్చి నెలలో వికలాంగురాలు అయిన మా అత్తమ్మ తాటికొండ రామమ్మ భర్త రంగయ్య, వయస్సు 50 సంవత్సరాలు, గ్రామము సిద్దిపేట గారి పైన ప పోస్ట్ ఆఫీస్ లో సంవత్సరానికి 755 రూ. కట్టి 15 లక్షల ఇన్సురన్సును , SBI బ్యాంకు లో సంవత్సరానికి 2000 రూ. కట్టి నలభై లక్షల యాక్సిడెంట్ పాలసీ ఇన్సూరెన్స్



చేయించినాడు. మరియు రైతు బీమాకు సంబంచి 5,00,000 లక్షల రూపాయలు వస్తాయని కరుణాకర్ తండ్రి పేరు మీద ఉన్నటువంటి 28 గుంటల భూమిని కూడా అత్తమ్మ పెరుపైనా చేపించినాడు. ఏదైనా వెహికల్ తో తన అత్తమ్మను గుద్ది గుత్తి చంపేసి ప్రమాదవశాస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిందని నమ్మించి ఇన్సూరెన్స్ డబ్బులు మొత్తం తీసుకుందామని ఒక పథకం ప్రకారం తన ఒక్కడి వల్ల ఇది కాదు అని ఒకరోజు తాళ్ళ వెంకటేష్, తాళ్ల కరుణాకర్ దగ్గరకి వెళ్లి పై విషయం చెప్పిమా అత్తమ్మని నువ్వు కారుతో గుద్ది చంపితే నువ్వు ఇవ్వవలసిన 1,30,000/- వేల ఇవ్వనవసరం లేదు మరియు ఇన్సురెన్స్ డబ్బులు వచ్చాక వాటిని చెర్రీ సమానం పంచుకుందామని చెప్పగానే కరుణాకర్ ఒప్పుకున్నాడు. తేదీ 07-07-2025 నాడు 0930 గంటలకు కర్ణాకర్ కు వాట్సాప్ కాల్ చేసి ఈరోజు మా అత్తమ్మను పెద్దమాసన్ పల్లి కి తీసుకొని వస్తాను ఆమెను చంపడానికి వెహికల్ తీసుకొని తుక్కాపూర్ కి రమ్మని కర్ణాకర్ కి చెప్పగా, కర్ణాకర్ సిద్దిపేట లో కార్ ఓన్ డ్రైవింగ్ ఇచ్చేవారి దగ్గర కు వెళ్లి THAR వెహికల్ నం TS 18 G 2277 ని రోజుకు Rs: 2500 రూ లకు కిరాయి మాట్లాడుకొని పెట్టి దాని యొక్క నెంబర్ కనిపించకుండ దానికి TR నెంబర్ గల స్టిక్కర్ అతికించి తుక్కాపూర్ గ్రామానికి కొద్ది దూరంలో వెంకటేష్ గురించి ఆగినాడు పది నిమిషాల తరువాత తాళ్ల వెంకటేష్ నాకు whatsapp లో ఫోన్ చేసి మా అత్తమ్మ ను మా యొక్క భూమి వద్ద రోడ్డుపైన TVS XL ఆపి తన రోడ్డుపైన కూర్చుండ బెట్టి నేను పొలంలోనికి వెళ్ళి నాను. నువ్వు వచ్చి గుద్ది చంపేయ్ అని చెప్పగా వెంటనే కర్ణాకర్ తారు వెహికల్ నడుపు కుంటూ అక్కడ రోడ్డు మీద కూర్చున్నటువంటి రామవ్వను తారు వెహికల్ తో గుద్ది అక్కడ నుంచి వేగంగా వెళ్ళిపోయి ఖమ్మం పల్లి రోడ్డు వద్ద కారు ఆపి వాట్సాప్ కాల్ లో తాళ్ల వెంకటేష్ కు ఫోన్ చేసి మీ అత్తమ్మను గుద్ది చంపేసినాను నువ్వు వెళ్లి చూసుకో అని చెప్పినాడు. అక్కడనే కారు నెంబరు ప్లేట్ కు అంటించిన TR స్టిక్కర్ తీసివేసి పారేసి సిద్దిపేటకు వెళ్లి కారు అప్పగించినాడు. ఇట్టి కీలకమైన కేసును చేదించిన తొగుట సిఐ లతీఫ్, ఎస్సై రవికాంత్ రావు, పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ మేడం గారు అభినందించి రివార్డ్ అందజేయడం జరిగింది.

# రైతాంగ భూ పోరాట ఉద్యమాలకు దిక్సూచి కామ్రేడ్ ఓంకార్.....



**ఐక్య ఉద్యమాలే రైతాంగ సమస్యలకు పరిష్కారం**
**ఏఐకేఎఫ్ రాష్ట్ర సదస్సులో ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**

ములుగు జూలై 12 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ములుగు జిల్లా కేంద్ర గిరిజన భవనంలో నిర్వహించిన ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ సమావేశానికి ఏఐకేఏఎస్ రాష్ట్ర అధ్యక్షులు మట్టయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, ఏఐకేఎఫ్ జాతీయ నాయకులు వల్లపు ఉపేందర్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ ఏఐకేఎస్, ఏఐయూకేఎస్, ఏఐకేఎంకేస్, తెలంగాణ రైతు సంఘం, ఏఐఏడబ్ల్యూఎఫ్ రాష్ట్ర బాధ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి, పాయం చిన్న చంద్రన్న, ప్రసాదన్న, సోమిడి శ్రీనివాస్, గోనె కుమారస్వామి తదితరులు హాజరై ప్రసంగించారు.అమరజీవి మద్దికాయల ఓంకార్ తన జీవితాన్ని తాడిత పీడిత ప్రజల విముక్తి త్యాగం చేశారని, దున్నేవాడికే భూమి కావాలని ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1,67 వేల ఎకరాల భూములను పేదలకు దక్కేలా కృషి చేశారని , ఆదివాసి గిరిజనులకు ఒకటి ఆఫ్ 70, పిసా చట్టాలను రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్ ను తూచా తప్పకుండా అమలు చేయాలని, పోడు రైతులందరికీ హక్కులు కల్పించి తునికాకు గిట్టుబాటు రేట్లు ఇవ్వాలని అనేక నిర్బంధాలను తట్టుకొని భూస్వాములకు పాలకులకు వ్యతిరేకంగా పోరాడి అనేక విజయాలు సాధించిన గొప్ప వ్యక్తిని నర్సంపేట నుంచి అసెంబ్లీకి శాసనసభ్యుడిగా ఐదు దఫాలుగా తిరుగులేని మెజారిటీతో ఎన్నికై చట్టసభలను కష్టజీవుల గొంతుకను ప్రజా సమస్యల పరిష్కారానికి ఉపయోగించిన ఏకైక ప్రశ్నించే గొంతుకాగా అసెంబ్లీ టైగర్ గా నిలిచాడని పేర్కొన్నారు. ఆయన త్యాగాలు ఆదర్శాల స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక చట్టాలను విధానాలను నిరసిస్తూ పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టాన్ని పోడు భూములకు అటవీ హక్కులను సాధించుకునేందుకు మార్కెట్ దోపిడిని నివారించేందుకు రాజకీయాలకతీతంగా రైతాంగాన్ని ఐక్యం చేసి పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి , కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య , రాష్ట్ర నాయకులు కుసుంబ బాబురావు, ప్రజా సంఘాల రాష్ట్ర కార్యదర్శులు వంగళ రాధసుధ, కన్నం వెంకన్న, తుకారాం నాయక్ , కర్ర రాజిరెడ్డి, గడ్డం నాగార్జున, మంద రవి, నీల రవీందర్ , కొమురయ్య, మాస్ సావిత్రి, మహమ్మద్ రాజా సాహెబ్, సుంచు జగదీశ్వర్, చిర్ర సూరి, వక్కల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం

## జాతీయ బీసీ సేన ఆధ్వర్యంలో ఆర్. కృష్ణయ్య చిత్రపటానికి పాలాభిషేకం

## 42 శాతం రిజర్వేషన్ల ప్రకటనపై బీసీ సేన సంబరాలు



రంగారెడ్డి బ్యూరో, జూలై12(విజన్ ఆంధ్ర): బీసీల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య నాయకత్వాన్ని గౌరవిస్తూ, శనివారం షాద్ నగర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం సమీపంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ ఆదేశాల మేరకు, అసెంబ్లీ బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ పర్యవేక్షణలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన బీసీ సేన నాయకులు, గత కొద్ది రోజులుగా జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణన్న మార్గదర్శకత్వంలో షాద్ నగర్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఉద్యమం ద్వారా 42% బీసీ రిజర్వేషన్ల సాధనకు గట్టి పునాది వేసినట్టు పేర్కొన్నారు. ఈ ఉద్యమ ఫలితంగా బీసీ వర్గాలకు న్యాయం జరగడంతో, ఆ పోరాటంలో కీలక పాత్ర పోషించిన ఆర్. కృష్ణయ్యకు కృతజ్ఞతగా పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్ అధ్యక్షులు అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి అసెంబ్లీ కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్ అసెంబ్లీ యువజన అధ్యక్షులు అలాది శ్రీనివాస్ టౌన్ అధ్యక్షులు తంగిడిపల్లి శంకర్ అసెంబ్లీ కోశాధికారి జమాల్పూర్ చందులాల్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్ టౌన్ కార్యదర్శి మల్కాపురం రవి టౌన్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి ఫరూక్ నగర్ మండల అధ్యక్షురాలు జక్కల జలజ ఫరూక్ నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సౌజన్య అసెంబ్లీ ప్రచార కార్యదర్శి మమత అసెంబ్లీ ఉపాధ్యక్షురాలు ఏలూరు వసంత ఉపాధ్యక్షురాలు బాలమని వార్డు అధ్యక్షురాలు సింధూర ఫరూక్నగర్ మండల్ ఉపాధ్యక్షురాలు స్రవంతి కొందరు మండల అధ్యక్షులు అనిత మండల చెన్నయ్య ఫరూక్నగర్ నందిగామ మండల అధ్యక్షులు మహేందర్ ఫరూక్నగర్ అధ్యక్షులు రవి. చౌదర్ గూడా గ్రామ అధ్యక్షులు పుర్ర రాజు చౌదర్ గూడా మండల ఉప అధ్యక్షులు అమృతం దామోదర్. మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ఆర్డినెన్స్ పేరుతో కాంగ్రెస్ మరో మోసం : లకావత్ గిరిబాబు





ఖమ్మం, ఏప్రిల్ 12 (విజన్ ఆంధ్ర ): ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ ను అటకెక్కించిన కాంగ్రెస్ సర్కార్.. ప్రస్తుతం ఆర్డినెన్స్ పేరుతో మరో మోసానికి తెరలేపిందని లివైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబులి ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. స్థానిక ఎన్నికల ముందు 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తేల్చకుండా కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. ఇప్పుడు ఆర్డినెన్స్ అంటున్న ప్రభుత్వం.. కులగణన పేరుతో ఆరు నెలల పాటు కాలయాపన ఎందుకు చేసిందో చెప్పాలని నిలదీశారు. రాష్ట్ర సర్కార్.. బీసీ కమిషన్ పేరు చెప్పి కొంతకాలం, డెడికేటెడ్ కమిషన్ పేరుతో మరికొంతకాలం, ఢిల్లీకి బిల్లు పంపి ఇంకొంత కాలం సమయం గడిపిందని మండిపడ్డారు. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై చిత్తశుద్ధి లేకే ఇలా చేస్తూ వస్తున్నదని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల అమలు కాలయాపనకే రేవంత్ సర్కారు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. చట్టబద్ధత లేని ఆర్డినెన్సు న్యాయస్థానాల ముందు నిలబడబోవని స్పష్టంచేశారు. ప్రభుత్వ అసంబద్ధ, గందరగోళ నిర్ణయాలతో తెలంగాణ బీసీ వర్గాలు నష్టపోతాయని ఆందోళన వ్యక్తంచేశారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉండి ఉంటే ఢిల్లీకి వెళ్లినపుడు కనీసం ఒక్కసారైనా బీసీ బిల్లు గురించి ప్రధానితో ఎందుకు చర్చించలేదని ప్రశ్నించారు. తన సీటును కాపాడుకునే ప్రయత్నం తప్ప, రేవంత్ రెడ్డికి బీసీల సమస్యలు పరిష్కరించడంపై లేదని తెలిపారు. రేవంత్ రెడ్డి తన నిజాయితీని నిరూపించుకునేందుకు తక్షణమే 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి స్థానిక ఎన్నికలను నిర్వహిం చాలని డిమాండ్ చేశారు.

# మానవ సమాజ సృష్టికర్త ఆది జాంబవంతుడు

## - వేముల మల్లికార్జున్ మహారాజ్, ఎంజేఎస్ జిల్లా కన్వీనర్

సిద్దిపేట, జిల్లా ప్రతినిధి జులై12 ( విజన్ ఆంధ్ర): మానవ సమాజ సృష్టి కర్త, ఆది దీపం, ఆది దేవుడు, జంబూద్వీప రాజ్య నిర్మాత ఆది జాంబవ మహారాజని, ఆయన స్వయంభువుడై వెలశాడని మాదిగ జాగృతి సంఘం (ఎం జె ఎస్) జిల్లా కన్వీనర్ వేముల మల్లికార్జున్ మహారాజ్ పేర్కొన్నారు. మాదిగ జాగృతి సంఘం (ఎం జె ఎస్) సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆది జాంబవంతుని జయంతి నిర్వహించారు. ఆది జాంబవ మహారాజు జయంతి సందర్భంగా సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో శు క్రవారం రాత్రి జాంబవంతుడి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన, మహిళలచే దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ జాగృతి సంఘం జిల్లా కన్వీనర్ వేముల మల్లికార్జున్ మహారాజ్ మాట్లాడుతూ కామధేనువు, కల్పవృక్షము, నారాయణుడు, నవ గ్రహాలు, ముప్పది మూడు కోట్ల మంది దేవతలు, బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులూ పుట్టకముందే ఆది జాంబవంతుడు స్వయంభుగా వెలిశారని చెప్పారు. సృష్టికి ఆధ్యుడు ఆది జాంబవంతుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం జె ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ మంద బాబు మహారాజ్, కవి, రచయిత పొన్నాల బాలయ్య మహారాజ్, వివిధ సంఘాల నాయకులు పెద్ద మాతరి బాబు, ఎస్సీ ఎస్టీ





విజిలెన్స్ కమిటీ సభ్యుడు గుర్రాల శ్రీనివాస్, డిఎస్పీ నాయకులు రవిబాబు, పరమేశ్వరి మహారాణి, ప్రసన్న మహారాణి, పరమేశ్వరి, ఎం జె ఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి రాజన్ మహారాజ్, నాయకులు ఉద్యోగస్తులు దేవయ్య మహారాజ్, మహేష్ మహారాజ్, మల్లేశం, బాలరాజ్, ప్రవీణ్ రాజ్, ప్రభాకర్ మహారాజ్ అశోక్ మహారాజ్, మాదిగ విద్యావంతులు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## సిద్దిపేట బైరి అంజయ్య గార్డెన్‌లో హనుమాన్ పిఠాధి పతి శ్రీశ్రీశ్రీ దుర్గా ప్రసాద్ స్వామి గురు పూజోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి జూలై 13 ( విజన్ ఆంధ్ర ): సందర్భంగాహరీష్ రావు గారు మాట్లాడుతు- మనిషికి దైవ స్మరణ... గురు పూజలో ఉన్న సంతృప్తి ఆనందం ఎందులో ఉండదు..- సిద్దిపేట లో ఏ కార్యక్రమం అయిన సిద్దిస్తుంది.. - కోటి హనుమాన్ చాలీసా పారాయణ సంకల్పం సిద్దించాలి. -శ్రీ కారణజన్ముడు దుర్గాప్రసాద్ స్వామీజీ- ఎందుకన్నానంటే కొంతమంది కొన్ని సాధించడానికి జన్మిస్తారు. అలాంటివారినే కారణజన్ములు అంటారు. - హనుమాన్ భక్తుల రూపంలో హనుమంతుడిని విశ్వవ్యాప్తం చేయడానికి ఆయన జన్మించారు .ఆయన చేస్తున్న సేవల్లో సిద్దిపేట ప్రాంతానికి ప్రాధాన్యత ఇవ్వడం మనందరికీ గర్వకారణం - ఆ పుణ్యం మన సిద్దిపేటకు కూడా దక్కుతుంది

-ఈ ప్రపంచంలో అత్యధిక హనుమాన్ మాల ధారణ చేసే భక్తులు ఎక్కడ ఉన్నారంటే సిద్దిపేటలోనే ఉన్నారంటూ తెలియజెప్పిన గురూజీ మన దుర్గాప్రసాద్ గురూజీ

-ఆధ్యాత్మిక ఆలయాల ఖిల్లా మన సిద్దిపేట జిల్లా - అమర్నాథ్ కేదారినాథ్ అయోధ్య అన్నదానాలు - దీక్షా సమయంలో వేలాది మందికి 45 రోజులపాటు హనుమాన్ భక్తులకు నిత్యాన్నదానం చేస్తున్న ఘనత సిద్దిపేటదే.- ఒక వైపు అమర్ నాథ్, కేదార్ నాథ్ అయోధ్య లో.. మరో వైపు హనుమాన్ స్వాము లకు బిక్షా కార్యక్రమం.. - దీనంతటికీ ఒక



మూల కారణంగా మన దుర్గాప్రసాద్ స్వామీజీ ప్రోత్సహిస్తున్నారు - తెలుగు రాష్ట్రాల్లో తెప్పోత్సవం నిర్వహించే ఘనత విజయవాడ తర్వాత మన సిద్దిపేట కే దక్కింది అది స్వామీజీ వల్లనే - పాఠాలు ఎవరైనా చెబుతారు జీవిత పాఠాలు కొందరే చెబుతారు ఆ కొందరిలో దుర్గాప్రసాద్ స్వామీజీ ఒకరు అలాంటి వ్యక్తి నీ ఒక గురూజీగా భావించి సన్మానించుకోవడం నా అదృష్టం..- కోటి హనుమాన్ చాలీసా మన సిద్దిపేట నుండి ప్రారంభం కావడం సంతోషం..- గొప్ప కార్యక్రమం లో అందరం భాగస్వామ్యం అవుదాం.

# ప్రతి కేసులో నాణ్యమైన ధర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్
- ప్రతి ఒక్క కేసుపై సీఐ అధికారి పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి
- లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలి
- సక్రమంగా దర్యాప్తు నిర్వహించి నేరస్థులకు శిక్షలు పడేవిధంగా కృషి చేయాలి
- దృశ్య సమీక్షా ద్వారా అధికారులకు పలు సూచనలు చేసిన ఎస్పీ

వనపర్తి జిల్లా జూలై 12 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : వనపర్తి జిల్లాలో నమోదైన ప్రతి ఒక్క కేసులో నిందితులు ఎట్టి పరిస్థితుల్లో తప్పించుకోకుండా దర్యాప్తు పురోగతిపై పూర్తి క్షుణ్ణంగా పర్యవేక్షించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పెండింగ్ కేసులపై దృశ్య సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, మిస్సింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో



నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా ఉండాలని, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమితలిమిట్లో ఉండాలని. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని, ప్రతిరోజు కేసులను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. కేసులను అన్ని కోణాలలో ఇన్వెస్టిగేషన్ చేసి కేసు ఫైనల్ చేయాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి అని తెలిపారు. లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని సీఐ లకు సూచించారు. పోక్సో, అత్యాచార కేసులలో జిల్లా భరోసా సేవలను వినియోగించుకొని, బాధితులకు మెడికో, లీగల్ సేవలను అందిస్తూ, వీలైనంత త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలని, దోషులను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టాలని అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్, ఆన్లైన్ మోసాలు, డ్రగ్ దుర్వినియోగం మరియు ట్రాఫిక్ రూల్స్ పై జిల్లా ప్రజలలో, విద్యాసంస్థలలో కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా అవగాహన కల్పిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డిసిఆర్బి ఎస్సై, తిరుపతి రెడ్డి, ఐటి కోర్, డిసిఆర్బి, కమ్యూనికేషన్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి వద్ద పెరుగుతున్న గోదావరి

భద్రాచలం,జూలై12 : భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. శనివారం ఉదయానికి నీటిమట్టం 40.5 అడుగులకు చేరింది. ఎగువ నుంచి వస్తున్న వరదతో పాటు శబరి నది ఉధృతి వల్ల గోదావరిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. రెండు రోజుల క్రితం 23 అడుగులు ఉన్న గోదావరి ప్రవాహం.. నేడు 40.5 అడుగులకు చేరింది. దీంతో స్నానఘట్టాల ప్రాంతంలోని చాలా మెట్లు- వరదనీటిలో మునిగిపోయాయి. దుమ్ముగూడెం మండలం పర్ణశాల వద్ద వరద ఉధృతి కొనసాగుతోంది. సీత వాగు వద్ద నార చీరల ప్రాంతం, సీతమ్మ వారి విగ్రహం వరద నీటిలో మునిగిపోయింది. గోదావరిలో నీటిమట్టం 43 అడుగులకు చేరితే అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు.

# బీసీ రిజర్వేషన్లపై క్యాబినెట్ తీర్మానాన్ని స్వాగతిస్తున్నా

**రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించిన సిఎంకు, పిసిసి ఛీఫ్, మంత్రులకు ధన్యవాదాలు**

**బీసీ రిజర్వేషన్లను ఎవరు అడ్డుకోవాలని చూసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు**

**క్యాబినెట్ తీర్మానం ముమ్మాటికి ఇది బీసీల పోరాట విజయమే**


**బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్ల కొండ వేణుగోపాల్ గౌడ్**




హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 12 ( విజన్ ఆంధ్ర ): ఇటీవల రాష్ట్ర సచివాలయంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో బీసీల విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను పెంచాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని, 2018 పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి బీసీలకు ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు.

క్యాబినేట్ నిర్ణయానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకాటి శ్రీహరి, ఇతర క్యాబినెట్ మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. హన్మకొండ బాలసముద్రం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీసీ సంఘాల నేతలతో కలిసి వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచాలని గత 18 నెలలుగా అనేక రూపాల్లో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామని గల్లీ నుండి ఢిల్లీ వరకు నిర్వహించిన పోరాట ఫలితమే ఈ 42 శాతం రిజర్వేషన్ల ప్రకటన, ఇది ముమ్మాటికి బీసీల విజయంగా భావిస్తున్నామన్నారు, కామారెడ్డి డిక్లరేషన్ అమలు కోసం మొదటగా తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగనన చేపట్టాలని, ఆ తర్వాత బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు పెట్టి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని డిమాండ్ చేశామని తమ డిమాండ్ ను గౌరవించి తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బిల్లును రాష్ట్ర గవర్నర్ ద్వారా గత ఏప్రిల్ 11వ తేదీన రాష్ట్రపతికి పంపించడం జరిగిందని, రాష్ట్రం ప్రభుత్వం పంపించిన బిల్లు ఈరోజు జూలై 11 నాటికి మూడు నెలలు పూర్తయిందని అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో కనీసం స్పందించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు . ఒకవైపు సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు ముగించాలని కోర్టు తీర్పులు ఇంకొక వైపు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పంపించిన బీసీ బిల్లును కనీసం పరిగణలోకి తీసుకోకపోవడంతో ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రభుత్వం తనకున్నటువంటి సర్వ అధికారాలు ఉపయోగించి గత ప్రభుత్వం చేసిన పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి ప్రత్యేక పరిస్థితుల దృశ్య బీసీ రిజర్వేషన్ల 42 శాతం పెంచడానికి ఒక ఆర్డినెన్స్ తీసుకువచ్చి గవర్నర్ ద్వారా ఆమోదించుకొని బీసీ రిజర్వేషన్లు కచ్చితంగా 42 శాతం అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని ఇలాంటి సమయంలో రాజకీయ పార్టీలు బీసీల రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని బీసీ రిజర్వేషన్లను రాజకీయంగా బలిపీఠం ఎక్కించకుండా బీసీ రిజర్వేషన్ల పెంపుకు అన్ని పార్టీలు సహకరించాలని వేణుగోపాల్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్లను ఆట కేక్కించాలని చూస్తే ఎవరిని కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదని న్యాయస్థానాలను అడ్డుపెట్టుకొని కొంతమంది కోవర్టుల ద్వారా లేనిపోని న్యాయపరమైన చికాకులు పెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తే కచ్చితంగా వారికి తగిన బుద్ధి చెప్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు . బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అగ్రకుల సమాజం సంపూర్ణంగా మద్దతు ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైందని, గత ప్రభుత్వంలో బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవడానికి కోర్టులను వేదికలుగా చేసుకొని అగ్రకులాలు 34% అమలు కాకుండా అడ్డుకున్నారని ఇప్పుడు కూడా అదే వైఖరితో వ్యవహరిస్తే బీసీలు కూడా అగ్రవర్ణాలకు కల్పిస్తున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయించాలని రోడ్లపైకి రావలసి వస్తుందని రద్దు చేసే వరకు కచ్చితంగా సమరశీలమైన పోరాటాలు చేయాల్సి వస్తుందని ఆయన సున్నితంగా హెచ్చరించారు ఈ మీడియా సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బీసీ విద్యావంతుల వేదిక జిల్లా కన్వీనర్ డా. చిర్ర రాజు గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కాసగాని అశోక్, పెరుమాండ్ల అనిల్ గౌడ్, పంజల మధు గౌడ్, తెల్ల సుగుణ బీసీ మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షురాలు మాదం పద్మజ దేవి, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మేలా శోభరాణి, బీసీ మహిళా జిల్లా నాయకురాలు, తెల్ల సుగుణ, మౌనిక తదితరులు పాల్గొన్నారు

## హుస్నాబాద్ మునిసిపాలిటీకి సంబంధించిన TUFIDC పనులపై సమీక్షా సమావేశం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి జులై 12( విజన్ ఆంధ్ర): సిద్ధిపేట జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గరిమ అగ్రవాల్ హుస్నాబాద్ మునిసిపాలిటీ పరిధిలో చేపట్టిన TUFIDC పనులపై సమీక్షా సమావేశాన్ని సిద్ధిపేటలోని ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి హుస్నాబాద్ మునిసిపల్ కమిషనర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పబ్లిక్ హెల్త్), డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పబ్లిక్ హెల్త్), అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పబ్లిక్ హెల్త్) మరియు కాంట్రాక్టర్లు హాజరయ్యారు. సమీక్ష సందర్భంగా అదనపు కలెక్టర్ వివిధ పనుల పురోగతిని పరిశీలించారు. పనుల నాణ్యతను మెరుగుపరచడంతో పాటు, వేగంగా పూర్తి చేయాల్సిందిగా అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు సూచనలు ఇచ్చారు. ప్రజలకు ప్రయోజనం కలగాలంటే సమయానికి లోపల ప్రాజెక్టులు పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు.

## ఘనంగా మనియార్ పెళ్లి రోజు వేడుకలు...



కారేపల్లి,జులై 12(విజన్ ఆంధ్ర): స్థానిక వాణిజ్య వ్యాపార వేత్త ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు జిల్లా వాణిజ్య ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్ పెళ్లి రోజు వేడుకలు పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.కేక్ ని తినిపించి మనియార్ కు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సౌమ్యుడు, నిరంతరం కాంగ్రెస్ పార్టీకి కృషి చేస్తూ పార్టీ అభివృద్ధిలో తన వంతు పాత్రను పోషిస్తున్న మనియార్ దంపతులు నిండు నూరేళ్లు ప్రజా సేవలో వర్ధిల్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్,సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య,జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతి రావు, రామ్మూర్తి నాయక్,ఎస్సీ సెల్ నాయకులు మేదరి టోనీ,మైనారిటీ సెల్ నాయకులు తాజుద్దీన్,టౌన్ ప్రెసిడెంట్ పొలగాని శ్రీను,మైనారిటీ నాయకులు హనీఫ్,షాది ఖానా చైర్మన్ మజీద్ పాషా,అదెర్ల రాములు,తోగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం చేపట్టిన భక్తుడు అబ్బగోని లక్ష్మినర్సాగౌడ్..



బోధన్,జులై 11 (విజన్ ఆంధ్ర): బోధన్ పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో గల వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఓ భక్తు డు భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించా రు.రెంజల్ మండలం సాటాపూర్ గ్రామానికి చెంది న అబ్బగోని లక్ష్మీనర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## గణపతి దీక్ష తేదీల కరపత్రం ఆవిష్కరణ



హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 12 ( విజన్ ఆంధ్ర ): గత 25 సంవత్సరాల నుండి స్వయంభు శ్రీ శ్వేతార్కమూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రం గణపతి మాలలు వేసుకుంటున్నారు ఈ క్రమంలో 108 రోజులు 41 రోజులు 21 రోజులు 16 రోజులు 11 రోజులు దీక్షలు తీసుకుంటున్నారు పురాణాల్లో చెప్పినటువంటి విషయం పార్వతి దేవి కూడా ఈ యొక్క గణపతి దీక్షను తీసుకున్నది అని చెప్తుంది అలాంటి ఈ గణపతి దీక్షను ఈ దేవాలయంలో తెలంగాణలో మొట్టమొదటిసారిగా ఈ దేవాలయం నుండి ప్రారంభం అయినది మరియు ఇప్పటివరకు నిర్విరామంగా వేలాదిమంది భక్తులచే గణపతి దీక్షను తీసుకోవడం జరుగుతుంది ఈ సంవత్సరం గడప దీక్ష తేదీలు ప్రకటించడం జరిగింది. 41 రోజుల మండల దీక్ష జూలై 26వ తేదీ ప్రారంభం 21 రోజులు అర్ధమండల దీక్ష ఆగస్టు 16వ తేదీ ప్రారంభం16 రోజుల షోడశదీక్ష ఆగస్టు 21వ తేదీ ప్రారంభం 11 రోజులు ఏకాదశ దీక్ష ఆగస్టు 26వ తేదీ ప్రారంభం , మాల విసర్జన దీక్షా విరమణ సెప్టెంబర్ 6 తేదీన నిర్వహిస్తారని గణపతి సేవా సమితి సభ్యులు నేడు ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర శర్మ దేవాలయ వైదిక కార్యక్రమా నిర్వాహకులు అయినవోలు రాధాకృష్ణశర్మ దేవాలయ పరిపాలన విభాగం అయినవోలు సాయి కృష్ణ శర్మ మరియు గురు స్వామి లక్క రవి మదన్మోహన్ అర్చకులు శివ ఏది రోహిత్ ఉపాధ్యాయ హరికృష్ణ స్వామి పలువురు భక్తులు పాల్గొని ఆవిష్కరణ చేశారు భక్తులు ఎవరైనా దీక్ష తీసుకోవాలి అనుకున్న వారు పూర్తి వివరాలకు 9347080055 నాకు సంప్రదించగలరు

## సిఐటియు జిల్లా మహాసభ ఏర్పాట్లను పరిశీలించిన ఎండి జబ్బార్, అధ్యక్షులు జి. బాలయ్య



వనపర్తి జిల్లా జూలై 12(విజన్ ఆంధ్ర ప్రతినిధి): సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ వనపర్తి జిల్లా 4వ మహాసభలు పెబ్బేరు పట్టణంలో జూలై 14,15 తేదీలలో సహారా ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరుగుతుంది. 14వ తేదీన భారీ ర్యాలీ, బహిరంగ సభ ఉంటుంది, ఈ సభకు సిఐటియు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి, జిల్లాలో సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, స్కీమ్ వర్కర్స్ వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు ఎండి జబ్బార్, ఆహ్వాన సంఘం అధ్యక్షులు జి బాలయ్య, సిఐటియు జిల్లా అ ధ్యక్షులు మండ్ల రాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి, ఆవాజ్ జిల్లా కార్యదర్శి పెద్ద కాజా, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు RN రమేష్, రైతు సంఘం నాయకులు భాస్కర్, ఆహ్వాన సంఘం నాయకులు వీరస్వామి వారు పిలుపునిచ్చారు. 14, 15వ తేదీలో జరగబోయే బహిరంగ సభ, ప్రతినిధుల సభ హాలును ఆహ్వాన సంఘం నాయకులు పరిశీలించడం జరిగింది.

## బోనాల చెక్కుల పంపిణీలో ఉద్రిక్తత

### కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట

హైదరాబాద్,జులై 12 : సికింద్రాబాద్‌లో బోనాల చెక్కుల పంపిణీలో ఉద్రిక్తత చోటు- చేసుకుంది. ప్రోటోకాల్ పాటించడం లేదంటూ బీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట చోటు- చేసుకుంది. సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు ముందే కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పోటా పోటీ నినాదాలు చేశారు. చెక్కులు పంపిణీ చేస్తుండగా బీఆర్ఎస్ నేతలు స్టేజ్‌పై కరెంట్ కట్ చేశారు . బీఆర్ఎస్ నేతల తీరుపై వేం నరేందర్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. తప్రోటోకాల్ పాటించడం లేదంటూ బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆందోళనకు దిగారు. ప్రోటోకాల్ పేరుతో ఎమ్మెల్యే పద్మారావు వివాదం సృష్టిస్తున్నారంటూ డిప్యూటీ- మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పద్మారావు, కాంగ్రెస్ ఇంఛార్జ్ సంతోష్ అనుచరుల మధ్య వాగ్వాదం చోటు- చేసుకుంది. పరస్పరం నినాదాలు చేసుకున్నారు. దీంతో సికింద్రాబాద్ కట్టమైసమ్మకు సంబంధించిన బోనాలు వేడుక చెక్కుల పంపిణీ వివాదాస్పదంగా మారింది. ప్రోటోకాల్ ప్రకారం అన్నీ జరిగాయని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

## భక్తిశ్రద్ధలతో శనేశ్వర స్వామికి విదియ తిలతైలా అభిషేక పూజలు

### పరమశివునికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు

### శ్రీ విశ్వవసు సంవత్సరం ఆషాఢ మాసం కృష్ణ పక్షం



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) జులై 12: బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి భక్తులచే తిల తైల అభిషేక, అర్చన, తదియ ప్రత్యేక పూజలు, అభిషేకలు వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శని వారం విదియ తిథి నాడు ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠంవిశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ భక్తులు ప్రతి మాసంలో శనివారం నాడు అష్టమి, నవమి, త్రయోదశి, చతుర్దశి,అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా పూజించి అభిషేకించిన విశేష పుణ్యఫలతం దక్కుతుందని అన్నారు.ఈ మాసం శనేశ్వర స్వామిని పూజించిన ఆరాధించిన విశేష పలితం ఉంటున్నది అన్నారు.ఇక్కడ గోన బుద్ధారెడ్డి కాలం నాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే సామూహిక మహాన్యాస పూర్వక రుద్రాభిషేకపూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లుతెలిపారు.భక్తులు జమ్మి చెట్టుకు19 ప్రదక్షణలు వేదమంత్రచరణల మధ్య చేశారు.గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు,కమిటీ సభ్యులు కేంచే రాజేష్ ప్రభాకరచారి,పుల్లయ్య,వీర శేఖర్, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీలకు ఓ గుర్తు రాబోతున్నది.. అతి త్వరలో బీసీ పార్టీ

- అప్పుడు మా ఓట్లుమాకే
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ జేఏసీ పోటీ
- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు




జహీరాబాద్ జులై 12 (విజన్ఆంధ్ర) : అగ్రవర్ణ పార్టీ లు బీసీలకు ఎప్పటికైనా కిరాయి ఇండ్లేనని, అతి త్వరలోనే బీసీ పార్టీ రాబోతున్నదని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్లకు ఓ గుర్తు ఉన్నట్లే త్వరలోనే బీసీలకు కూడా ఓ గుర్తు రాబోతున్నదని, అప్పుడు బీసీ ఓట్లు బీసీ లకే పడతాయన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ జేఏసీ పోటీ చేయ బోతున్నదని, బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి గెలిపించుకోవా లన్నారు. ఇవాళ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్లో పర్యటించిన ఆయన.. అక్కడ ఏర్పాటు చేసిన బీసీ కార్య క్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని బీసీలందరినీ ఏకతాటిపైకి తీసుకు వచ్చి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ బిడ్డల చేయిప ట్టుకుని తెలంగాణలో అధికారంలోకి రాబోతున్నామని కీలక వ్యాఖ్యలు చేశారు. 2028లో తెలంగాణ రాష్ట్రానికి బీసీ వ్యక్తి సీఎంగా ఉండబోతున్నారని చెప్పారు. సీఎం రేవంత్రెడ్డి 42 శాతం బీసీ రిజర్వే షన్లు అనే బెల్లాన్ని మోచేతికి పెట్టి నాకిం చే ప్రయత్నం చేస్తున్నారని, బీసీ బిడ్డ తల్లి కడు పున పుట్టిన బిడ్డగా ఇవాళ చెబుతు న్నా.. అగ్రవర్ణ పార్టీలను గోల్కొండ కోట వరకు దేకియ్యకపోతే తన పేరు తీన్మార్ మల్లన్న కాదని సవాల్ విసిరారు. జానారెడ్డి నీ బిడ్డలమీద ఒట్టేసి చెప్పగలరా. బీసీ కులగణనపై సీఎం రేవంత్రె రెడ్డి కార్యాలయంలో చర్చ జరిగిందని, ఆ మీటింగ్కు తీసు కూడా హాజరయ్యానని తీన్మార్ మల్లన్న తెలిపారు. ఆ మీటింగ్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎగ్గొడ దామని జానారెడ్డి అన్నారని, కాదని తన ఇద్దరు బిడ్డల మీద ఒట్టేసి చెప్పాలని జానా రెడ్డికి సవాల్ విసిరారు. తీన్మార్ మల్లన్న ఒంటరి కాదని, మల్లన్న వెనుక గ్రామ గ్రామాల బీసీ బిడ్డల అండ ఉందన్నారు. బీసీల రిజర్వేషన్లకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితకేం సంబంధ మని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రభుత్వం ఆర్డినెన్స్ ఇస్తామంటే ఎమ్మెల్సీ కవిత రంగులు పూసుకుని సంబరాలు చేసుకుంటోందని, ఆమె తీరు దున్నపోతు ఈనితే దుడ్డెను కట్టేసినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. హాట్ టాపిక్గా బీసీ ప్రమాణం ఈ సందర్భంగా సభకు హాజరైన వారితో తీన్మార్ మల్లన్న ప్రమాణం చేయించడం హాట్ టాపిక్గా మారింది. 'తెలంగాణ రాష్ట్రంలో బీసీలమైన మేము మన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సోదరులను కలుపుకుని రాబోయే బోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ అభ్యర్థి నిలబడితే బీసీ అభ్యర్థికి తప్ప ఓసీ అభ్యర్థికి ఓటు వేయనని నా సోదరులైన ఎస్సీ, ఎస్టీ రిజర్వుడ్ స్థానాల్లో వారికి మాత్రమే ఓటు వేస్తామని బీసీ తల్లి పాలు తాగిన బిడ్డగా ప్రమాణం చేస్తున్నాను' అంటూ సభికుల చేత ప్రమాణం చేయించారు.

# ప్రాజెక్టుల సత్వర పూర్తికి చర్యలు

### భూసేకరణ సమస్యలు పరిష్కరించాలి అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశం

హైదరాబాద్,జులై 12 : నీటిపారుదల ప్రాజెక్టులకు భూసేకరణ, సహాయ - పునరావాస పనులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా సరైన సమయంలో తగిన నిర్ణయాలు తీసుకొని ముందుకు సాగాలన్నారు. ప్రాజెక్టులకు సంబంధించిన వివిధ అంశాలపై సచివాలయంలో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. చాలా కాలంగా భూసేకరణలో జాప్యం కారణంగా గడువులోగా పనులు పూర్తికావడం లేదన్నారు. అంచనా వ్యయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాటిని పరిష్కరించేందుకు భూ యజమానులు తదితరులతో సంప్రదింపులు జరపాలి. పరిహారం, పునరావాస ప్రక్రియను పారదర్శకంగా, సున్నితంగా నిర్వహించాల్సి ఉంటు-ంది. ఆలస్యం చేస్తే ప్రజల నుంచి వ్యతిరేకత పెరగడంతో పాటు- చట్టపరమైన ఇబ్బందులు తలెత్తుతాయి. తద్వారా పనులకు ఆటంకం కలుగుతుంది.జిల్లా స్థాయిలో సమన్వయం ఎంతో ముఖ్యమని.. పనుల పురోగతికి ఆటంకంగా మారిన సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రతి స్థాయిలోనూ పనులు సాఫీగా జరగాలని స్పష్టం చేశారు. జిల్లాల వారీగా ప్రాజెక్టుల స్థితిగతులపై ఆరాతీసిన మంత్రి ఉత్తమ్.. ముఖ్యమైన సమస్యలను గుర్తించారు. వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థ, దీర్ఘకాలిక ఆర్థిక భద్రతకు ప్రాజెక్టులు ఎంతో ముఖ్యమన్నారు. కరవు ప్రభావిత ప్రాంతాలకు సాగునీరు అందించే కీలకమైన పాలమూరు-రంగారెడ్డి, సీతారామ సాగర్ ప్రాజెక్టుల పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. కాలువ లైనింగ్ మొదలు సొరంగాల వరకు ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేసేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఉత్తమ్ ఆదేశించారు.

# హత్యకేసులో జనసేన నేత

### శ్రీకాళహస్తి ఇన్‌ఛార్జ్ వినుత సస్పెన్షన్ జనసేన నుంచి తొలగిసతూ ఉత్తర్వులు

శ్రీకాళహస్తి,జులై 12 : జనసేన శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వినుతనుఆ పార్టీ అధిష్టానం బహిష్కరించింది. ఈ మేరకు మీడియాకు జనసేన అధిష్టానం శనివారం లేఖ విడుదల చేసింది. వినుత వ్యవహార శైలి జనసేన విధి విధానాలకి భిన్నంగా ఉండటంతో ఆమెని గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకి దూరంగా ఉంచినట్లు- జనసేన హై కమాండ్ తెలిపింది. ఆమెపై చెన్నైలో జరిగిన ఓ హత్య కేసు ఆరోపణలు పార్టీ దృష్టికి వచ్చాయని గుర్తుచేసింది. ఈ క్రమంలో వినుత కోటను పార్టీ నుంచి బహిష్కరించామని జనసేన హై కమాండ్ ప్రకటించింది. కోట వినుత డ్రైవర్ శ్రీనివాసులు అలియాస్ రాయుడు(24) చైన్నైలో దారుణ హత్యకి గురయ్యాడు. చెన్నై మిట్ రెడ్ హిల్స్ పరిసర ప్రాంతాల్లో రాయుడు మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు పరిశీలించారు. వినుత డ్రైవర్ రాయుడు కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందజేశారు. సంఘటనా స్థలానికి రాయుడు నానమ్మ వచ్చింది. ఆమెని పోలీసులు విచారణ చేశారు. మూడు నెలలుగా రాయుడుకు వినుత కుటుంబ సభ్యులతో విభేదాలు ఉన్నాయని తెలిపింది. రాయుడు మృతికి వినుత కుటుంబ సభ్యులే కారణమని అనుమానం వ్యక్తం చేశారు. రాయుడు నానమ్మ ఫిర్యాదు మేరకు వినుత, ఆమె భర్త కోట చంద్రబాబు, వినుత తండ్రి భాస్కర్‌లని చెన్నై పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు పోలీసులు ఈ కేసుని ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నారు.

## పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు

**- హస్తేపూర్ సెక్రటరీ హరిచంద్ర నాయక్**



చేవెళ్ల,జులై 12 (విజన్ ఆంధ్ర): గ్రామంలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు హస్తేపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి హరిచంద్ర నాయక్ అన్నారు. శనివారం గ్రామంలో పారిశుధ్య నిర్వహణలో భాగంగా పంచాయతీ సిబ్బందితో గ్రామ పరిసరాలను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ... సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా ప్రజలు తమ పరిసరాలను, వ్యక్తిగత శుభ్రతను పాటించాలని, తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేసి పంచాయతీ ట్రాక్టర్ లో వేయాలని, వనమహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. కార్యదర్శి వెంట పంచాయతీ సిబ్బంది, వన సంరక్షకుడు ఉన్నారు.

# ఆధ్యాత్మిక క్షేత్రంగా బాసరను తీర్చిదిద్దుతాం

## మంత్రులు సురేఖ, వివేక్

నిర్మల్ జులై 12 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని మంత్రులు కొండా సురేఖ, వివేక్ అన్నారు. త్రిశక్తులు వెలసిన పవిత్ర బాసర క్షేత్రాన్ని దేశవ్యాప్తంగా గుర్తింపు పొందేలా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని వారన్నారు. నిర్మల్ జిల్లా బాసరలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి బాసర సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర చేరుకున్న మంత్రులకు ట్రిబుల్ ఐటీ హెలిప్యాడ్ వద్ద కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల స్వాగతం పలికారు. బాసర శ్రీ సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులకు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగత పలికి అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు. టిటిడి ఆధ్వర్యంలో రూ.9.30 కోట్ల వ్యయంతో మరమ్మత్తులు, నిర్మించిన 100 గదుల ధార్మిక వసతి గృహాలను మంత్రులు కొండా సురేఖ, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సంయుక్తంగా ప్రారంభించారు. అలాగే రూ.3.48 కోట్లతో నిర్మించిన కార్యనిర్వాహణ అధికారి (ఈవో) కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ బాసర పుణ్యక్షేత్రాన్ని యాదాద్రి తరహాలో అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టామన్నారు. భక్తుల అవసరాలకు అనుగుణంగా మరుగుదొడ్లు, ఇతర వసతుల కోసం రూ.40 లక్షలు, అదనంగా రూ.1 కోటి మంజూరయ్యాయని పేర్కొన్నారు. వ్యాస మహర్షి తపస్సు చేసిన ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మికతతో పాటు పర్యాటక హబ్ గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి భారీగా భక్తులు బాసరకు వస్తున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు



కల్పిస్తామని వివరించారు. ఈ సంవత్సరం సమ్మక్క-సారలమ్మ జాతరను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే రానున్న కృష్ణా, గోదావరి పుష్కరాల కోసం పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులు, భద్రతా ఏర్పాట్లకు నిధుల కేటాయింపుతో ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. త్వరలోనే ఆలయానికి రెగ్యులర్ ఈవోను, అవసరమైన సిబ్బందిని నియమించనున్నట్టు వెల్లడించారు. గోదావరి పుష్కర ఘాట్లలో ప్రమాదాలు జరగకుండా అన్ని భద్రతా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ బాసర పుణ్యక్షేత్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతు భరోసా, సన్నబియ్యం, నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. విద్యా రంగంలో పురోగతికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 10వేల ప్రభుత్వ ఉపాధ్యాయులని నియమించామని వెల్లడించారు. కార్మికుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని, ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు అందించేలా చర్యలు చేపడతామన్నారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు. విద్య, ఉపాధి, వైద్య రంగాలకు అధిక నిధులు మంజూరు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. బాసర ఆలయాన్ని ఆధునిక సౌకర్యాలతో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆలయ అభివృద్ధి ప్రణాళికలపై మంత్రులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ అమ్మవారి దేవాలయాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దడం, శాస్త్రీయ వాస్తు ప్రమాణాలకు అనుగుణంగా ఆలయ నిర్మాణం జరగడం, భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విశాలమైన క్యూలైన్ కాంప్లెక్స్, మరిన్ని వసతి గృహాలు నిర్మించడం, తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్ వంటి మౌలిక సదుపాయాలను విస్తరించడం ప్రణాళికలో భాగంగా ఉన్నాయని చెప్పారు. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని పచ్చదనం పెంపొందింపు, పుష్కరిణి పునరుద్ధరణ, సౌర విద్యుత్ ఆధారిత విద్యుత్ వ్యవస్థ, సాంకేతికత వినియోగంతో సీసీ కెమెరాలు, డిజిటల్ డిస్ప్లేలు, ధార్మిక విద్య ప్రదర్శనలు వంటి ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. ప్రజల అభిప్రాయాలు, పండితులు, పురోహితుల సూచనలతో సమన్వయం చేస్తూ ఈ అభివృద్ధిని సమగ్రంగా కొనసాగిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాలలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రేపు వరంగల్ ప్రెస్ క్లబ్ లో మెగా హెల్త్ క్యాంపు

**ముందస్తు స్క్రీనింగ్ లో రక్త ప రీక్షల నిర్వహణ**

**సందర్శించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

హనుమకొండ జిల్లా ప్రతినిధి జులై 12 ( విజన్ ఆంధ్ర ) : గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఆదివారం నగర జర్నలిస్టుల కోసం మెగా హెల్త్ క్యాంపు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ముందస్తు స్క్రీనింగ్ లో భాగంగా శనివారం నిర్వహించిన రక్త పరీక్షలకు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రేపు సభ్యుల కొరకు నిర్వహించ తలపెట్టిన "మెగా హెల్త్ క్యాంప్" కోసం ముందస్తు స్క్రీనింగ్ లో భాగంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో శనివారం ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు సభ్యుల రక్త నమూనాలు సేకరించారు. ఈ పరీక్షల ఆధారంగా ఆదివారం నిపుణులైన వైద్యులు పరీక్షించి అవసరమైన వైద్యం అందించనున్నారు. ఆదివారం నిర్వహించనున్న "మెగా హెల్త్ క్యాంప్" లో భాగస్వామ్యం కావాలని ఎంఎల్ఏ రాజేందర్ రెడ్డిని కోరిన వెంటనే రక్త నమూనాల సేకరణ జరుగుతుందని తెలియజేయగా ప్రెస్ క్లబ్ కు వచ్చి జర్నలిస్టుల హెల్త్ క్యాంప్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులతో మాట్లాడుతూ జర్నలిస్టులు ఏ సమస్య ఉన్నా తనకు తెలియజేయాలని చెప్పారు. ఎల్లప్పుడూ జర్నలిస్టులకు అండగా నిలుస్తానని అన్నారు. కాగా ఆదివారం హెల్త్ క్యాంపు లో ప్రముఖ కార్డియాలజిస్టులు డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ వివేక్, డాక్టర్ కూరపాటి మధు, డాక్టర్ అనిల్ రెడ్డి, న్యూరో ఫిజీషియన్లు డాక్టర్ వినయ్ కుమార్ గౌడ్, డాక్టర్ శ్రీచరణ్, డాక్టర్ నర్సింగరావు, గ్యాస్ట్రో, ఫిజీషియన్ లు డాక్టర్ సుమన్, డాక్టర్ సుమన్,



డాక్టర్ వైద్యం గౌతమ్ తదితరులు సేవలు అందించనున్నట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు తెలిపారు. కార్డియాక్ డాక్టర్లతో పాటు ఈసీజీ మెషిన్లు, టూడీ ఈకో మెషిన్ సైతం క్లబ్ లో అందుబాటులో ఉంటాయని, సభ్యులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా మొదటి రోజు 124 మంది సభ్యులు రక్త పరీక్షలకు హజరయ్యారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం,బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాద్ రావు, యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు సంపెట సుధాకర్, పెద్దపెల్లి వరప్రసాద్, పొడిచెట్టి విష్ణువర్ధన్, వివిధ సంఘాల నేతలు గాడిపెల్లి మధు, కంకణాల సంతోష్, వల్లాల వెంకటరమణ, తోట సుధాకర్, వర్థెల్లి లింగయ్య, గడ్డం కేశవమూర్తి, దుంపల పవన్, అచ్యుత రఘునాథ్, మైదం సుధాకర్, కట్ట రాజు, రామకృష్ణాచారి, ప్రభాకర్, రామాచారి, సాజీద్, టీవీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అనురాగ్ వర్శిటీలో స్లాబ్ కూలి నలుగురికి గాయాలు

మేడ్చల్,జులై 12 : బీఆర్ఎస్ జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి చెందిన అనురాగ్ యూనివర్సిటీలో శనివారం ప్రమాదం జరిగింది. పోచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ సమీపంలో ఈ ఘటన చోటు-చేసుకుంది. స్లాబ్ కూలి నలుగురు కూలీలకు గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఇద్దరి కూలీల పరిస్థితి విషమంగా ఉండటంతో ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్నారు. ఎఫ్‌టీఎల్‌లో నూతనంగా నిర్మాణాలు చేపడుతున్నారని గతంలో అనురాగ్ యూనివర్సిటీపై పలువురు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో మీడియాను కూడా యూనివర్సిటీ-సిబ్బంది లోపలికి అనుమతించలేదు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కూలీల కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు ఆస్పత్రికి చేరుకున్నారు. ఈ ఘటనకి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సిద్దిపేట క్యాంప్ కార్యాలయం లో 167 లబ్ధిదారులకు 38 లక్షల 54 వేల సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణి చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి జులై 13 ( విజన్ ఆంధ్ర): ఈ సారి ఎందుకో లోటు వర్షపాతం ఏర్పడింది. రేవంత్ రెడ్డి ఏమో మోటార్లు ఆన్ చేయకుండా రాజకీయాలు చేస్తుండు మహారాష్ట్రలో వర్షాలు పడుతుంటే ఇవాళ గోదావరి నదిలో ఎనిమిది లక్షల క్యూసెక్కుల నీళ్లు పోతున్నాయి.- అంటే రోజుకు 80 టీఎంసీల నీళ్లు పోతున్నాయి.- గట్టిగా మోటర్లు ఆన్ చేస్తే వారం రోజుల్లో రంగనాయక సాగర్ నిండిపోతుంది. అట్లా అన్ని రిజర్వాయర్లు నింపొచ్చు - కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని ఊరికే బధనం చేస్తున్నారు. - మేడిగడ్డ బ్రిడ్జి పైన లారీలు మోటర్లు నడుస్తున్నాయి. - ఒకవేళ మేడిగడ్డ మొత్తానికే కూలితే మోటర్లులారీలుఎందుకు నడుస్తున్నాయి. రంగనాయక సాగర్ కాళేశ్వరం కాదా ? మల్లన్న సాగర్ కాళేశ్వరం కాదా కొండపోచమ్మ సాగర్ కాళేశ్వరం కాదా ?

ఇవేమీ చూడకుండా కాళేశ్వరం కూలిపోయిందని గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. - ఎందుకని దమ్ముంటే అసలు అసెంబ్లీ పెట్టమని అడిగినా చర్చిద్దాం అన్నావ్ కదా మైక్ కట్ చేయకుండా ఎంతసేపైనా మాట్లాడుకుందాం. -సత్తా ఉంటె, దమ్ముంటే పెట్టు అసెంబ్లీ- నువ్వేం చేసావో మేము ఎం చేసామో మాట్లాడుదాం. అసెంబ్లీ పెట్టె దమ్ముందా నీకు రేవంత్ రె తెల్సు నీకు. - కృష్ణ నదిలోకి నీళ్లొచ్చి 36 రోజులైనా ఎందుకు కల్వకుర్తి మోటార్లు స్టార్ట్ చెయ్యలేదని నువ్వు మోటార్లు ఆన్ చేస్తావా మేము చేయాలా అని మేము ప్రశ్నిస్తే కల్వకుర్తికిమోటార్లు ఆన్ చేసారు. కేసీఆర్ మీద నా మీద కోపం ఉంటే మా మీద కేసులు వెయ్యి - రైతులు ఏం చేశారు కాళేశ్వరం ఏం చేసింది. కాళేశ్వరం ఓపెన్ చేస్తే కేసీఆర్ కి పేరు వస్తుందని ఓర్వ లేక నీళ్లు ఆపుతుండు..- ఆ బాధ తట్టుకోలేక రైతులకు నీళ్లు ఆపిండు - కుంగినై రెండు పిల్లర్లు పేర్లు చేస్తే ఆరే ఆరు నెలల్లో అంతా. మంచిగా అయితది. - కండ్ల ముందు నీరు పోతున్నాయి కానీరైతులకు నీళ్లు ఇస్తలేదు. అన్ని తయారవున్నాయి. కటక ఒత్తితే నీళ్ళు వస్థాయి..- నువ్వు ఇస్తావా మేము రైతులతో కలిసి కటక వేయాల్నా - అన్ని బందు పెట్టిండు ఇప్పుడు మల్ల రైతుబంధు అంటుండు





కెసిఆర్ నాట్లకు నాట్లకు మధ్య రైతుబంధు ఇస్తే.. రేవంత్ ఓట్లకు ఓట్లకు మధ్య ఇస్తుండ- రైతులు కలిశారు మేము కొత్త కొనుక్కున్న భూమి రైతుబంధు పడతలేదు అంటుండు- రేవంత్ రెడ్డి ఏమో అందరికీ ఇచ్చేసినఅయిపోయిందిఅయిపోయింది అంటుండు ఇంకా కొంతమంది ఒక పంట వేయకపోతే వాళ్లకు రైతుబంధు ఇస్తలేదు. ఎట్లా కోత పెట్టుడే తప్ప ఎట్లా ఇచ్చుడు అన్నది లేదు. - ఊర్ల పోతే చెబుతున్నారు. ట్రాక్టర్లు వస్తలేవు సార్, చెత్త బండ్లు వస్తలేవు సార్ అంటున్నారు.- కెసిఆర్ ట్రాక్టర్లు కొనిచ్చిండు, రేవంత్ కు అందులో డీజిల్ కొట్టడానికి పైసలు లేవు- కెసిఆర్ ఉండంగా కెసిఆర్ కిట్ వస్తుంది ఇప్పుడు అది కూడా బంద్ అయింది- మల్ల నేను రాను బిడ్డో సర్కారు దావకానకు అన్నట్లు అయింది- ప్రజలన్నీ గమనిస్తున్నారు రేవంత్ కి మాటలెక్కున్నాయి చేతలు తక్కువ ఉన్నాయి - మన సిద్దిపేట పిల్లల కోసం వెటర్నిటీ నీటి డిగ్రీ కాలేజ్ ను తీసుకొచ్చిన %శ్రీ%- రేవంత్ రెడ్డి వచ్చిండు ఆ కాలేజీలో కోడంగల్ కి ఎత్తుకుపోయిండు - ఇట్లా ప్రతీది సిద్దిపేటకు అన్యాయం చేస్తున్నారు - మరి మా సిద్దిపేటకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ నాయకులను మనం అడగాలి. సిద్దిపేటలో అన్ని కార్యక్రమాలు బందు పెట్టిండు...ఇదెక్కడ పద్ధతి - సిద్దిపేట లో అన్ని బంద్పెట్టిన కాంగ్రెస్ ను మన బంద్ పెడదాం..కొత్తది తీసుకోండి సిద్దిపేట ఎందుకు తీసుకెళ్తారు - ఏదేమైనా ప్రజలకు అర్థమైంది మల్ల బిఆర్ఎస్ కెసిఆర్ రావాలి అంటున్నారు- మళ్లీ మన సిద్దిపేటకు పూర్వ వైభవం రావాలంటే మళ్ళా ప్రతిష్ట పెరగాలంటే కేసీఆర్ రావాలి.

# సన్న బియ్యంలో 50% నూకలే

**అమ్మ ఒడి వాహనానికి డీజిల్ పోయలేని దౌర్భాగ్యం**

**మహాలక్ష్మి పథకం అమలు చేయకపోతే**

**"మహిళా ఉద్యమమే"**

**జాగృతి అధినేత్రి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**షాద్ నగర్ పర్యటనలో రేవంత్ సర్కార్ పై ఫైర్**

**కాకునూరులో మహాలక్ష్మి పథకం అమలు**

**కోసం పోస్ట్ కార్డు ఉద్యమానికి శ్రీకారం**

**సోనియాగాంధీకి స్వయంగా పోస్ట్ కార్డు**

**పంపించిన కవిత**

**స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించండి**

**పాలమూరు ప్రాజెక్టు పనులు 90% పూర్తి చేసిన కేసీఆర్**

**పైసా అప్పు పుట్టడం లేదని తెలంగాణ**

**ఇజ్జత్ తీస్తున్న రేవంత్ రెడ్డి**

**కాకునూరు, వేములనర్వలో ఎమ్మెల్సీ కవితకు**

**అభిమానుల భారీ స్వాగతం**

రంగారెడ్డి బ్యూరో, జూలై 12(విజన్ ఆంధ్ర): మహిళలు మహాలక్ష్మిలని ప్రతినెల 2500 ఇస్తానని ఇవ్వలే.. కళ్యాణ లక్ష్మికి తులం బంగారం ఇస్తానని ఇవ్వలే.. ఉచిత బస్సులను బస్సులు తగ్గించిండు.. విద్యార్థులకు స్కూటీలు కొనిస్తామని మోసం చేసిండు.. సన్నబియ్యంలో 50% నూకలే





.. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోనే అమ్మ ఒడి వాహనాలకు డీజిల్ పోయలేని దౌర్భాగ్య పరిస్థితి.. పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణం పనులు చేపట్టకుండా నిర్లక్ష్యం..

విద్యార్థులకు స్కూటీ ఇస్తానని మోసం.. పేదోడి గుడిసెను హైడ్రాతో కూల్చుతారు.. పెద్దోడి ఇంటికి కాపలా ఉంటారు.. ఏమన్నా అంటే.. రాష్ట్ర అభివృద్ధికి పైసా అప్పు పుట్టడం లేదని తెలంగాణ ఇజ్జత్ తీస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనకు అవసరమా వచ్చే స్థానిక ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించండి అంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత ప్రజలకు పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కిశంపేట మండలం వేముల నర్వ, కాకునూరు గ్రామాల్లో కవిత పర్యటించారు. మండలంలోని కాకునూరు గ్రామంలో మహాలక్ష్మి పథకం అమలు కోసం కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి పోస్టు కార్డు ఉద్యమానికి ఈ సందర్భంగా శ్రీకారం చుట్టారు. కాకులూరు గ్రామంలో మహిళల చేత మహాలక్ష్మి పథకం అమలులో భాగంగా ప్రతినెల రూ.2500 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వారి చేత కార్డులను పోస్టు బాక్స్ లో వేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో హామీలను ప్రజలకు ఇచ్చారని తప్పుడు వాగ్దానాలతో గద్దెనెక్కారని విమర్శించారు. రేవంత్ రెడ్డి తెలంగాణకు తక్కువ ఢిల్లీకి ఎక్కువని రాష్ట్ర పాలన వదిలేసి ఢిల్లీలో అధిష్టానం చుట్టూ తన కృషి కాపాడుకోవడానికి విమానాల్లో ఎక్కువగా తిరుగుతుంటారని కవిత ఎద్దేవా చేశారు. సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోనే అమ్మ ఒడి వాహనానికి డీజిల్ పోయలేని దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని మీడియాలో అమ్మఒడి వాహనాన్నీ నెట్టుకుంటూ వెళ్లిన వార్తలు పత్రికల్లో చదివానని విచారం వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన నోటిఫికేషన్ లకే రేవంత్ రెడ్డి సర్కార్ ఉద్యోగాలు భర్తీ చేసిందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి పైసా అప్పు పుట్టడం లేదని తెలంగాణ రాష్ట్ర పరువు తీస్తున్నాడని కవిత విమర్శించారు. మూడు నెలల నుండి గ్రామాల్లో పింఛన్లు రాక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని 2000 పింఛను 4000 ఇస్తానని చెప్పి మోసం చేశాడని ఆరోపించారు. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులు సరైన సదుపాయాలు లేక చనిపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఇంత దారుణం ఎక్కడా చూడలేదని ఆమె అన్నారు. రేవంత్ రెడ్డి అప్పు పుట్టకపోతే కేసీఆర్ మాదిరిగా ఆయన చేసిన పనులేని అనుసరించి చేయవచ్చని ఆయన కొత్తగా చేసేది ఏమీ ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు చీమల రమేష్ కురువ జాగృతి రాష్ట్ర నాయకులు ఉద్యమకారులు, పిఎసిఎస్ చైర్మన్, గాంధ్ర జగదీశ్వర్ గౌడ్, మాజీ సర్పంచ్, గోంద్రా లార్మ కేశంపేట్ మండల బీసీ సెల్ నాయకులు, గాంధ్ర చీమల శ్రీనివాస్ కురుమ, గ్రామ కమిటీ అధ్యక్షుడు, శ్రీనివాస్ ఎంపీటీసీ, పన్నీ రాములు మాజీ ఎంపీటీసీ, రమాదేవి కోటేశ్వర్, సి జంగారెడ్డి, రాఘవేందర్, నరేష్, వెంకటేష్, వెంకటయ్య, శ్రీనివాస్ లు, శ్రీనివాస్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య నూతన అధ్యక్షున్ని అభినందించిన అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్తా




నిజామాబాద్ జులై 12 ( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలో ఆర్యవైశ్య పట్టణ సంఘం నూతన అధ్యక్షునిగా ఘన విజయం సాధించిన ధన్ పాల్ శ్రీనివాస్ గుప్తా, అనుబంధ సంఘాల నూతన అధ్యక్షులతో కలిసి అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ని సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు ,ఈ గెలుపుతో మీ బాధ్యతను మరింత పెంచిందని వారికి సూచించారు. గెలువడమే కాకుండా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసి సంఘ అభివృద్ధికి పాటు,ఆర్యవైశ్య సమాజ అభివృద్ధికి కృషి చేసి సమాజ సేవకు తోడ్పడాలని సూచించారు. అనంతరం ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్షులు ధన్ పాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రత్యర్థులు ఎన్ని ప్రలోభాలు పెట్టిన, ఎన్ని కుట్రలు చేసిన చివరికి ధర్మమే గెలిసిందన్నారు. ఈ గెలుపు తన ఒక్కరిది కాదని తన గెలుపులో కీలకంగా వ్యవహరించిన సంఘం పెద్దలు మరియు తనకు ఓటు వేసిన ప్రతి ఒక్కరి విజయంగా పేర్కొన్నారు వారందరికీ పేరు, పేరున కృతజ్ఞతలు తెలిపారు. తన పైన నమ్మకంతో భారీ విజయాన్ని కట్టబెట్టిన ఆర్యవైశ్యుల నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా సంఘ అభివృద్ధికి మరియు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి కృషి చేస్తాని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఇంగు శివప్రసాద్, పాల్తి రవికుమార్, ఇల్లందుల సుధాకర్, లిఖిత్, వివేకానంద, నవీన్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీశైలం దారిలో భారీగా ట్రాఫిక్ జామ్ : 12 కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు

హైదరాబాద్,జులై 12 : వారాంతపు వరుస సెలవులు రావడం.. దానికి తోడు శ్రీశైలం డ్యాం గేట్లు- ఎత్తడంతో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు, సందర్శకుల తాకిడి ఎక్కువైంది. దీంతో హైదరాబాద్, శ్రీశైలం రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్ అయ్యింది. వాహనాలు చీమల బారులు తీరినట్లుగా రోడ్డుపై నిలిచిపోయాయి. శనివారం శ్రీశైలం వెళ్లే దారిలో దోమలపెంట నుంచి సున్నిపెంట వరకు 12 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. 3 గంటలకు పైగా వాహనాలన్నీ రోడ్లపై నిలిచిపోయాయి. దీంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. నల్లమల అడవి మార్గంలో రోడ్లపై కిలోమీటర్ల మేర వేల వాహనాలు నిలిచిపోవడంతో పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ క్లియర్ చేస్తున్నారు. ఎగువన కురుస్తున్న వర్షాలతో శ్రీశైలానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో గేట్లను ఎత్తడంతో డ్యాం సందర్శకులకు ఆకర్శనీయంగా కనువిందు చేస్తోంది. నల్లమల ప్రకృతి అందాలు, డ్యాంను చూడటంతో పాటు- శ్రీశైల ఆలయ దర్శనం కోసం భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చారు. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. వేల వాహనాలు రోడ్లపైన బారులు తీరాయి.

## అరుదైన వ్యాధికి శస్త్ర చికిత్స చేసి ప్రాణాన్ని రక్షించిన వైద్యులు



గోదావరిఖని జూలై-12(విజన్ ఆంధ్ర): గోదావరిఖని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో శనివారం డాక్టర్ శ్రవణ్, డాక్టర్ సుమలత (హెచ్ఓడి)డాక్టర్ లహరి, డాక్టర్ నయన ఆధ్వర్యంలో అరుదైన వ్యాధికి శస్త్ర చికిత్స చేసి ఒక వ్యక్తి ప్రాణాన్ని కాపాడారు. డాక్టర్ శ్రవణ్ తెలిపిన వివరాల ప్రకారం ముత్తారం గ్రామంలోని ఎస్సీ కాలనీ లో నివసిస్తున్న ఇనుముల ఉప్పలయ్యను అనే వ్యక్తి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉందని హాస్పిటల్ రాగా అతనికి పరీక్షలు నిర్వహించిన అనంతరం లుడ్విగ్స్ ఆంజిన, అరుదైన వేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యాధి ఉందని వెంటనే స్వస్థ చికిత్స చేసి దాదాపు అర లీటర్ చీమును తొలగించి వాయుమార్గ పేటెన్సీని సంరక్షించి శస్త్ర చికిత్స విజయవంతం చేశామని తెలిపారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లోని దంతవైద్య విభాగం వైద్యులు, సిబ్బంది వేగంగా, నిర్ణయాత్మకంగా వ్యవహరించి రోగి ప్రాణాలను కాపాడారు.

# ఖాజీపేటలో జాతీయస్థాయి ఖోఖో పోటీలు

**ఉనికిచర్లలో స్పోర్ట్స్ స్కూల్,మినీ స్టేడియం**
**రాష్ట్ర ఖోఖో సంఘం అధ్యక్షులు జంగా**
**జంగా'కు ఘన సన్మానం**
**తరలివచ్చిన క్రీడా సంఘాలు, అభిమానులు**

హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 12 ( విజన్ ఆంధ్ర ): రాష్ట్ర క్రీడా చరిత్రలో తొలిసారిగా సీనియర్ నేషనల్ ఖోఖో ఛాంపియన్షిప్ కు ఖాజీపేట ఆతిథ్యమివ్వనున్నట్లు తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ ,రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి తెలిపారు. ఈ మేరకు వరంగల్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండలోని శ్యామల గార్డెన్ లో ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎథిక్స్ కమిటీ కన్వీనర్ గా,సౌత్ జోన్ ఖో ఖో అసోసియేషన్ చైర్మన్ ఎన్నికైన జంగా రాఘవరెడ్డి,కేకేఎఫ్ఐ ఉపాధ్యక్షులు సీతారాంరెడ్డి,కేకేఎఫ్ఐ కార్యవర్గ సభ్యులు ఎన్, కృష్ణమూర్తి,ప్రసాద్, సౌత్ జోన్ ఖో ఖో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన వై మహేందర్ రావుల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ఖో ఖో ఫెడరేషన్ లో ప్రతిష్టాత్మకమైన ఎథిక్స్ కమిటీ కన్వీనర్గ తన ఎన్నికకు సహకరించిన ఖోఖో ఫెడరేషన్ బాధ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం తో పాటు దేశంలో క్రమశిక్షణ తో కూడిన ఖోఖోను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు. జాతీయస్థాయి వేదికగా తెలంగాణ క్రీడాకారులు రాణించేందుకు దాదాపు 12 లక్షలతో ఖోఖో మ్యాట్లను అందించినట్లు చెప్పారు. పర్యవసరంగా సబ్ జూనియర్ నేషనల్లో మన రాష్ట్ర జట్టు రజత పతకం సాధించినట్లు చెప్పారు. ఖోఖో తోపాటు మిగతా క్రీడల అభివృద్ధికై ఉనికికిచర్ల సమీపంలో ఎమ్మెల్యే కడియం సహకారంతో మినీ స్టేడియం



తో పాటు క్రీడా పాఠశాలను ప్రారంభించినట్లు తెలిపారు ఈ విషయమై త్వరలో ముఖ్యమంత్రి క్రీడా సంఘాల ఆధ్వర్యంలో కలవనున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం క్రీడారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని ప్రజా ప్రభుత్వంలో బడ్జెట్లో క్రీడా రంగానికి 465 కోట్లు కేటాయించినట్లు తెలిపారు .గత ప్రభుత్వం నుండి క్రీడా సంఘాలకు అందించవలసి ఉన్న 12 కోట్లను ప్రభుత్వం ద్వారా అందించేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు. ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సీతారామిరెడ్డి మాట్లాడుతూ స్వల్ప వ్యవధిలోనే ఖో ఖో క్రీడాభివృద్ధికీ విషేశంగా కృషిచేసిన జంగా రాఘవరెడ్డి నేతృత్వంలో దక్షిణ భారతదేశంతోపాటు దేశంలో ఖోఖో క్రీడ గణనీయంగా అభివృద్ధి చెందినున్నట్లు చెప్పారు. సమర్థుడైన జంగాకు ఈ పదవి వరించిందన్నారు. జాతీయస్థాయి సీనియర్ ఖోఖో పోటీల విజయవంత నిర్వహణకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సంపూర్ణ సహకారం అందించనున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రానికి ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో కీలక పదవులను లభించడం సంతోషదాయకమన్నారు.ఈ స్ఫూర్తితో భవిష్యత్తులో రాష్ట్రంలో ఈ క్రీడా మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. జంగా రాఘవరెడ్డి నేతృత్వంలో జాతీయస్థాయి పోటీలను కనివిని ఎరగని రీతిలో నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం వరంగల్ జిల్లా ఖోఖోఅసోసియేషన్ తో పాటు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కోకో అసోసియేషన్లు,తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్,అథ్లెటిక్స్,రెజ్లింగ్, జూడో అసోసియేషన్ ల ఆధ్వర్యంలో జంగా రాఘవరెడ్డిని సన్మాన పత్రాలు,జ్ఞాపికలు అందజేసి గజమాలలతో ఘనంగా సన్మానించారు. జంగా రాఘవరెడ్డి తో పాటు మిగతా పదవులకు ఎంపికైనా సీతారామిరెడ్డి కృష్ణమూర్తి ,ప్రసాద్ మహేందర్ రావు లను అతిధులు సన్మానించారు. తరలివచ్చిన అభిమానులు..

ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎథిక్స్ కమిటీ కన్వీనర్ గా,సౌత్ జోన్ ఖో ఖో అసోసియేషన్ చైర్మన్గా ఎన్నికైన జంగా రాఘవరెడ్డి సన్మాన కార్యక్రమానికి క్రీడా సంఘాలతో పాటు క్రీడాకారులు,క్రీడా అభిమానులు,జంగా అభిమానులు , నగరంలోని పలు డివిజన్లో తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విశేషంగా తరలివచ్చారు. అభిమానులు రాకతో సన్మాన కార్యక్రమం కోలాహలంగా మారింది. జంగాపై అభిమానంతో గజమాలలు జ్ఞాపికలతో సన్మాన కార్యక్రమం ఆద్యాంతం ఉత్సాహంగా పూల వర్షంతో జంగాకు స్వాగతం పలుకుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్ర ఖోఖో క్రీడాభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఖోఖోఅసోసియేషన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కత్తి కుమారస్వామి, తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం అధ్యక్షులు బి. కైలాసం యాదవ్ తెలంగాణ అథ్లెటిక్స్,హ్యాండ్ బాల్,రెజ్లింగ్ అసోసియేషన్ ల ప్రధాన కార్యదర్శులు కే సారంగపాణి,శ్యామల పవన్ కుమార్, మహమ్మద్ కరీం,వరంగల్ జిల్లా క్రీడా సంఘాల బాధ్యులు పి రమేష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి లిల్లీ ఫ్లోరెన్స్, సాంబశివరావు,ఖో ఖో అసోసియేషన్ బాధ్యులు రాజారపు రమేష్,సురేష్ , స్వప్న,రమణ తదితరులు పాల్గొన్నారు.

# పైప్లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి. జూలై 12 ( విజన్ ఆంధ్ర): ఎమ్మెల్యే- SDF మరియు జలమండలి నిధులు రూ.2 కోట్ల 15 లక్షల 50 వేల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి (UGD) పైప్ లైన్ నిర్మాణం పనులకు మరియు మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన : PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ . మియాపూర్ డివిజన్ పరిధిలోని నాగార్జున ఎనక్లేవ్ కాలనీ లో ఎమ్మెల్యే-SDF నిధుల కింద రూ. 50 లక్షల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే మంచి నీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మరియు జలమండలి అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగార్జున ఎనక్లేవ్ కాలనీ వాసులు ,ప్రజలు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ రోజు మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అని, ఎమ్మెల్యే SDF నిధుల కింద 50 లక్షల రూపాయల తో మంచి నీటి పైప్ లైన్ నిర్మాణము పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది అని . నాగార్జున ఎనక్లేవ్ కాలనీ వాసులకు స్వచ్ఛమైన మంచి నీరు అందించడమే ధ్యేయంగా పనిచేస్తాం అని అదేవిధంగా ప్రతి కాలనీ లో స్వచ్ఛమైన మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం చేపట్టడం ద్వారా కాలనీ వాసులకు ప్రజలకు, స్వచైమన మంచి నీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి గాని ,కార్పొరేటర్ దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని మంచి నీటి పైప్ లైన్ నిర్మాణము వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని PAC చైర్మన్ అధికారులను ఆదేశించడం జరిగినది , నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని, అదేవిధంగా సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు DGM నారాయణ మేనేజర్లు సునీత,శిరీష నాయకులు కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

## ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి. జూలై 12 ( విజన్ ఆంధ్ర) : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండ లో గల కుడికుంట చెరువును Sahe NGO కల్పన రమేష్ అద్వర్యంలో ఇన్ఫోసిస్ ఐటీ సంస్థ సౌజన్యంతో చేపడుతున్న సుందరీకరణ మరియు అభివృద్ధి పనులలో భాగంగా ఈ రోజు చెరువు కట్ట పై మొక్కలు నాటిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 64 చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, చెరువుల సుందరికరణతో స్వచ్ఛమైన వర్షపు జల సిరులను ఒడిసిపడుద్దా మని, చెరువుల జలకళ తో గ్రామీణ వాతావరణం నెలకొల్పడమే నా ధ్యేయంగా పనిచేస్తానని,చెరువులను కాపాడితే అవి మనల్ని కాపాడుతాయి ,జీవ వైవిధ్యం పెరుగుతుంది,పక్షులు వలసలు మొదలు అవుతాయి అని, చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని , Sahe NGO కల్పన రమేష్ అద్వర్యంలో ఇన్ఫోసిస్ ఐటీ సంస్థ కృషితో కుడి కుంట చెరువు కు దశ దిశ మారినది అని, ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరునని, శాశ్వత పరిష్కారం దిశగా చెరువును అభివృద్ధి చేపట్టడం జరిగినది అని, మురికి కూపంలాంటి చెరువు స్వచ్ఛమైన మంచి నీరు లాంటి చేరువుగా తీర్చిదిద్దాడమే ధ్యేయంగా పని చేసి నేడు చెరువును పునరుద్ధరణ చేసిన శుభసందర్భంగా ఈ రోజు చెరువు కట్ట పై మొక్కలు నాటడం జరిగినది అని, చాలా సంతోషకరమైన విషయం అని పర్యావరణం పరిరక్షణ కై ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు కొత్త చూపు ఐక్యత ఫౌండేషన్ సేవలతో శుక్లాలకు శస్త్రచికిత్సలు



కల్వకుర్తి, జూలై 12 ( విజన్ ఆంధ్ర ): కంటి సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ చూపు కోల్పోతున్న ఎంతో మంది నిరుపేదలకు కొత్త ఆశను కలిగిస్తూ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, TASK-COO సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలు ప్రజల్లో విశేష స్పందన పొందుతున్నాయి. ఈ శిబిరాల ఎనిమిదవ రోజు కార్యక్రమాన్ని ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణా రెడ్డి సందర్శించి మాట్లాడుతూ –"ఈ శిబిరాల ద్వారా శుక్లాలతో బాధపడుతున్న నిరుపేదలకు ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించి కొత్త చూపు అందిస్తున్నారు. గత సంవత్సర కాలంగా వెల్దండ, ఆమనగల్, కల్వకుర్తి పట్టణాల్లో నిర్వహించిన శిబిరాలు ఎంతో మందికి దివ్యదృష్టిని ప్రసాదించాయి," అని తెలిపారు.

5 రోజులుగా 140 మందికి విజయవంతంగా శుక్లాల ఆపరేషన్లు
20,000 మందికి పైగా పర్యవేక్షణ, 15,000 మందికి కంటి పరీక్షలు
8,000 మందికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ
450 మందికి ఉచిత శుక్లాల శస్త్రచికిత్సలు విజయవంతం

ఈ సేవలన్నింటితో కల్వకుర్తి నియోజకవర్గం కంటి ఆరోగ్య రంగంలో కొత్త దిశగా సాగుతోందని కృష్ణా రెడ్డి అభిప్రాయపడ్డారు. రేపటితో శిబిరం ముగియనుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు, నరేందర్ గౌడ్, యూసుఫ్ బాబా, గణేష్, రఘు, యాదయ్య, శ్రీపతి, శేఖర్ రాఘవేందర్, శ్రీను, నాగిళ్ల శివ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల వాయిదాకు బీసీ రిజర్వేషన్ "డ్రామా": రమావత్ రవీంద్ర కుమార్ ధ్వజం

## కేంద్రంపై నెట్టేయడం మోసమే "పాలాభిషేకాలు దేనికి?"



నల్గొండ జులై 12(విజన్ ఆంధ్ర): స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల పేరుతో "డ్రామా" ఆడుతోందని బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్ర ఆరోపణలు చేశారు. శనివారం దేవరకొండలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదని రవీంద్ర కుమార్ గుర్తు చేశారు. బీసీ ఉపకులాల వర్గీకరణ ఊసే లేదని, ఎంబీసీలకు మంత్రివర్గ ఏర్పాటు ఏమైందని ఆయన ప్రశ్నించారు. బీసీ బిల్లు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా మోసం చేస్తోందని, అఖిలపక్ష సమావేశం పెట్టకుండా ఏకపక్షంగా వ్యవహరించడం బీసీలను అన్యాయం చేయడమేనని ఆయన దుయ్యబట్టారు.బీసీ బిల్లు ఆమోదం కోసం కేంద్రం వద్ద రేవంత్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదని రవీంద్ర కుమార్ ఆరోపించారు. గతంలో రాజస్థాన్, కేరళ, బీహార్లలో ఇలాంటి జీవోలు జారీ చేసినా కోర్టుల్లో నిలబడలేదని ఆయన గుర్తు చేశారు. తొమ్మిదో షెడ్యూల్లో చేర్చకుండా 70 శాతం రిజర్వేషన్లు ఎలా అమలవుతాయని ప్రశ్నించిన ఆయన, 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని, అప్పటి వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదని డిమాండ్ చేశారు.తెలంగాణలో 20 నెలలు గడుస్తున్నా కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేస్తోందని రవీంద్ర కుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం చట్టం చేస్తేనే బీసీ రిజర్వేషన్లు అమలవుతాయని రేవంత్ రెడ్డికి కూడా తెలుసని, అయినా రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్తో బీసీ రిజర్వేషన్లు ఎలా సాధ్యమవుతాయని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో ఇప్పటికే 56 శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని గుర్తు చేశారు.బీసీ డిక్లరేషన్ సభలో బీజేపీ లేదా కేంద్ర ప్రభుత్వం పేరు ప్రస్తావించకుండా, సుప్రీం కోర్టు గోడలు బద్దలు కొట్టి అయినా బీసీ రిజర్వేషన్లు తెస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంపై నిందలు నెట్టి బీసీలను మోసం చేస్తోందని రవీంద్ర కుమార్ విమర్శించారు. తెలంగాణ బీసీ ప్రజలు, బీసీ మేధావులు అన్నీ గమనిస్తున్నారని, బీసీలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఆయన అన్నారు. ఎంబీసీలకు మంత్రిత్వ శాఖ కేటాయిస్తామని, బీసీలలో ఉప కులాలకు రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీకి ఇవి కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేని విషయాలు కదా అని రవీంద్ర కుమార్ ప్రశ్నించారు. ఇది చేయలేని రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల కపట నాటకం ఆడుతూ పాలాభిషేకాలు చేసుకోవడం ఎంతవరకు సమంజసమని ఆయన నిలదీశారు. ఏం సాధించారని పాలాభిషేకాలు చేసుకుంటున్నారని, స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడానికి రేవంత్ ప్రభుత్వం అమలుకు సాధ్యం కాని విధంగా నడుచుకుంటూ బీసీ రిజర్వేషన్ల పేరుతో కాలయాపన చేస్తోందని మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ తీవ్రంగా విమర్శించారు.ఈ విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, వెలుగురి వల్లపు రెడ్డి, మాజీ ప్యాక్స్ ఛైర్మన్ ముక్కమల్ల బాలయ్య, మాజీ వైస్ ఎంపీపీలు చింతపల్లి సుభాష్, ఆర్వపల్లి సరిత నరసింహ, గాజుల ఆంజనేయులు, మాధవరం జనార్దన్ రావు, నీల రవికుమార్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, రాయినబోయిన శ్రీను, బొడ్డుపల్లి మహేందర్, అరెకంటి రాములు, కేతావత్ శంకర్ నాయక్, ఎర్ర యాదగిరి, సత్యనారాయణ, కడారి సైదులు, గోసుల శివ, కర్నాటి రవి, శిమర్ల కృష్ణ, రమావత్ తులసిరామ్, గుండాల వెంకట్, ఆడారపు హరికృష్ణ, మైనంపల్లి ప్రవీణ్, శ్రీశైలం, వడ్త్య గణేష్, నార్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బసవతారక నగర్ గుడిసె వాసులకు అక్కడే ఇల్లు నిర్మించి ఇవ్వాలి

## పానుగంటి పర్వతాలు



శేరిలింగంపల్లి. జూలై 12: (విజన్ ఆంధ్ర) : దాదాపు 30 సంవత్సరాల నుండి. పొట్ట జీవనం కోసం గుడిసెలు వేసుకొని జీవిస్తున్న వీరికి. ఇక్కడే ఆధార్ కార్డు రేషన్ కార్డు ఓటర్ లిస్టు కార్డు. ఉన్నాయి. కొంతమందికి ఇక్కడే పెళ్లిళ్లు జరిగినాయి పిల్లలు పుట్టారు. కొంతమంది ఇక్కడ చనిపోయి ఇక్కడే దహన సంస్కారాలు చేశారు. ఈలా చరిత్ర ఉన్న వీళ్ళకు. న్యాయం జరగాలి. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఒక న్యాయం. గూటి కోసం కూటి కోసం బ్రతుకుతున్న. ప్రజలకు ఒక న్యాయం పాలకులు ఎవరైనా కావచ్చు పార్టీలు ఏవైనా కావచ్చు కానీ పేద ప్రజలపై చూపుతున్న చేస్తున్న అన్యాయం ఒకటే. అందుకే ఈరోజు ఎర్రజెండా పార్టీలు పేదవారికి అండగా నిలిచాయి బసవతారక నగర్ ప్రజలకు ఇక్కడే ఇల్లు నిర్మించి ఇచ్చేవరకు. ప్రజా ఉద్యమాలు చేసి ప్రభుత్వాల మెడలు వంచి ఇక్కడే ఇల్లు. పట్టాలు ఇప్పించే వరకు. ఆగదు ఈ పోరాటం అన్నారు... ఈ కార్యక్రమంలో... శేర్లింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి సిపిఐ రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ. గత బిఆర్ఎస్ ప్రభుత్వం గుడిసెలు కుల్చినప్పుడు. ఈరోజు ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇక్కడికి వచ్చి పరమశించి. వీళ్లకు మా. ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజలు కనపడడం లేదా. అని అన్నారు. ఈ కార్యక్రమంలో కె చందు యాదవ్ శేర్లింగంపల్లి సిపిఐ సహాయ కార్యదర్శి. బి నారాయణ. కే కృష్ణ సిపిఎం జగదీష్ సిపిఎం తదితరులు పాల్గొన్నారు.



# నిజామాబాద్ జర్నలిస్టులకు నివాసయోగ స్థలాలు: ఎమ్మెల్యే భూపతిరెడ్డి



నిజామాబాద్ జులై12:(విజన్ ఆంధ్ర)నిజామాబాద్ నగరంలో పని చేస్తున్న జర్నలిస్టులకు నివాసయోగ్యమైన ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు సహకరిస్తానని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి హామీ ఇచ్చారు. శనివారంనాడు జర్నలిస్టు నాయకులు ఎమ్మెల్యే ను కలిశారు. నగరానికి దూరంగా కాకుండా నగర పరిసరాలలో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు..తన నియోజకవర్గ పరిధిలో అనువైన స్థలాలను గుర్తించి ఇండ్ల స్థలాలు ఇస్తామని ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాటిచ్చారు. 81 సర్వే నెంబరు స్థలాన్ని ఇవ్వాలని జర్నలిస్టులు కోరగా భూపతిరెడ్డి సానుకులాంగ స్పందించారు.అందరికీ ఇచ్చేందుకు వీలుగా నగర పొలిమేరలో ప్రభుత్వ ఖాళీ స్థలాలు గుర్తిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. ఆర్డీవో కు ఆదేశాలు ఇస్తామని ఆయన అన్నారు.

# బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం... -మంత్రులు కొండా సురేఖ, వివేక్ వెంకటస్వామి

ముధోల్,జూలై 12(విజన్ ఆంధ్ర): త్రిశక్తులు వెలసిన పవిత్ర బాసర క్షేత్రాన్ని దేశవ్యాప్తంగా గుర్తింపు పొందేలా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు,శనివారం బాసరలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి, బాసర సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ సందర్భంగా బాసర చేరుకున్న మంత్రులకు ట్రిబుల్ ఐటీ హెలిప్యాడ్ వద్ద జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు,అనంతరం బాసర శ్రీ సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులకు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగత పలికి అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి,ఘనంగా సత్కరించారు,టిటిడి ఆధ్వర్యంలో రూ. 9.30 కోట్ల వ్యయంతో మరమ్మత్తులు, నిర్మించిన 100 గదుల ధార్మిక వసతి గృహాలను మంత్రులు కొండా సురేఖ, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సంయుక్తంగా ప్రారంభించారు. అలాగే రూ. 3.48 కోట్లతో నిర్మించిన కార్యనిర్వాహణ అధికారి (ఈవో) కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, బాసర పుణ్యక్షేత్రాన్ని యాదాద్రి తరహాలో అభివృద్ధి





చేయడానికి చర్యలు చేపట్టామని, భక్తుల అవసరాలకు అనుగుణంగా మరుగుదొడ్లు, ఇతర వసతుల కోసం రూ. 40 లక్షలు, అదనంగా రూ. 1 కోటి మంజూరయ్యాయని పేర్కొన్నారు. వ్యాస మహర్షి తపస్సు చేసిన ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మికతతో పాటు పర్యాటక హబ్ గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి భారీగా భక్తులు బాసరకు వస్తున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పిస్తామని వివరించారు. ఈ సంవత్సరం సమ్మక్క-సారలమ్మ జాతరను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే రానున్న కృష్ణా, గోదావరి పుష్కరాల కోసం పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులు, భద్రతా ఏర్పాట్లకు నిధుల కేటాయింపుతో ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. త్వరలోనే ఆలయానికి రెగ్యులర్ ఈవోను, అవసరమైన సిబ్బందిని నియమించనున్నట్టు వెల్లడించారు. గోదావరి పుష్కర ఘాట్లలో ప్రమాదాలు జరగకుండా అన్ని భద్రతా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, బాసర పుణ్యక్షేత్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతు భరోసా, సన్నబియ్యం, నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. విద్యా రంగంలో పురోగతికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 10వేల ప్రభుత్వ ఉపాధ్యాయులని నియమించామని వెల్లడించారు. కార్మికుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని, ఉద్యోగ భద్రత, మినిమమ్ వేజెస్ అందించేలా చర్యలు చేపడతామని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు. విద్య, ఉపాధి, వైద్య రంగాలకు అధిక నిధులు మంజూరు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగా చర్యలు కొనసాగుతు న్నాయని వెల్లడించారు. బాసర ఆలయాన్ని ఆధునిక సౌకర్యాలతో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆలయ అభివృద్ధి ప్రణాళికలపై మంత్రులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అమ్మవారి దేవాలయాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దడం, శాస్త్రీయ వాస్తు ప్రమాణాలకు అనుగుణంగా ఆలయ నిర్మాణం జరగడం, భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విశాలమైన క్యూలైన్ కాంప్లెక్స్, మరిన్ని వసతి గృహాలు నిర్మించడం, తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్ వంటి మౌలిక సదుపాయాలను విస్తరించడం ప్రణాళికలో భాగంగా ఉన్నాయని చెప్పారు. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని పచ్చదనం పెంపొందింపు, పుష్కరిణి పునరుద్ధరణ, సౌర విద్యుత్ ఆధారిత విద్యుత్ వ్యవస్థ, సాంకేతికత వినియోగంతో సీసీ కెమెరాలు, డిజిటల్ డిస్ప్లేలు, ధార్మిక విద్య ప్రదర్శనలు వంటి ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. ప్రజల అభిప్రాయాలు, పండితులు, పురోహితుల సూచనలతో సమన్వయం చేస్తూ ఈ అభివృద్ధిని సమగ్రంగా కొనసాగిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విమాన ప్రమాదంపై ప్రాథమిక నివేదిక

## విచారణకు పూర్తిగా సహకరిస్తామన్న బోయింగ్

న్యూఢిల్లీ,జూలై 12 : అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదిక విడుదల చేసిన క్రమంలో బోయింగ్ సంస్థ స్పందించింది. మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడించింది. విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోల్ స్విచ్‌లు 'కట్ ఆఫ్' ఆగిపోయినట్లు వెల్లడించింది. ఈ నివేదికపై బోయింగ్ సంస్థ స్పందించింది. విచారణకు తాము పూర్తిగా సహకరిస్తామని పేర్కొంది. అంతేకాదు బాధితులకు అండగా ఉంటామని వెల్లడించింది. 'ఎయిర్ ఇండియా విమానం-171 ప్రమాదంలో మరణించిన ప్రయాణికులు, సిబ్బంది చుట్టూనే మా ఆలోచనలు తిరుగుతున్నాయి. దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తాం. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ ప్రొటోకాల్ ప్రకారం.. ఏఐ-171కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఏఏఐబీకి అందించేందుకు సిద్ధంగా ఉన్నాం' అని పేర్కొంది. ఈ మేరకు బోయింగ్ ఓ ప్రకటన విడుదల చేసింది. మరోవైపు ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడయ్యాయి. విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోల్ స్విచ్‌లు సెకన్ పాటు-ఆగిపోయినట్టు- వెల్లడించింది. పైలట్ ఎందుకు స్విచ్ ఆఫ్ చేసినట్లు-మరో పైలట్‌ను ప్రశ్నించగా, తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చాడని నివేదికలో పేర్కొంది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని తెలిపింది. తర్వాత పైలట్లు- మేడేకాల్ ఇచ్చారని, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ (ఏటీసీ) స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని వెల్లడించింది. ఆలోపే విమానం కూలిపోయిందని పేర్కొంది. ఈ ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని తెలిపింది. పక్షి ఢీకొన్న ఆనవాళ్లు కూడా కన్పించలేదని నివేదికలో తెలిపింది. 'విమానం ప్రయాణించిన మార్గానికి సమీపంలో పక్షులు ఎగరలేదు. పక్షి ఢీ కొన్న ఆనవాళ్లు కూడా గుర్తించలేదు. వాతావరణ సంబంధిత సమస్యలు కూడా లేవు. ఆకాశం కూడా క్లియర్‌గా ఉంది. విజిబిలిటీ- బాగుంది. గాలి స్వల్పంగా వీస్తోందని తెలిపింది. అంతేకాదు, ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని తెలిపింది.

# మాణిక్ భవన్ పాఠశాల పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవాలు

## అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా

నిజామాబాద్ జూలై 12 ( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలో మాణిక్ భవన్ పాఠశాల పదోవతరగతి (1972 - 73 ) పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవాలు మాణిక్ భవన్ పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, పూర్వ విద్యార్థిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది.అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు సుబ్బారావు, కృష్ణారావు గార్లను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు, గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించి చిన్ననాటి మిత్రులను ఒక్కచోటికి చేర్చిన ఆర్గనైజేషన్ కమిటీని ముందుగా అభినందించారు. గోల్డెన్ జూబ్లీలో మిత్రులందరి కలయిక చూసి తన బాల్యపు రోజులను గుర్తు చేసుకున్నారు. 50 సంవత్సరాల నాటి విద్యారంభం నుండి నేటివరకు వరకు సాగిన తమ స్నేహం ఒక విలువైన ఆస్తిగా భావిస్తున్నట్టు తెలియజేసారు.తాము నేడు వివిధ రంగాలలో ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే మాణిక్ భవన్ పాఠశాల అనే జ్ఞాన మందిరం, గురువులే కారణం అన్నారు.మాణిక్ భవన్ పాఠశాల తన విజయపథానికి తొలి అడుగు అని అన్నారు ప్రతి వ్యక్తి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే, బలమైన పునాది అవసరమని. అలాంటి పునాది తనకు మాణిక్ భవన్ పాఠశాల అని పేర్కొన్నారు. పాఠశాలలో నేర్చుకున్న విద్య, విలువలు, క్రమశిక్షణ - ఇవన్నీ తన జీవితాన్ని తీర్చిదిద్దిన మూలస్తంభాలుగా నిలిచాయన్నారు.నేడు తను ఒక విజయవంతమైన వ్యాపారవేత్తగా ఎదిగగలగడం, అలాగే నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యుడిగా ప్రజల సేవలో ఉండగలగడం,తన గురువుల ఆశీర్వాదం, పాఠశాల ఇచ్చిన మార్గదర్శకత వల్లే సాధ్యమైంది తను గర్వంగా తెలియజేసారు.

సమాజ అభివృద్ధిలో తోడ్పాటు

తమ జీవితంలో ఎన్నో కష్ట సుఖాలను చూసాం అని ఆనాటి ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన నుండి ఈనాటి మోదీ గారి సంక్షేమ పాలన వరకు అన్నీ చూస్తూ వస్తున్నాం అన్నారు.తమకు ఉన్న అనుభవాన్ని జ్ఞానాన్ని చుట్టూ





ఉన్న సమాజ శ్రేయస్సుకు ఎలా ఉపయోగించాలి అనేది ఈ వయసులో ముఖ్యమైన ఘట్టంగా పేర్కొన్నారు .విద్య, వైద్య రంగాలలో సేవలందించడం, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం, గోసేవ వంటి కార్యక్రమాల్లో పాల్గొనడం చేయాలన్నారు.ముఖ్యంగా తమ అనుభవంతో సమాజంలో చైతన్యాన్ని తీసుకురావాలని యువతను సరైన మార్గంలో నడిపిస్తున్న వారిని అన్ని రంగాలలో రాణించేల ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, గోపాల్ రెడ్డి, గౌతమ్,మోహన్ పాటోళ్ల, చిన్న రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎక్స్విజ్ సెలూన్ - స్పా'ను ప్రారంభించిన శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్





శేరిలింగంపల్లి, జూలై 12 (విజన్ ఆంధ్ర ): శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి తండా మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్స్విజ్ సెలూన్ & స్పా ప్రారంభోత్సవంలో శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ , పటాన్‌చెరు డివిజన్ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి . ఈ సందర్భంగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి, యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, నూతన వ్యాపార రంగంలో అడుగుపెట్టిన నరేందర్ యాదవ్ వ్యాపారం అందరి మన్ననలు పొందుతూ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కేశాలంకరణకు పెరుగుతున్న ప్రాధాన్యం, వ్యక్తిగత శ్రద్ధకు అవసరమైన సౌందర్య సేవలను సమకాలీన సదుపాయాలతో వినియోగదారులకు అందించాలన్నారు. ఈ సెలూన్ & స్పా యువతకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని, మోడ్రన్ హైజీనిక్ సదుపాయాలతో అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ఈ ప్రాంతంలోని యువత, మహిళలకు అందుబాటులో, నాణ్యమైన సేవలు అందించే కేంద్రంగా ఎక్స్విజ్ సలోన్ %డ% స్పా నిలవాలని కోరారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ స్థానిక ఆర్థిక అభివృద్ధికి తోడ్పడేలా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ రాందీన్,రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా మాజీ అధ్యక్షులు హనుమంత్ నాయక్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ ,నర్సింగ్ నాయక్,ప్రకాశ్,సుమన్, ఆదిత్య ,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# మాతృ అభయ ఫౌండేషన్ బాలల ఆశ్రయంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన అభిమానులు

మేడిపల్లి, జూలై 12 (విజన్ ఆంధ్ర) : జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మేడిపల్లిలో గల మాతృ అభయ ఫౌండేషన్ బాలల ఆశ్రమంలో అనాథ పిల్లలకు పల్లా రాజేశ్వర్ రెడ్డి అభిమానులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు రాత్రి భోజన సదుపాయాలను అందివ్వడమే కాకుండా విద్యార్థుల చే కేక్ కట్ చేపించి విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు వీరబాబు మాట్లాడుతూ అనాథాశ్రమానికి కావలసిన సౌకర్యాలు అందివ్వడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. అనాథ విద్యార్థులకు తమ వంతు సహకారంగా ప్రతి సంవత్సరం నాయకుల పుట్టినరోజు ఈ అనాథాశ్రమంలో జరుపుతామని అన్నారు. సీనియర్ పాత్రికేయులు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అనాథాశ్రమాలను నడుపుతూ వారి యొక్క విద్యాభ్యాసానికి సహకరిస్తున్న స్వచ్ఛంద సంస్థల సేవలను కొనియాడారు. మాతృ అభయ ఫౌండేషన్ అనాథ ఆశ్రమం గత 13 సంవత్సరాలుగా నడిపిస్తూ ఎంతోమంది అనాథ విద్యార్థిని విద్యార్థుల చేరదీసి విద్యాభివృద్ధికి తోడ్పడుతున్న రమేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అనురాగ్ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మా యొక్క విద్యా సంస్థ తరఫున అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీనివాసరావు,, సతీష్ రెడ్డి మరియు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు స్వయంగా భోజనాలను వడ్డించి వారిచే కేకులు కట్ చేయించి విద్యార్థులకు స్వీట్ లను పంచిపెట్టారు.



# నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన నిజామాబాద్ వెల్నెస్ సెంటర్ ఉద్యోగులు



నిజామాబాద్ జూలై 12 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు హైదరాబాద్ నగరంలోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ దగ్గర మహాధర్నా చేయడం కోసం తరలివస్తున్న రాష్ట్రస్థాయిలోని అన్ని విభాగాల ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సంఘీభావం తెలియజేయడానికి వస్తున్న ఉద్యమ నాయకులు అన్ని రకాల రాజకీయ పార్టీల ప్రముఖులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెలంగాణ వెల్నెస్ సెంటర్స్ ఉద్యోగులు ఈ మహా ధర్నా కార్యక్రమంలో అనివార్య కారణాలవల్ల పాల్గొనలేకపోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా మహాధర్నాలో పాల్గొన లేకపోయినా ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో వారి సంబంధిత ఆసుపత్రులలో విధులు నిర్వహిస్తూ శాంతియుతంగా నిరసన తెలియజేస్తూ మహా ధర్నాకు సంఘీభావం తెలుపుతూ మా ప్రధాన ఏజెండా ఆయన అవుట్సోర్సింగ్ వ్యవస్థను రద్దుచేసి ఏజెన్సీలను రద్దుపరిచి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించడం గాని లేదా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పరిచి దాని ద్వారా జీతాలు అందించాలని అవుట్సోర్సింగ్ లో పనిచేస్తున్న డాక్టర్లను వెంటనే క్రమబద్ధీకరించాలని మిగతా ఉద్యోగ మిత్రులందరికీ వీలైనంత త్వరగా రెగ్యులరైజ్ చేయడం గాని లేదా కార్పొరేషన్ ద్వారా జీతాలు ఇస్తూ వారికి ఉద్యోగ మరియు ఆరోగ్య భద్రతను కల్పించాలని విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఎక్స్గ్రేషియా చెల్లించాలని వారి కుటుంబం నుంచి ఒకరికి ఉద్యోగం కల్పించాలని ఆశిస్తున్నాము కోరుకుంటూ ఈ ప్రజా ప్రభుత్వానికి సవినయంగా మనవి చేస్తున్నాం ఈరోజు మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన మా అవుట్సోర్సింగ్ ఉద్యోగ జేఏసీ నాయకులకు పాల్గొన్న ఉద్యమ నాయకులకు అన్ని రాజకీయ పార్టీల ప్రముఖులకు ప్రజా సంఘాలకు తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ తరఫున పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ఇట్లు మీ తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ మరియు తెలంగాణ వెల్నెస్ సెంటర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాజశేఖర్. ఈ కార్యక్రమంలో తెలంగాణ వెల్నెస్ సెంటర్ నందు పనిచేస్తున్న డాక్టర్లు,ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్ లు డేటా ఎంట్రీ ఆపరేటర్లు,సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది

# కుషాయిగూడ సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం.: ఏ.ఈ. రామకృష్ణ

ఉప్పల్/ మల్కాజ్ గిరి, జూలై 12,( విజన్ ఆంధ్ర ప్రతినిధి): కుషాయిగూడ సెక్షన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా ఆదివారం జూలై 13న విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగనుందని కుషాయిగూడ ఏఈ రామకృష్ణ తెలిపారు. కుషాయిగూడ సెక్షన్ కుషాయిగూడ సబ్ స్టేషన్ కుషాయిగూడ 11 కెవి విద్యుత్ ఫీడర్ పరిధిలోని ఏపీఐఐసీ కాలనీ, నార్త్ కమల నగర్,ఇండస్ట్రియల్ ఏరియా ప్రాంతాలలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు అదేవిధంగా 11 కేవీ నాగార్జున నగర్ ఫీడర్ పరిధిలోని నార్త్ కమలానగర్, శశికాంత్ నగర్, కుషాయిగూడ ఓల్డ్ విలేజ్, ఇండస్ట్రియల్ ఏరియా ప్రాంతాలలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని అందుకు ప్రజలు సహకరించాలని వారు రామకృష్ణ కోరారు.

# జన్మదిన వేడుకలు

కాప్రా/జూలై 11 : ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్ డీ రీసెర్చ్ స్కాలర్ జాతీయ వాది జాడి రమేష్ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని 107 సంవత్సరాల చరిత్ర గల ఉస్మానియా యూనివర్సిటీ లోని ఆర్ట్స్ కళాశాల ముందు నిర్వహించడం జరిగింది . విద్యార్థి నాయకులు మరియు దిశ కమిటీ మెంబర్ శారద మల్లేష్, హైమా రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. బండి సంజయ్ కుమార్ శిశు మందిర్ విద్యార్థిగా ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా ఏబీవీపీ నాయకునిగా కార్పొరేటర్ గా .ఎం.పీ.గా బాధ్యతలు నిర్వహించి భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సులతో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు .బండి సంజయ్ కుమార్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# ఉపాధ్యాయుడి లైంగిక వేధింపులు

## నిప్పంటించుకుని విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

భువనేశ్వర్,జూలై 12 : ఒడిశాలో దారుణం చోటు-చేసుకుంది. ఓ ఉపాధ్యాయుడి లైంగిక వేధింపులు భరించలేని ఓ విద్యార్థిని ఆత్మహత్యకు ప్రయత్నించింది. దీంతో 90శాతం కాలిన గాయాలతో చావు బతుకుల మధ్య కొట్టు-మిట్టాడుతోంది. ఆమెను కాపాడేందుకు ప్రయత్నించిన తోటి విద్యార్థి మంటలంటు-కోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యింది. న్యాయం జరగడం లేదనే ఆవేదనతో కాలేజీ ప్రాంగణంలోనే పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుంది. బాలేశ్వర్‌లోని ఫకీర్ మోహన్ కాలేజీలో ఓ విద్యార్థిని బీఈడీ రెండో సంవత్సరం చదువుతోంది. ఓ విభాగాధిపతి సదరు విద్యార్థినిని కొన్ని రోజులుగా లైంగికంగా వేధిస్తున్నాడు. తనమాట వినకుంటే భవిష్యత్తు నాశనం చేస్తానని బెదిరించసాగాడు. ఇవి భరించలేని ఆ విద్యార్థిని జూన్ 30న కాలేజీ యాజమాన్యానికి ఫిర్యాదు చేసింది. వారంలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ ఎటు-వంటి చర్యలు తీసుకోలేదు. వేధింపులు గురిచేస్తున్న ఉపాధ్యాయుడిని రక్షించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించిన బాధిత విద్యార్థిని.. తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గత వారం రోజులుగా కాలేజీ క్యాంపస్‌లో నిరసన చేపట్టింది.

cinema

# ఎఐ ఆధారంగా భగవద్గీత

## ఐదునిముషాల నిడివిలో పూర్తి

ప్రస్తుతం భారత సినిమా ఇండస్ట్రీ పురాణాలు, ఇతిహాసాల ఆధారిత సినిమాలపై మక్కువ చూపుతున్నారు. వందల ఏళ్ల నాటి గ్రంథాల కథలు, శ్లోకాల గాథలు నేటి టెక్నాలజీతో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే 'అదిపురుష్', 'శాకుంతలం', 'హనుమాన్' లాంటి సినిమాలు రాగా.. తాజాగా బాలీవుడ్ నుండి 'రామాయణ' కూడా రెండు బాగాలుగా రాబోతుంది. ఇప్పటికే హోంబలే ఫిల్మ్స్ పురాణాల ఆధారంగా ఏడు సినిమాలు నిర్మించనున్నట్లు- అధికారికంగా ప్రకటించగా, ఈ నేపథ్యంలో దర్శకుడు రామ్ మాధ్వాని తాజాగా మరో సర్ప్రైజ్‌ను పంచుకున్నారు. ఏఐని ఉపయోగించి భగవద్గీతపై షార్ట్ ఫిల్మ్ రూపొందించినట్లు- చెప్పారు. రెండేళ్లు కష్టపడి దీన్ని అభివృద్ధి చేసినట్లు రామ్ మాధ్వానీ తెలిపారు. ఈ షార్ట్ ఫిల్మ్ కేవలం ఐదు నిమిషాల నిడివి ఉన్నప్పటికీ, అందులో గీతలోని 18 అధ్యాయాల సారాంశం చేయించినట్లు తెలిపారు. ఇప్పటికే ప్రైవేట్ ప్రివ్యూలలో ఈ చిత్రాన్ని ప్రదర్శించగా.. 'వర్చువల్ రియాలిటీ ద్వారా మనం కథలోని పవిత్రతను పునరుద్ధరించవచ్చు. శతాబ్దాలుగా అందుబాటులో ఉన్న ఇతిహాసాల కంటే గొప్ప కథలు మరేం ఉండవు' అని రామ్ మాధ్వానీ చెప్పారు. తన లక్ష్యం కేవలం పౌరాణిక కథను చూపడం మాత్రమే కాదని, ప్రేక్షకులను ఆధ్యాత్మిక అనుభూతికి దగ్గర చేయడం అని స్పష్టం చేశారు. ఇలాంటి ప్రయత్నాలు కేవలం కథగా మాత్రమే కాదు, మన సంస్కృతి, తత్వాన్ని ఆధునిక ప్రపంచానికి పరిచయం చేస్తున్నాయి.



# పుష్పలో రష్మిక లాంటి రోల్స్ చేయాలని ఉంది

## కన్నడ నటి సప్తమీ గౌడ వెల్లడి




కన్నడ నుంచి టాలీవుడ్‌కి అందాల భామలు వరుసగా ఎంట్రీ ఇస్తూనే ఉన్నారు. సౌందర్య తర్వాత ఆ ట్రెండ్ తగ్గలేదు. నటనతో, గ్లామర్‌తో ఆకట్టుకుంటూ ఇక్కడ తమ సత్తా చాటుతున్నారు. అనుష్క,పూజాహెగ్డే రష్మిక మందన్న లాంటివారు ముందంజలో ఉండగా, పలు కొత్త హీరోయిలు కూడా టాలీవుడ్‌కి అడుగుపెడుతున్నారు. ఇటీవలి కాలంలో కన్నడ ఇండస్ట్రీ నుంచి పాన్ ఇండియా సినిమాలు వస్తుండటంతో, ఆ చిత్రాల్లో నటించిన హీరోయిన్లకు మిగతా భాషల నుంచి అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో భాగంగా 'కాంతార' ద్వారా సప్తమి గౌడ తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించుకుంది. అయితే 'కాంతార' లాంటి హిట్ అందుకున్న తర్వాత ఏ హీరోయిన్ అయినా వరుస సినిమాలతో ధూసుకుపోతారు కానీ.. సప్తమీ మాత్రం 'కాంతార' తర్వాత ఎక్కువ సినిమా ల్లో కనిపించలేదు. అయితే దీనికి స్పష్టమైన కారణం ఉన్నట్లు చెప్పుకొచ్చింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ' 'కాంతార' తర్వాత అదే తరహా పాత్రలు నా ముందుకు వచ్చాయి. రొటీన్‌గా అవే పాత్రలు చేయడం ఇష్టం లేక మంచి పాత్రల కోసం వెయిట్ చేశాను. ముక్కు పుడకలు పెట్టుకోవడం.. గ్రామీణ యువతిగా కనిపించడం.. డైలాగ్స్ లేకపోవడం, సినిమాలో క్యారెక్టర్ సరిగా లేకపోవడం వల్ల నేను సినిమాలు ఒప్పుకోలేదు. మంచి పాత్రల కోసం వెయిట్ చేయడం వల్ల ఎక్కువ సినిమాల్లో నటించలేకపోయాను. మిగతా హీరోయిన్లతో నాకు స్క్రీన్ స్పేస్ లేదు.. ప్రజంట్ తెలుగులో మరో రెండు సినిమాల్లో నటిస్తున్నాను. మరిన్ని అవకాశాలు వస్తాయని నమ్ముతున్న. పుష్ప మూవీలో రష్మిక మందన్నకు దక్కిన లాంటి రోల్స్ వస్తే బాగుంటుందని వెయిట్ చేస్తున్నా' అని చెప్పారు.

# యానిమల్ లాంటి హీరో తో డేటింగ్

## నటి రష్మిక మందన్న హాట్కామెంట్స్



వరుస సినిమాలతో అలరిస్తున్నారు నేషనల్ క్రష్ రష్మిక కెరీర్‌కు, 'యానిమల్' మూవీ ఎంతో విజయాన్ని అందించింది. అదే స్థాయిలో విమర్శలు కూడా వచ్చాయి. తాజాగా రష్మికను.. ఓ ఇంటర్వ్యూలో నిజ జీవితంలో యానిమల్ హీరో పాత్ర స్వభావం ఉన్న వ్యక్తితో మీరు డేటింగ్ చేస్తారా? అతడిలో మార్పు తీసుకురాగలరా? అని ప్రశ్న ఎదురవ్వగా .. ఆసక్తికర సమాధానమిచ్చింది రష్మిక. అలాంటి వ్యక్తితో డేటింగ్ చేయడానికి అభ్యంతరం లేదన్నారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. ఇదే ఇంటర్వ్యూలో ఆమె ప్రేమపై తన అభిప్రాయాన్ని కూడా పంచుకున్నారు. మనం ఎవరినైనా ప్రేమిస్తే.. మనల్ని ఎవరైనా ప్రేమిస్తే మార్పు కచ్చితంగా జరుగుతుందని నేను నమ్ముతాను. ఎందుకంటే భాగస్వామితో కలిసి ఉంటున్నప్పుడు వారితో కలిసి జీవితాన్ని పంచుకుంటున్నప్పుడు ఇద్దరి వ్యక్తిత్వాల్లో మార్పు వస్తుంది. ఒకరికి ఒకరు అభిప్రాయాలు పంచుకుంటారు. ఇష్టాయిష్టాలు తెలుసుకుంటారు. ఒకరి కోసం ఒకరు మారతారు. మీ ప్రాణ స్నేహితుడితో కాని, మీ భాగస్వామితోనే కాని కొంతకాలం కలిసి ప్రయాణించాక అకస్మాత్తుగా పాత రోజులను గుర్తుచేసుకుంటే వారి కోసం మీరు ఎంతలా మారారో అర్థమవుతుంది. ఆ మార్పునకు ఒక్కోసారి మీరే ఆశ్చర్యపోతారని చెప్పారు. తాను అర్ధంచేసుకునే భాగస్వామి గురించి మాత్రమే మాట్లాడినట్లు తెలిపారు.ప్రస్తుతం రష్మిక వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయుష్మాన్ ఖురానాతో కలిసి 'థామా' అనే హారర్ కామెడీలో నటిస్తున్నారు. దీనితో పాటు- 'ది గర్ల్ రైడ్‌తో సిద్ధమవుతున్నారు. తాజాగా 'మైసా' అనే చిత్రాన్ని కూడా ప్రకటించారు అలాగే అట్లీ- అల్లు అర్జున్ సినిమాలోనూ ఈ అమ్మడు కనిపించనున్నట్లు- వార్తలు వస్తున్నాయి.




# లెనిన్ మూవీ నుంచి శ్రీలీల ఔట్

అక్కినేని అఖిల్ నటిస్తున్న చిత్రం 'లెనిన్'. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్న సినిమాను , అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్-టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై ఈ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్ర షూటింగ్ కూడా జరుగుతోంది. పలు పోస్టర్లను కూడా విడుదల చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే ఈ చిత్రంలో తొలుత టాలీవుడ్ యంగ్ సెన్సేషన్ శ్రీ లీలా ఎంపికైంది. తర్వాత ఏమైందో ఏమో కానీ ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకుంది. శ్రీలీలను లెనిన్ చిత్రం నుంచి తప్పించిన తర్వాత మేకర్స్ షూటింగ్ పనులను మరింతగా వేగవంతం చేశారు. అయితే శ్రీలీలాతో ఇప్పటికే తీసిన ఓ 2 వారాల సీన్లను ఇప్పుడు భాగ్యశ్రీ తో రీషూట్ చేయబోతున్నారని తెలుస్తోంది. శ్రీ లీలా తో తీసిన సీన్స్ అన్నింటిని మళ్లీ చిత్రీకరించ బోతున్నారు. దీంతో టీమ్‌కు మరింత పని భారం పడనుందని అంటున్నారు. కాగా భాగ్యశ్రీ జూలై 16 నుండి షూటింగ్ సెట్స్‌లో జాయిన్ అవుతున్నట్టు-.. సమాచారం. ఇక ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్‌గా థమన్ పనిచేస్తుండగా. మాస్ అప్పీల్, స్టైలిష్ కథనంతో అఖిల్ ఈసారి కచ్చితంగా హిట్ కొడతాడా? అన్నది ఆసక్తికరమైన అంశంగా మారింది.




# తెలుగులో విడుదలవుతున్న మై బేబీ




తమిళ్‌లో ఇటీవల విడుదలై సూపర్ హిట్ అయిన 'డీఎన్ఏ' మూవీ ఎలాంటి హిట్ అందుకుందో తెలిసిందే. నెల్సన్ వెంకటేసన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ ఇటీవలే విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకుంది. హాస్పిటల్స్‌లో పిల్లల్ని మాయం చెయ్యడం, వారిని వేరే చోట అమ్మేయడం వంటి వార్తలు చూస్తుంటాం. ఇలాంటి వార్తలు ఇప్పుడు కాదు కొన్ని సంవత్సరాలుగా వింటూనే ఉన్నాం. ఈ సినిమా మరొక్కసారి గా మనం సొసైటీలో ఎంత జాగ్రత్తగా ఉండాలో తెలియచేసింది. అధర్వ మురళి, నిమిషా సజయన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ క్రైమ్ థ్రిల్లర్, భావోద్వేగ డ్రామాతో కూడిన గ్రిప్పింగ్ కథాంశంతో ఆకట్టు-కుంది. అయితే తమిళంలో విజయం సాధించిన మూవీ ఇప్పుడు తెలుగులో మై బేబీ పేరుతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రేమిస్తే, జర్నీ, షాపింగ్‌మాల్, పిజ్జా వంటి అనువాద హిట్స్‌ని తెలుగు ప్రేక్షకులకు అందించిన నిర్మాత సురేశ్ కొండేటి, ఇప్పుడు 'మై బేబీ' సినిమాను ఎస్.కె. పిక్చర్స్ బ్యానర్‌పై రిలీజ్ చేస్తున్నారు. రీసెంట్ గా తెలుగు సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా జూలై 18, థియేటర్లలో విడుదల కానుంది. ఇక భావోద్వేగాలతో పాటు- థ్రిల్ కలగలిపిన స్క్రీన్‌ప్లే ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుందని మేకర్స్ చెబుతున్నారు.

# పెద్ది నుంచి గౌర్నాయుడు లుక్ విడుదల

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది'. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో, గ్రామీణ క్రీడల నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని.. వెంకట సతీష్ కిలారు నిర్మించగా, మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. కాగా ఈ మూవీలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలో కనిపించనున్నారు. విజువల్ పరంగా సినిమాకి ప్రత్యేకంగా నిలిచేలా ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, సంగీతానికి ఎ.ఆర్. రెహమాన్ అందిస్తున్నారు. ఇక రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా 2026 మార్చి 27న ఈ చిత్రాన్ని విడుదల చేయాలని చిత్ర బృందం లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్, ఫస్ట్ లుక్స్‌తో సినిమాపై అంచనాలు కూడా భాగా పెరిగిపోయ్యాయి. అయితే తాజాగా చిత్రబృదం నేడు సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా, ఈ మూవీలో ఆయన పాత్రకు సంబంధించిన పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్‌ను 'పెద్ది' చిత్ర బృందం విడుదల చేసింది. ఈ సందర్భంగా విడుదలైన శివరాజ్ కుమార్ ఫస్ట్ లుక్ సినిమాలోని అతని పాత్ర ఎంత బలమైనదో చూపించింది. మందపాటి హ్యాండిల్ బార్ మీసం, గంభీరమైన చూపుతో.. శివరాజ్ కుమార్ లుక్ అదిరిపోయింది. కాగా ఈ మూవీలో ఆయన 'గౌర్నాయుడు' పాత్రలో కనిపించనున్నారు.



# ఊర పండుగ నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపు

## నిజామాబాద్ ట్రాఫిక్ ఏసిపి సయ్యద్ మస్తాన్ అలీ



నిజామాబాద్ జులై12:(విజన్ ఆంధ్ర) నేడు ఊర పండుగ నేపథ్యంలో నిజామాబాద్ నగరంలో ఊరేగింపు సందర్భంగా ట్రాఫిక్ మళ్లీంపు చేస్తున్నట్లు నిజామాబాద్ ట్రాఫిక్ ఏసిపి సయ్యద్ మస్తాన్ అలీ తెలిపారు. ఊర పండగ యొక్క ఊరేగింపు ముఖ్యముగా ఖిల్లా చౌరస్తా నుండి ఉదయం 6 గంటలకు బయలుదేరి వివేకానందు స్టాచ్యూ గాజులపేట , గురుద్వారా నుండి లక్ష్మీ మెడికల్, గోల్ హనుమాన్ నుండి వేరు , వేరుగా వినాయక నగర్ , దుబ్బా వైపులుగా వెళ్లిపోవును. కావున బోధన్ వైపు నుండి వచ్చే మరియు బోధన్ వైపు వెళ్లే వాహనాలు అనగా ఆర్టీసీ బస్సులు , ఇతర వాహనాలు బోధన్ బస్టాండు, నెహ్రూ పార్క్, గాంధీచౌక్ నుండి బస్టాండ్ వైపుగా మధ్యాహ్నం 3 గంటల వరకు నేరుగా వెళ్లాలి. ఇట్టి విషయాన్ని నిజామాబాద్ నగర ప్రజలు గమనిస్తూ తమ యొక్క ప్రయాణాలు జరుపుకోవాలని నిజాంబాద్ ట్రాఫిక్ ఏసిపి సయ్యద్ మస్తాన్ అలీ తెలిపారు

# నిర్లక్ష్యంగా వాహనాల నడిపి ప్రమాదాలు చేస్తే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసేలా చర్యలు

## రాష్ట్ర రవాణా, బీసీ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్

నల్లగొండ, జులై 12 (విజన్ ఆంధ్ర) : పొరపాటుగా ప్రమాదాలు చేస్తే అవసరమైతే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసేలా భవిష్యత్తు లో చర్యలు చేపట్టనున్నమని రాష్ట్ర రవాణా, బీసీ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వాహనాల వెనకవైపు రిఫ్లెక్టర్ రేడియం స్టిక్కర్లను తప్పనిసరిగా వేసుకునే విధంగా జీవో తీసుకురానున్నమని ,అలాగే డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు. శనివారం మంత్రి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని దండంపల్లి వద్ద 8 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి పొన్నం





మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనం నడపడం, వాహనం ఫిట్నెస్ లేకపోవడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని తగ్గించేందుకు ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ఉపయోగపడుతుందని అన్నారు .మనిషికి జబ్బు చేసినప్పుడు సీటీ స్కాన్ తీసిన విధంగానే ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లో సాంకేతిక పరికరాల సహాయంతో సుమారు 15 అంశాలలో వాహనం రోడ్డుపై తిరిగేందుకు పనికి వస్తుందా లేదా అన్నది నిర్ధారిస్తుందని తెలిపారు. రవాణా రంగంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకురావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, ఇందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కొక్కటి 8 కోట్ల రూపాయల వ్యయంతో 17 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు రవాణా శాఖ ద్వారా స్క్రాపింగ్ పాలసీని తీసుకువచ్చామని, ఏటీసీ వల్ల ప్రతి వాహనం వాహన సారథి పరిధిలోకి వచ్చే విధంగా తెలంగాణను వాహన సారధిలో భాగస్వామ్యం చేశామని, ట్రాఫిక్ అవేర్నెస్ లో భాగంగా ట్రాఫిక్ అవేర్నెస్ క్యాంపుల నిర్వహణ, పాఠశాలల్లో విద్యార్థులకు క్లబ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో డ్రైవింగ్ లైసెన్స్ టెస్ట్ లను ఆటోమేటిక్ గా నిర్వహించి ఆ టెస్ట్ లో పాస్ అయితేనే డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని, పాశ్చాత్య దేశాల మాదిరిగానే తెలంగాణలో సైతం ఎవరైనా నిబంధనలు అతిక్రమించితే జరిమానా విధించడమే కాకుండా, పొరపాటున వాహన ప్రమాదం చేసినట్లయితే అవసరమైతే వారి లైసెన్స్ రద్దు చేసేలా చర్యలు చేపట్టనున్నామని వెల్లడించారు.

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు వలన 20 నెలల్లో 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని ,నల్గొండ జిల్లాకు 70 ఈ బస్సులు ఇవ్వగా, 10 బస్సులు నార్కెట్ పల్లికి,తక్కినవి ఇతర ప్రాంతాలకు తిప్పనున్నట్లు వెల్లడించారు. నార్కెట్ పల్లికి 80 కొత్త బస్సులు కావాలని, అలాగే నార్కెట్పల్లి కి నూతన డిపో ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని రవాణా శాఖ మంత్రితో విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ వాహనాల ఫిట్నెస్ సరిగా లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రమాదాల నివారణలో భాగంగా నల్గొండ
జిల్లాలో ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం సంతోషమని, జిల్లా యంత్రాంగం తరఫున ఏటీసికి అవసరమైన సహకారం ఇస్తామని తెలిపారు. జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీవాణి మాట్లాడుతూ మాన్యువల్ గా కాకుండా మిషన్ ద్వారా వాహనాలను పరీక్షించే అవకాశం ఏ టి సి ద్వారా ఉందని తెలిపారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రవాణా శాఖ కమిషన్ చంద్రశేఖర్, విశ్రాంత ఆర్టీవో మోహన్ రెడ్డి ,ఆర్టిఓ మెంబర్లు రాజిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ హెచ్చరిక

## పీఎం కిసాన్, ఎస్ బి ఐ రివార్డ్స్ పేరుతో వచ్చే నకిలీ లింకుల పట్ల జాగ్రత్త

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ హెచ్చరిక



నల్గొండ జులై 12(విజన్ ఆంధ్ర)జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ప్రజలను అప్రమత్తం చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. పీఎం కిసాన్ యోజన మరియు ఎస్ బి ఐ రివార్డ్స్ పేరుతో వాట్సాప్, టెలిగ్రామ్, మరియు ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా వస్తున్న నకిలీ మొబైల్ అప్లికేషన్ (APK) లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ లింకులను క్లిక్ చేసి మోసపోవద్దని స్పష్టం చేశారు. సైబర్ నేరగాళ్లు ఈ మధ్యకాలంలో పీఎం కిసాన్, ఎస్ బి ఐ రివార్డ్ వంటి APK ఫైల్‌లను వాట్సాప్, టెలిగ్రామ్ మరియు సోషల్ మీడియా ద్వారా పంపిస్తున్నారని ఎస్పీ తెలిపారు. పొరపాటున ఈ లింక్‌లను క్లిక్ చేసి అప్లికేషన్ ఇన్‌స్టాల్ చేసుకుంటే, మీ ఫోన్ హ్యాక్ అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తద్వారా వినియోగదారుల ఫోన్‌లలోని ఓటీపీలు, బ్యాంకు వివరాలు, మరియు వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్ల ఆధీనంలోకి వెళ్తాయని పేర్కొన్నారు. అంతేకాకుండా, బాధితుడి వాట్సాప్ ఖాతాను హైజాక్ చేసి, అదే నకిలీ లింక్‌ను వారి ఫోన్‌లోని కాంటాక్టులకు స్వయంచాలకంగా పంపిస్తున్నారని ఎస్పీ వివరించారు. ఈ రకమైన మోసాలకు సంబంధించి ఇప్పటికే పలు ఫిర్యాదులు నమోదయ్యాయని తెలిపారు. ఈ మోసాల ద్వారా బాధితులు ఆర్థిక నష్టాలు, అక్రమ లావాదేవీలు, మరియు డేటా గోప్యత ఉల్లంఘనలను ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. ఇలాంటి నకిలీ APK ఫైల్స్ మోసాల బారిన పడకుండా ఉండాలంటే, ప్రజలు వాట్సాప్‌లో వచ్చే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. పీఎం కిసాన్ యోజన లేదా ఎస్ బి ఐ రివార్డ్స్ పేరుతో APK లింకులు వచ్చినప్పుడు వాటిని వెంటనే తొలగించాలని పేర్కొన్నారు. మీ వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు లేదా ఓటీపీలు ఎవరితోనూ పంచుకోవద్దని తెలిపారు. ప్రభుత్వ సంస్థలు ఎప్పుడూ ఇలాంటి సమాచారాన్ని అడగవని స్పష్టం చేశారు. ఇలాంటి సంఘటనలు జరిగిన వెంటనే www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో లేదా 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి రిపోర్ట్ చేయగలరని ఎస్పీ ప్రజలకు సూచించారు.

# నేడు నిజామాబాద్ నగరంలో ఊర పండగ

## అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన సర్వ సమాజ్ కమిటీ



నిజామాబాద్ జులై 12 ( విజన్ ఆంధ్ర): నిజామాబాద్ నగరంలో నేడు ఊర పండుగ అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. జిల్లా కేంద్రంలో పల్లెసంస్కృతికి పట్టం కట్టే ఊర పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించేందుకు సర్వసమాజ్ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు, సర్వసమాజ్ కమిటీ సభ్యులు జిల్లా కేంద్రంలో పల్లెసంస్కృతికి పట్టం కట్టే ఊర పండుగను ఆదివారం ఘనంగా నిర్వహిం చేందుకు సర్వసమాజ్ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. శాస్త్రీయత, సంస్కృతి, విశిష్టతతో జరుపుకొనేది ఊర పండుగ. గతంలో నిజామాబాద్‌లో ప్లేగు అతిసార వంటి వ్యాధుల ప్రభావంతో చాలామంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో పశువులు మృత్యువాత ప డ్డాయి. దీంతో ప్రజలు ఇలాంటి వ్యాధుల నుంచి త మను, పశువులను రక్షించుకుందామని మొక్కులను తీర్చుకుని జరుపుకొన్న పండుగగా ఊర పండుగకు విశిష్టత కలిగి ఉంది. ఊర పండుగను ఊరంతా కలిసి పెద్దఎత్తున నిర్వహించడం 1935వ సంవత్సరం నుంచి ప్రారంభమైంది. గ్రామ దేవతలకు పూజలు వంశ పారంపర్య పూజారుల పర్యవేక్షణలో పెద్ద మ్మ, ఐదుచేతుల పోశవ్వ, మత్తడి పోశవ్వ, మహాలక్ష్మ వ్వ వంటి 13 గ్రామ దేవతలకు ఖిల్లా రఘునాథ ఆలయం సమీపంలో తేలు మైసమ్మ గద్దె వద్ద పూజలు జరిపి డప్పులు, పోతరాజుల విన్యాసాలతో ఊరేగిస్తారు. గ్రామ దేవతలని ప్రతిబింబాలుగా తొట్టెలను కూడా ఊరేగిస్తారు. తొట్టెలకింద నుంచి వెళ్తే అమ్మవార్ల దయ తమపై ఉంటుందని ప్రజలు విశ్వసిస్తారు. ఊర పండుగలో సిరికి ప్రత్యేక స్థానం ఊర పండుగలో సిరి గుల్ల అనే విశేష పదార్థానికి ప్రత్యేక స్థానం ఉంది. సిరిగుల్లలో బియ్యం, జొన్న పిం డిలో పసుపు, కుంకుమ, వేపాకు, కలిపి కదంబంగా వండుతారు. గొర్రెను గావ పట్టిన రక్తంను సిరికి కలుపుతారు. రెండు గుల్లల్లో కలిపి ఒక గుల్లను పెద్దబజా ర్ మీదుగా దుబ్బవైపు, మరో గుల్లను కోటగల్లి నుంచి వినాయక్‌నగర్‌వరకు తరలించి అంతటా చల్లుతారు. సరికి ప్రత్యేక ఆకర్షణ ఊర పండుగలో వివేకానంద చౌరస్తాపై నిర్వహించే సరిపై భక్తు లు ఆత్రుతను కనబరుస్తారు. గ్రామ దే వతల కోసం పసుపు బి య్యం, సజ్జ లు, నవరత్నా లు తదితర వా టితో తయారు చేసిన పదార్థం సరి. వివేకానంద చౌర స్తా వద్ద గ్రామ దేవతలకు బలిగా మేక ను నోటితో గావప ట్టి దాన్ని సరితో కలుపుతారు. సరిప్రసాదం కోసం భక్తులు ఆసక్తి కనబరుస్తారు. సర్వసమాజ్ కమిటీ సభ్యులు భక్తులకు పంపిణీ చేస్తారు. సరిని ఇంటిపై చల్లుకుంటే ఋతువులను అనుసరిం చివచ్చే వ్యాధులు దరికి చేరవని ప్రజల నమ్మకం. పసుపు కుంకుతో అమ్మవారికి పూజలు అంటూరోగాలు తొలగిపోయి, పాడి పంటలతో సంతోషంగా ఉండాలని భక్తులు అమ్మవా రిని పసుపు, కుంకుమతోపూజిస్తా రు. తమ ఇళ్లముందుకు వచ్చిన గ్రామదేవతలకు భక్తులు నీళ్లతో స్వాగతం పలుకుతూ పసుపు, కుంకుమ, పూలు, కొబ్బరికాయలతో పూజిస్తారు. అమ్మవారి ముందు వినయంగా దర్శించుకునేవిధంగా తొట్టెలోంచి వంగి వెళ్తూ అమ్మవారిని దర్శించుకోవ డం ప్రత్యేకంగా భావిస్తారు. తొట్టెలోంచి వెళ్లి అ మ్మ ను దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయ ని భక్తుల విశ్వాసం. గత యేడాది కరోనా కారణంగా ఊ రపండుగను నిర్వహించలేదు.

దీంతో భక్తులు ఈసారి పండుగను పెద్దఎత్తున నిర్వహించుకునేందుకు సి ద్ధమయ్యారు. అలాగే, అమ్మవార్లను ఘనంగా పూజించడానికి సన్నద్ధం అవుతున్నారు. ముస్తాబైన మైసమ్మగద్దె గ్రామ దేవతలను ప్రతిష్ఠించే తేలు మైసమ్మ గద్దెను రంగులు, తోరణాలతో శనివారం సర్వసమాజ్ స భ్యులు ముస్తాబు చేశారు. ఉదయం నుంచే భక్తులు గ్రామ దేవతలకు మొక్కులను చెల్లించే విధంగా ఏ ర్పాట్లు చేశారు. నగరపాలకసంస్థ సిబ్బందితో గద్దె పరిసర ప్రాంతాలను శుభ్రపరిచింది. లైటింగ్ బారికేడ్లు, తాగునీటి సౌకర్యం తదితర ఏర్పాట్లు చేశారు. కరోనా నిబంధనలు పాటిస్తూ భక్తులు దర్శించుకునే విధంగా సర్వసమాజ్ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పండుగను ఆనందంగా జరుపుకోవాలి.



పండుగ కో కన్వీనర్ అదే ప్రవీణ్ తెలంగాణకే ప్రత్యేకంగా నిలుస్తున్న ఊర పండుగ ను నగర ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని పం డుగ కమిటీ కోరారు. కొవిడ్ నిబంధనలు పాటిస్తూ గ్రామ దేవతలను దర్శించుకోవాలన్నారు. ఊరేగింపు మార్గమధ్యలో మాస్కులు ధరించి అమ్మవారిని పూజిం చుకోవాలని కోరారు.

# అల్ ఇండియా బంజార సేవ సంఘం ఎడపల్లి మండల నూతన అధ్యక్షుడు మెగావత్ గంగాధర్ ఏకగ్రీవ ఎన్నిక....

## బంజారుల సంక్షేమం,అభివృద్దే లక్ష్యంగా కమిటీ పనిచేస్తుంది


## బంజార సంఘం ఎన్నికల అధికారి మున్నీ నాయక్ వెల్లడి....

ఎడపల్లి,జులై 11 (విజన్ ఆంధ్ర): ఎడపల్లి మండల అల్ ఇండియా బంజార సేవ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు ఎన్నికల అధికారి మున్నీ నాయక్ తెలి పారు. ఎడపల్లి మండలం వడ్డెపల్లి గ్రామంలోని జగదాంబ భవాని సేవాల్ ఆలయంలో శనివారం బంజార సేవ సంఘం కుల పెద్దలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కుల పెద్దలతో చర్చించి కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మున్ని నాయక్ విలేకరులతో మాట్లాడుతూ అల్ ఇండి యా బంజార సేవ సంఘం జిల్లా అధ్యక్షులు ఆదేశాల మేరకు మండలంలోని వడ్డెపల్లి,దుబ్బా తాండ,బ్రాహ్మణపల్లి,బాపునగర్ గ్రామాలలోని లంబాడి తాండాలను కలిపి కుల పెద్దలతో సమా వేశం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. బంజా రుల సంక్షేమం,అభివృద్ధి కోసం నూతన కార్యవ ర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. అల్ ఇండియా బంజార సేవ సంఘం మండల అధ్యక్షుడుగా మెగావత్ గంగాధర్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అని అన్నారు. గౌరవ అధ్యక్షులుగా బానోత్ బీమ్లా నాయక్,ఉపాధ్యా క్షలుగా ఇంద్రావత్ బాలు,మెగావత్ రవి,ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్,కోశాధికారిగా గణేష్, జాయింట్ సెక్రెటరీలుగా రామావత్ రాజు,బానోత్, గణేష్,సాంస్కృతిక కార్యదర్శిగా రామవత్ దూపియా,కార్యవర్గ సభ్యులుగా సభావత్ ప్రకాష్ నాయక్,కిరణ్ నాయక్,బానోవత్ అశోక్,ముఖ్య సలహాదారులు నేనావత్ రవి నాయక్,నేనావత్ సంంతోష్ నాయక్,దారావత్ శంకర్ నాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అన్నారు. ఏఐ బిఎస్ మండల నూతన అధ్యక్షుడు గా ఎన్నికైన మెగావత్ గంగాధర్ మాట్లాడుతూ తనపై









ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బంజారు(లంబా డీ)ల అభివృకి కృషి చేస్తానని అన్నారు. లంబాడి కులస్తుల సంక్షేమమే ధ్యేయంగా ఐక్యతతో పని చేస్తానని స్పష్టం చేశారు. తనపై ఉంచిన నమ్మకం తో అధ్యక్షుడిగా ఎన్నుకున్నందున బంజార కుల స్తులకు రుణ పడి ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా బంజార సేవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తార చంద్ నాయక్, బంజార సేవ సంఘం బోధన్ మండల అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దేగవత్ దూప్ సింగ్ నాయక్,ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ జాదవ్ నాయక్, నేనావత్ రవినాయక్, వివిధ గ్రామాల బంజార కుల పెద్దలు పాల్గొన్నారు.

# శ్రీ ఇందు కళాశాలలో ఘనంగా 21 వ బ్యాచ్ స్నాతకోత్సవం ఉత్సవాలు



హైదరాబాద్, జులై 12 ( విజన్ ఆంధ్ర): బ్యాచ్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ లకు 12 .7. 2025 రోజున ఘనంగా స్నాతకోత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాలలో మెరిట్ అభ్యర్థులకు మెడల్స్ ప్రధానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఆర్. వెంకట్రావు మరియు స్నాతకోత్సవ ముఖ్య అతిథి డాక్టర్ బాలకృష్ణ చైర్మన్ కౌన్సిల్ మరియు గెస్ట్ ఆఫ్ హనర్ ఎం. శ్రీనివాస్ (పొలిటికల్ హెడ్ ఎడిటర్ ఆంధ్ర ప్రదేశ్ న్యూస్ పేపర్) మరియు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ లు పాల్గొని ఘనంగా వారి గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ఈ ఉత్సవాలలో మొత్తంగా 1065 మంది గ్రాడ్యుయేట్స్ కు డిగ్రీలు అందజేయడం జరిగింది. మరి ఈ ఉత్సవాలలో గ్రాడ్యుయేట్స్ యొక్క తల్లిదండ్రులు కూడా పాల్గొని వారి యొక్క ఉత్సాహంలో పాలుపంచుకున్నారు.




# నీటి సంపులో పడి నాలుగేళ్ల బాలుడు మృతి

హైదరాబాద్,జులై 12 :హైదరాబాద్ మియాపూర్‌లో విషాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు నాలుగేళ్ల బాలుడు నీటి సంపులో పడి మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. మియాపూర్ లోని హఫీజ్‌పేట్ మార్తాండ నగర్ కాలనీలో శ్రీను, నీల దంపతుల నాలుగేళ్ల కుమారుడు అభి ఇంటి పరిసరాల్లో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు జులై 12న నీటి సంపులో పడి మృతి చెందాడు. కూలి పనుల కోసం ఉదయాన్నే ఇంటి నుంచి వెళ్లిన తల్లిదండ్రులు తమ కుమారుడి మరణ వార్త విని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఇంటి యజమాన్యం నిర్లక్ష్యం వల్లే తమ కుమారుడు ప్రాణాలు కోల్పోయాడని కుటు-ంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చిన్నపిల్లలు ఇంటి దగ్గర ఉన్నప్పుడు తల్లిదండ్రులు వారిని నిత్యం గమనిస్తూ ఉండండి. లేదంటే ఇలాంటి అనుకోని సంఘటనల తర్వాత బాధపడాల్సి వస్తుందని హెచ్చరించారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.